

వివరాలు2లో..

# ట్రైనెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

సంపుటి:01 | సంచిక:17 | ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు | గురువారం ,సెప్టెంబర్,10, 2026 | పేజీలు:12 | వెల:10రూ/-



## ఎంత ధైర్యం.. మేం చెప్పాక కూడా నోటీసులా: సుప్రీంకోర్టు ఆగ్రహం

కాక్రోచ్ జనతాపార్టీ నిరసనల్లో పాల్గొన్న విద్యార్థికి గ్రేటర్ నోయిడా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ నోటీసులు ఇవ్వడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. "ఆ నోటీసులు ఎలా ఇస్తారు. పేజీ 2లో ▶

## తెలుగు రాష్ట్రాల్లో రైల్వే లైన్లకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం


**2029-30 నాటికి వీటిని పూర్తి చేయాలని ప్రణాళిక వేసింది.**




దేశవ్యాప్తంగా పలు రైల్వే కారిడార్లలో నాలుగు లైన్ల నిర్మాణం చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం 8 మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. దక్షిణాదిలో 5, ఉత్తరాదిలో 3 ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక పరిధిలో ఐదు మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు రాబోతున్నాయి. ఈ మేరకు క్యాబినెట్ నిర్ణయాలు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ఈ నాలుగు రాష్ట్రాల్లోని 17 జిల్లాల పరిధిలో నాలుగు లైన్ల రైల్వే నెట్‌వర్క్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ. 10,021కోట్లుగా కేంద్రం పేర్కొంది. ఈ మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులతో దక్షిణాదిలో 2,121 గ్రామాలకు రైలు మార్గం అందుబాటులోకి రానున్నట్లు తెలిపింది.

## శాంటాక్లాజ్‌గా మారిన ట్రంప్..

**సిబ్బందికి భారీగా గిఫ్ట్‌లు**




అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన సిబ్బందికి 45,000 డాలర్ల (దాదాపు రూ.42 లక్షల) గిఫ్ట్‌లు ఇచ్చారు. క్రిస్మస్ సమయంలో శాంటాక్లాజ్ బహుమతులు ఇచ్చినట్లుగా..

## మాపై పోలీసుల దాడి, అవమానంపై గవర్నర్‌కు ఆధారాలు సమర్పించాం



రాష్ట్రంలో శాంతి భద్రతలు, ఇతర అంశాలపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు.

హైదరాబాద్: గవర్నర్‌ను కలిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. " రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను గవర్నర్‌కు వివరంగా తెలిపాం. వంద రోజుల్లోనే అన్ని హామీలు అమలు చేస్తామని అరచేతిలో స్వర్గం చూపారు. అన్ని వర్గాలకు డిక్లరేషన్లు, బాండ్ పేపర్లు, అఫిడవిట్ల పేరిట 420 హామీలు ఇచ్చారు. ప్రజలకు హామీలు గుప్పించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. ప్రభుత్వంలోకి వచ్చి వెయ్యి రోజులైనా హామీలు అమలు చేయలేదని గవర్నర్‌కు వివరించాం. రైతుబంధు కింద గతంలో రూ. 73వేల కోట్లు ఇస్తే.. ఇప్పుడు కనీసం యూరియా కూడా ఇవ్వట్లేదని తెలిపాం. రైతు బీమా ఎగ్గొట్టి రైతులకు ధీమా లేకుండా చేశారు. రాష్ట్రంలో నిరుద్యోగులను ఏ విధంగా మోసం చేశారో వివరించాం. పార్లమెంట్‌కు రాహుల్‌గాంధీ వెళ్లినట్లే మేం కూడా నల్లరంగు టీషర్టులు వేసుకుని వెళ్లాం.

## వచ్చే మార్చి నాటికి భూ సమస్యలు పరిష్కరిస్తాం: సీఎం చంద్రబాబు

**ఇప్పటివరకు 36 లక్షల మందికి పాస్ బుక్‌లు ఇచ్చాం...**





వచ్చే మార్చి నాటికి రాష్ట్రంలో భూ సమస్యలన్నీ పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం పరిధి మాచవరంలో 'మీ భూమి- మీ హక్కు' కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. గతంలో రెవెన్యూశాఖలో డబ్బులు ఇవ్వకపోతే పని జరగదు అనే అపవాదు ఉంది. ఆ అపవాదును మార్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తున్నాం.

## చంద్రబాబుకు అండగా నిలిచిన తెలుగుజాతికి మరోసారి కృతజ్ఞతలు




మూడేళ్ల క్రితం ఇదే రోజు.. రాజకీయ కక్ష సాధింపులకు తెరలేపిన గొడ్డలి పార్టీ చంద్రబాబుని అక్రమ కేసులో అరెస్ట్ చేసి, అర్ధరాత్రి నిర్బంధించి 53 రోజుల పాటు జైల్లో పెట్టిందని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. అధికారం అడ్డుపెట్టుకొని అక్రమ కేసులతో చంద్రబాబును వేధించినా.. ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి మాత్రం 'నిజం గెలవాలి'

## అభివృద్ధితో ఓటు బ్యాంకును పెంచుకుందాం: చంద్రబాబు



## శ్రీవారి భక్తులకు ఎల్ఐసీ ద్వారా బీమా..

దేశంలోనే తొలిసారిగా ఎల్ఐసీ ద్వారా భక్తులకు బీమా సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు.

శ్రీవారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తితిదే అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తోందన్నారు.

సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు..




## స్పీకర్‌పై దూషణ, అంటరానితనం ఘటనలపై సమగ్ర విచారణ

హైదరాబాద్: దళితుడైన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఘోరమైన పదంతో దూషించారని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాజకీయంగా ఎన్ని విభేదాలైనా ఉండొచ్చని.. కానీ తల్లిని అవమానిస్తారా? అని ప్రశ్నించారు. కుల వివక్ష, అణచివేతను తమ ప్రభుత్వం ఉపేక్షించదన్నారు. స్పీకర్‌పై దూషణ, ఎర్రవల్లిలో దళితులు నడిచారని రోడ్డును శుద్ధి చేసిన ఘటనలపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. వీటిని తీవ్రంగా పరిగణిస్తున్నామని.. అంటరానితనం సహా సెప్టెంబర్ 6 నుంచి జరిగిన వరుస ఘటనలపై సమగ్ర విచారణకు ఆదేశిస్తున్నట్లు తెలిపారు. శాసనసభలో



# సంపాదకీయం

## బొద్దింకలది మూడో స్వాతంత్ర్య సమరమా?

జంతర్ మంతర్ వద్ద పోరాట జ్వాలలు జ్వలించిన జూలై తొలి రోజుల్లో అక్కడకు వెళ్లి యువ ఉద్యమకారులకు సంఘీభావం తెలిపిన రాజకీయవేత్తలలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా మొయిత్రా ప్రథమురాలు. మూడు వారాల అనంతరం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేసినప్పుడు 'ఫాసిస్టు, మత దురహంకార ప్రభుత్వాన్ని దాసోహం చేసుకుని భారత ప్రజాస్వామ్యాన్ని కాపాడినందుకు' ఆ యువ చైతన్యశీలురకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గత పన్నెండు సంవత్సరాలుగా ప్రతిపక్షాలు సాధించలేని దానిని కాక్రోచ్ జనతాపార్టీ (సీజేపీ) సాధించిందని కూడా ఆమె వ్యాఖ్యానించారు.

మహువా మెచ్చుకోలు పూర్తిగా యోగ్యమైనది. విద్యామంత్రి రాజీనామా, పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు హోంమంత్రి సుదీర్ఘంగా గైర్హాజరవడం, బీజేపీ సంస్థాగత పదవులలో ఉన్న పలువురు సీనియర్ నాయకులకు ఉన్నపాటున ఉద్వాసన చెప్పడం, మరీ ముఖ్యంగా నడిరేయి వేళ ప్రధానమంత్రి వీడియో సందేశాలు... ఇవన్నీ, దురహంకారమే సహజ నైజంగా వ్యవహరిస్తున్న ప్రభుత్వం కనీసం తాత్కాలికంగానైనా బలహీనపడి, గందరగోళంలో పడిందని నిరూపించాయి. సీజేపీ యువ పోరాటశీలురు ఇప్పటివరకు సృష్టించిన అపూర్వ చైతన్య ప్రభంజనాన్ని అదే రీతిలో కొనసాగించి తద్వారా స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం ఇత్యాది రాజ్యాంగబద్ధ హామీలను మరింత సంపూర్ణంగా పునరుద్ధరించగలరా? లేదా అనే విషయాన్ని ఇప్పటికిప్పుడు చెప్పలేము. ఏమైనా సీజేపీ ఒక అపూర్వ ఆశాభావాన్ని మొలకెత్తించింది. చరిత్రకారులు జ్యోతిషులు కాదు కనుక, భవిష్యత్తులోకి దృష్టి సారించే బదులు గతకాలంలో జంతర్ మంతర్ ఆందోళనలకు సదృశమైన పోరాటాల వైనాలను అన్వేషించదలచుకున్నాను.

ప్రజాజీవితంపై చెరగని ముద్ర వేసిన భారతీయ విద్యార్థి ఉద్యమాలలో ఎన్నదగిన మొట్టమొదటిది 125 సంవత్సరాల క్రితం ప్రజ్వరిల్లింది. బెంగాల్‌లో స్వదేశీ ఉద్యమంలో అది అంతర్భాగంగా ఉంది. చరిత్రకారుడు సుమిత్ సర్కార్ ఇలా వ్యాఖ్యానించారు: బెంగాల్‌లోని ప్రతి జిల్లాకు చెందిన ఎంతో మంది యువజనులు విద్యాభ్యాసానికి కలకత్తాలో ఉన్నారు. వారి ద్వారానే స్వదేశీ ఉద్యమం వంగభూమిలో నలుమూలలకూ దావానలంలా వ్యాపించింది'. 'ఉద్యమ నాయకులు చాలా వరకు డాక్టర్లు, న్యాయవాదులు మొదలైన వృత్తి నిపుణుల కుటుంబాలు లేదా భూస్వామ్య కుటుంబాల నుంచి వచ్చినవారు కాగా కార్యకర్తలు అందరూ విద్యార్థులే. వారిలో అత్యధికులు నవయవ్వనంలో ఉన్నవారే 'అని కూడా సుమిత్ సర్కార్ పేర్కొన్నారు. తదనంతర సంవత్సరాలలో విద్యార్థులు గాంధీ, భారత జాతీయ కాంగ్రెస్ నాయకత్వంలో వలసపాలన వ్యతిరేక ఉద్యమాలలో చురుగ్గా పాల్గొన్నారు. సహాయ నిరాకరణ ఉద్యమం, పౌర శాసనోల్లంఘనలోనూ పురుష విద్యార్థులు పెద్ద సంఖ్యలో నిరసన ప్రదర్శనలు నిర్వహించేవారు, జైలుకు వెనుకాడేవారు కాదు. క్విట్ ఇండియా ఉద్యమంలో విద్యార్థి లోకం చరిత్రాత్మక పాత్ర నిర్వహించింది. వేలాది విద్యార్థులతో జైళ్లు నిండిపోయాయి. విద్యార్థినులు, యువ మహిళలు క్రియాశీల పాత్ర నిర్వహించడం క్విట్ ఇండియా ఉద్యమ మరో విశిష్ట చరిత్ర. ఈ సందర్భంగా బొంబాయి విశ్వవిద్యాలయ విద్యార్థిని ఉషా మెహతా పాత్ర గురించి ప్రస్తావించవలసి ఉన్నది. వలస పాలకులపై తిరుగుబాటు చేసిన ఉష అజ్ఞాతంలోకి వెళ్లారు. ఆ రహస్య జీవితంలో ఆమె నిర్వహించిన 'కాంగ్రెస్ రేడియో' విద్యార్థులను, ప్రజలను సమరోన్ముఖులను చేసింది. చారిత్రక పత్రాల భాండాగారంలో ఉన్న 'కర్ణాటక్ ఇన్ రివోల్ట్' అన్న ఫైలును నేను అధ్యయనం చేశాను. ఇప్పుడు కర్ణాటక రాష్ట్రంగా ఉన్న ప్రాంతాలలో విద్యార్థుల పోరాట పటిమ క్విట్ ఇండియా ఉద్యమ విశేష లక్షణంగా ఉందని ఆ పత్రాలు తెలియజేశాయి. బెల్గాం, గడాగ్, బెంగళూరు, మైసూరు, మంగుళూరు, బీజాపూర్, బళ్లారి, సిర్సి మొదలైన పట్టణాలు, నగరాలలో విద్యార్థులు పెద్దసంఖ్యలో ఉద్యమంలో పాల్గొన్నారు. బాయ్‌కాట్‌లు, హర్తాళ్‌ల నిర్వహణతో అధికారులకు దడ పుట్టించారు. 23 అక్టోబర్ 1942న ధార్వాడ్‌లో మిస్ షెనోలికర్, మిస్ గుల్వాడి అనే విద్యార్థినులు జిల్లా న్యాయస్థానంలోకి ప్రవేశించి మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి అక్కడ ఉన్న జిల్లా జడ్జికి మిమ్ములను ఉద్యోగం నుంచి బర్తరఫ్ చేస్తున్నామని చెప్పి, కరపత్రాలు పంచి అదృశ్యమయ్యారు.

వలసపాలన నుంచి విముక్తి పొందిన అనంతర కాలంలో విద్యార్థులు ఏ విధంగా వ్యవహరించారు? 1968లో ఫిలిప్ జి. ఆల్ట్‌బచ్ అనే సామాజిక శాస్త్రవేత్త సంపాదకత్వంలో 'టర్మాయిల్ అండ్ ట్రాన్సిషన్: హైయర్ ఎడ్యుకేషన్ అండ్ స్టూడెంట్ పాలిటిక్స్ ఇన్ ఇండియా' అన్న పుస్తకం వెలువడింది. ఆల్ట్‌బాచ్ తన ముందుమాటలో ఇలా రాశారు: 'భారత స్వాతంత్ర్య పోరాటంలో విద్యార్థులు కీలకపాత్ర వహించారు. అయితే 1947 అనంతరం విద్యార్థులు నిర్వహించిన ఆందోళనలేవీ రాజకీయాలతో ప్రత్యక్ష సంబంధం ఉన్నవి కావు. అధిక ఫీజులు, హాస్టల్ సదుపాయాలు నాసిరకంగా ఉండడం మొదలైన సమస్యలపై ఆందోళనలకు దిగారు. వాటితోపాటు వివిధ సాంస్కృతిక కార్యకలాపాలకు సంబంధించిన విషయాలపై కూడా 1960ల్లో భారతీయ విద్యార్థులు ఆందోళనలు చేశారని ఆ పుస్తకం వెల్లడించింది. ఆల్ట్‌బాచ్ పుస్తకం వెలువడిన ఏడాదిలోగానే భారతీయ విద్యార్థులు రాజకీయ ఆందోళనా పథాలలోకి పునఃప్రవేశించారు. 1969లో ప్రారంభమైన ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో విద్యార్థులదే కీలక పాత్ర. ఆ ఉద్యమ లక్ష్యం దశాబ్దాల అనంతరం మాత్రమే ఫలించింది. స్వాతంత్ర్యానంతర భారతదేశంలో విద్యార్థులు నిర్ణయాత్మక పాత్ర వహించిన మూడు ప్రాంతీయ ఉద్యమాలలో ప్రత్యేక తెలంగాణ మొదటిది. మిగతావి అస్సాం ఉద్యమం, ఉత్తరాఖండ్ ఉద్యమం. అస్సాం ఉద్యమానికి నాయకత్వం వహించిన 'ఆల్ అస్సాం స్టూడెంట్స్ యూనియన్' నుంచి ప్రభవించిన అసోం గణపరిషత్ 1985 అసెంబ్లీ ఎన్నికలలో విజయం సాధించింది. గత దశాబ్దంలో తెలంగాణ రాష్ట్ర సమితి అధికారంలోకి రావడంలో కూడా విద్యార్థులు, కీలక పాత్ర వహించారు.

స్వతంత్ర భారత చరిత్రలోని నిర్మాణాత్మక విద్యార్థి ఆందోళనల పరంపరను సీజేపీ పోరాటం ప్రతిబింబిస్తున్నదని చరిత్రకారుల అభిప్రాయం. వాటిలో ముఖ్యమైనది 1970ల మధ్యకాలంలో జరిగిన జేపీ ఉద్యమం. ఘన్ శ్యామ్ షా అనే రాజనీతి శాస్త్రవేత్త తన ౯ాతీశ్వర్ వీశీజవఎవత్ం అఅ ఎషశీ ×అంఱుఅ క్ష్ఫవం' అన్న పుస్తకంలో గుజరాత్, బిహార్ రాష్ట్రాల్లో విద్యార్థి ఆందోళనలను నిశితంగా పరిశీలించారు. 'గుజరాత్‌లో కాంగ్రెస్ ముఖ్యమంత్రి చిమన్ భాయ్ పటేల్ అవినీతిపరుడుగా పేరు పొందారు. విద్యార్థులు ఆయన్ను లక్ష్యంగా చేసుకుని ఆందోళనలకు ఉపక్రమించారు. చిమన్ భాయ్‌ని అధికారంలో కొనసాగిస్తున్నందుకు ప్రధానమంత్రి ఇందిరాగాంధీపై కూడా వారు ధ్వజమెత్తారు. ధరల పెరుగుదల ఆ ఉద్యమానికి ఆజ్యం పోసింది'. గుజరాత్‌లో వలే బిహార్‌లో కూడా విద్యార్థులు ఉద్యమంలో అగ్రగాములుగా ఉన్నారు. బిహార్‌లో విద్యార్థులకు ఒక ప్రముఖ వ్యక్తి నాయకత్వం లభించింది. ఆ ఉదాత్తుడు లోక్‌నాయక్ జయప్రకాశ్ నారాయణ్. 'ప్రజాస్వామ్యాన్ని రక్షించేందుకు' ఒక సంవత్సరం పాటు విద్యాభ్యాసానికి విరామం చెప్పాలని విద్యార్థులకు జయప్రకాశ్ విజ్ఞప్తి చేశారు. ఆయన మాటను విద్యార్థులు గౌరవించారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వారితో పాటు సోషలిస్టు భావజాల ప్రభావిత విద్యార్థులు కూడా ఆయన నాయకత్వం పట్ల ఆకర్షితులయ్యారు. ప్రస్తుత విద్యార్థి ఉద్యమం ఒక విషయంలో జేపీ ఉద్యమానికి సదృశంగా ఉన్నది. అది నిరంకుశత్వం, వ్యక్తిపూజను వ్యతిరేకించడం. ఈ రెండు అప్రజాస్వామిక ధోరణులకు 1970ల్లో ఇందిరాగాంధీ, ఆమె పార్టీ, ఇప్పుడు నరేంద్ర మోదీ,ఆయన పార్టీ ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. ఏబీవీపీ అప్పుడు పాలక పక్షాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది, ఇప్పుడు అది పూర్తిగా పాలక పక్షం వైపు ఉన్నది. జేపీ ఉద్యమంతో పోలిస్తే ప్రస్తుత ఉద్యమంలో విద్యార్థినులు, యువతులు చాలా పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వారి ఆదర్శవాదం, ధైర్యసాహసాలు 1942నాటి మహిళా ఉద్యమకారుల పోరాట పటిమ, ఉదాత్త ఆదర్శా?లను గుర్తు చేస్తున్నాయి. 1970ల నాటి విద్యార్థి ఉద్యమాల ఉప్పెన రెండో స్వాతంత్ర్య పోరాటంగా ప్రసిద్ధికెక్కింది. అది, మొదటి స్వాతంత్ర్య పోరాట వాగ్దానాలను సంపూర్ణంగా నెరవేర్చేందుకు సంకల్పించింది, కృషి చేసింది. దశాబ్దాల పాటు సాగిన ఏకపార్టీ పాలనకు ముగింపు పలికి ప్రజాస్వామ్యానికి కొత్త ఊపిరి పోయడంలో ఆ రెండో స్వాతంత్ర్యోద్యమం సఫలమయింది. మరోవైపు జేపీ సంపూర్ణ విప్లవ ఉద్యమం హిందుత్వ శక్తులకు చట్టబద్ధత కల్పించింది. ప్రజానీకంలో వాటికొక విస్తృత గుర్తింపు కల్పించింది. ఆ శక్తులే ఆ తర్వాత క్రమేణా తమ ప్రభావ ప్రాబల్యాలను పెంపొందించుకున్నాయి. ప్రస్తుత సీజేపీ విద్యార్థి ఉద్యమకారులు అటు నియంతృత్వాన్ని, ఇటు మత సంకుచిత వాదాలనూ గట్టిగా వ్యతిరేకిస్తున్నారు. ఇది అభినందనీయమైన విషయం. అంతేకాదు, వారు అంబేడ్కర్, గాంధీ, నెహ్రూను సంయుక్తంగా స్మరించుకోవడం చూస్తుంటే ఆ యువ ఉద్యమకారులు తమ పోరాటాన్ని మూడో భారత స్వాతంత్ర్య సమరంగా భావిస్తున్నట్టు స్పష్టమవుతోంది. ప్రథమ, ద్వితీయ స్వాతంత్ర్య ఉద్యమాల నెరవేరని వాగ్దానాలను సంపూర్ణంగా నెరవేర్చేందుకు ఆ యువ భారతీయులు కృషి చేస్తున్నారు. వారు ఔదలదాల్చిన ఆదర్శాలు రాబోయే సంవత్సరాలలో ఎంతవరకు నెరవేరుతాయి? ఉత్సాహభరితమైన జూన్, జూలై రోజులలో జంతర్ మంతర్ వద్ద ఆందోళనలలో పాల్గొనని అసంఖ్యాక వ్యక్తుల, సంస్థల మద్దతు, కార్యాచరణపై ఇది ఆధారపడి ఉంది.

## వచ్చే మార్చి నాటికి భూ సమస్యలు పరిష్కరిస్తాం: సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

మాచవరం: వచ్చే మార్చి నాటికి రాష్ట్రంలో భూ సమస్యలన్నీ పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం పరిధి మాచవరంలో 'మీ భూమి-మీ హక్కు' కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. గతంలో రెవెన్యూశాఖలో డబ్బులు ఇవ్వకపోతే పని జరగదు అనే అపవాదు ఉంది. ఆ అపవాదును మార్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తున్నాం. అన్ని సమస్యలు పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. కూటమి ప్రభుత్వం వచ్చాక.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశాం. గత ప్రభుత్వంలో నేరాలు ఘోరాలు చేశారు. భూములకు భద్రత ఇవ్వడమే కూటమి ప్రభుత్వం అజెండా. పటిష్టంగా రీసర్వే చేసి.. అత్యుత్తమ టెక్నాలజీతో పాస్ పుస్తకాలు ఇస్తున్నాం. కూటమి ప్రభుత్వం ఇచ్చే పట్టాదారు పాస్‌పుస్తకాలు ఎవరూ మార్చలేరు. ఇప్పటివరకు 36 లక్షల మందికి పాస్ బుక్‌లు ఇచ్చాం... వచ్చే మార్చి లోపు 56 లక్షల మందికి అందజేస్తాం. పాలన అంటే సచివాలయంలో ఉండటం కాదు. ప్రజల వద్దకు వచ్చి కష్టసుఖాలు తెలుసుకొని పాలసీలు తెచ్చి న్యాయం చేయాలి. ఓటు వేసి గెలిపించిన ప్రజలతో మాట్లాడేందుకే నా పర్యటనలు. పేదల సేవలో పునీతమయ్యేందుకు సూపర్ సిక్స్ సహా సంక్షేమ పథకాలు. ప్రజలంతా గౌరవప్రదంగా జీవించే వరకూ ప్రభుత్వం అండగా ఉంటుంది. పీ4 పథకం తెచ్చి పేదలను ఆదుకునే కార్యక్రమం చేపట్టాం. పిల్లలే సంపద.. పిల్లలు లేకపోతే యంత్రాలకు సేవ చేయాల్సి వస్తుంది. విలువలతో కూడిన రాజకీయం చేయాలనే ఆలోచనతో ఫ్యామిలీ బిజినెస్ ఏర్పాటు చేశా. మూడేళ్ల క్రితం ఇదే రోజు నంద్యాలలో మీటింగ్ నుంచి వస్తుంటే అరెస్ట్ చేశారు. ఏ కేసులో అరెస్టు చేస్తున్నారని అడిగితే చెప్పలేదు. 53 రోజులు రాజమహేంద్రవరం జైలులో ఉన్నాను. నేను జైలులో ఉన్నప్పుడు పవన్ కల్యాణ్ వస్తే ఇబ్బంది పెట్టారు. ఇబ్బందులను ఎదుర్కొని నన్ను కలిశారు. కోనసీమ అంటే బాలయోగి గుర్తుకు వస్తారు. ప్రజల జీవితాలు బాగుపడాలనే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. నాలుగో శనివారం వస్తే పేదల ఆరోగ్యం గుర్తుకు వస్తుంది. గత ప్రభుత్వం ప్రజల జీవన విధానాన్ని అస్తవ్యస్థం చేసింది" అని సీఎం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, అచ్చెన్నాయుడు వాసంశెట్టి సుభాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు సీఎం చేతులమీదుగా పట్టాదారు పాస్ బుక్‌లు అందజేశారు.ఇదే రోజు నంద్యాలలో మీటింగ్ నుంచి వస్తుంటే అరెస్ట్ చేశారు. ఏ కేసులో అరెస్టు చేస్తున్నారని అడిగితే చెప్పలేదు. 53 రోజులు రాజమహేంద్రవరం జైలులో ఉన్నాను. నేను జైలులో ఉన్నప్పుడు పవన్ కల్యాణ్ వస్తే ఇబ్బంది పెట్టారు. ఇబ్బందులను ఎదుర్కొని నన్ను కలిశారు. కోనసీమ అంటే బాలయోగి గుర్తుకు వస్తారు. ప్రజల జీవితాలు బాగుపడాలనే సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. నాలుగో శనివారం వస్తే పేదల ఆరోగ్యం గుర్తుకు వస్తుంది. గత ప్రభుత్వం ప్రజల జీవన విధానాన్ని అస్తవ్యస్థం చేసింది" అని సీఎం అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, అచ్చెన్నాయుడు వాసంశెట్టి సుభాష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులకు సీఎం చేతులమీదుగా పట్టాదారు పాస్ బుక్‌లు అందజేశారు.

## చంద్రబాబుకు అండగా నిలిచిన తెలుగుజాతికి మరోసారి కృతజ్ఞతలు: మంత్రి లోకేశ్

మొదటిపేజీ తరువాయి

అమరావతి: మూడేళ్ల క్రితం ఇదే రోజు.. రాజకీయ కక్ష సాధింపులకు తెరలేపిన గొడ్డలి పార్టీ చంద్రబాబుని అక్రమ కేసులో అరెస్ట్ చేసి, అర్ధరాత్రి నిర్బంధించి 53 రోజుల పాటు జైల్లో పెట్టిందని మంత్రి నారా లోకేశ్ ధ్వజమెత్తారు. అధికారం అడ్డుపెట్టుకొని అక్రమ కేసులతో చంద్రబాబును వేధించినా.. ప్రపంచవ్యాప్తంగా తెలుగుజాతి మాత్రం 'నిజం గెలవాలి' అంటూ ఆయనకు అండగా నిలిచిందని గుర్తు చేశారు. చివరకు కక్ష సాధింపు రాజకీయాలు, కుట్రలు, అక్రమ కేసులకు న్యాయస్థానాలే చెక్ పెట్టాయని, చంద్రబాబు నిర్బంధం నుంచి బయటకు వచ్చారని తెలిపారు. మంగళగిరిలోని ఎన్టీఆర్ భవన్‌లో తెదేపా ఎన్ఆర్ఐ విభాగం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లోకేశ్ హాజరై మాట్లాడారు. నాటి చీకటి రోజుల్లో చంద్రబాబుకు అండగా నిలిచిన ప్రతి తెలుగువాడి మద్దతును ఎప్పటికీ మర్చిపోలేమని కృతజ్ఞతలు తెలిపారు. నాటి చీకటిని చీల్చుకుని నిజం గెలిచిన విజయానికి ప్రతీకగా ఇవాళ సాయంత్రం 53 దీపాలు, కొవ్వొత్తులు వెలిగించాలని పిలుపునిచ్చారు. దఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో ప్రవాసాంధ్రులు భాగస్వాములు కావాలని, రాష్ట్ర ప్రయోజనాల కోసం మరింత క్రియాశీలంగా పనిచేయాలని లోకేశ్ పిలుపునిచ్చారు.

## ఎంత ధైర్యం.. మేం చెప్పాక కూడా నోటీసులా: సుప్రీంకోర్టు ఆగ్రహం

మొదటిపేజీ తరువాయి

కాక్రోచ్ జనతాపార్టీ నిరసనల్లో పాల్గొన్న విద్యార్థికి గ్రేటర్ నోయిడా ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ నోటీసులు ఇవ్వడంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తంచేసింది. "ఆ నోటీసులు ఎలా ఇస్తారు. దేశవ్యాప్తంగా ఏ విద్యార్థిపైనా బలవంతపు చర్యలు వద్దని ఇప్పటికే మా ఆదేశాల్లో స్పష్టంగా చెప్పాం. అయినా నోటీసులు ఇవ్వడానికి మేజిస్ట్రేట్‌కు ఎంత ధైర్యం" అని న్యాయస్థానం ప్రశ్నించింది. నీట్ పేపర్ లీక్ వ్యవహారంలో దిల్లీ సహా పలు ప్రాంతాల్లో విద్యార్థులు నిరసనలు చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో దేశంలో పలుచోట్ల విద్యార్థులపై నమోదైన కేసులను సుప్రీంకోర్టు కొట్టేసిన సంగతి తెలిసిందే. ఆర్టికల్ 142 కింద విస్తృత అధికారాలను ఉపయోగించి ఎఫ్ఐఆర్‌లను రద్దు చేసింది.

పిరికి జడ్జీని అనిపించుకోను.. మరణాన్నే ఎంచుకుంటా కాగా.. ప్రభుత్వ వ్యతిరేక సమాచారాన్ని వ్యాప్తి చేస్తున్నారని, జంతర్ మంతర్ వద్ద సీజేపీ నిరసనలో పాల్గొనాలని విద్యార్థులను ప్రోత్సహిస్తున్నారంటూ గ్రేటర్ నోయిడా విద్యార్థికి సెప్టెంబర్ 4న నోటీసులు జారీ అయ్యాయి. తర్వాత రోజు అధికారులు ఆ నోటీసులు వెనక్కి తీసుకున్నారు. ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జోక్యం చేసుకోవాలని సీనియర్ న్యాయవాది బిశ్వజిత్ భట్టాచార్య కోరిన నేపథ్యంలో.. న్యాయస్థానం స్పందించింది.

## తెలుగు రాష్ట్రాల్లో రైల్వే లైన్లకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి

దేశవ్యాప్తంగా పలు రైల్వే కారిడార్లలో నాలుగు లైన్ల నిర్మాణం చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధమైంది. ఇందుకోసం 8 మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులకు కేంద్ర క్యాబినెట్ పచ్చజెండా ఊపింది. దక్షిణాదిలో 5, ఉత్తరాదిలో 3 ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీంతో తెలంగాణ, ఏపీ, తమిళనాడు, కర్ణాటక పరిధిలో ఐదు మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టులు రాబోతున్నాయి. ఈ మేరకు క్యాబినెట్ నిర్ణయాలు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ మీడియాకు వెల్లడించారు. ఈ నాలుగు రాష్ట్రాల్లోని 17 జిల్లాల పరిధిలో నాలుగు లైన్ల రైల్వే నెట్‌వర్క్ నిర్మాణం చేపట్టనున్నారు. ఈ ప్రాజెక్టుల అంచనా వ్యయం రూ.10,021కోట్లుగా కేంద్రం పేర్కొంది. ఈ మల్టీట్రాకింగ్ ప్రాజెక్టులతో దక్షిణాదిలో 2,121 గ్రామాలకు రైలు మార్గం అందుబాటులోకి రానున్నట్లు తెలిపింది.

రూ.2,419 కోట్లతో ఘట్‌కేసర్-కాజీపేట మధ్య
110 కిలోమీటర్ల పొడవైన నాలుగో లైన్ నిర్మాణం
అరక్కోణం-రేణిగుంట సెక్షన్‌లో 77 కిలోమీటర్ల పొడవుతో
3,4 లైన్ల నిర్మాణం
వైట్‌ఫీల్డ్-బంగారుపేట మధ్య 47 కిలోమీటర్ల పొడవుతో
3, 4 లైన్ల నిర్మాణం
159 కిలోమీటర్ల మేర సేలం-కరూర్-దుండిగల్ డబ్లింగ్
147 కిలోమీటర్ల మేర హోసూర్-ఒమలూరు డబ్లింగ్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

## శాంటాక్లాజ్‌గా మారిన ట్రంప్.. సిబ్బందికి భారీగా గిఫ్ట్‌లు

మొదటిపేజీ తరువాయి

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తన సిబ్బందికి 45,000 డాలర్ల (దాదాపు రూ.42 లక్షల) గిఫ్ట్‌లు ఇచ్చారు. క్రిస్మస్ సమయంలో శాంటాక్లాజ్ బహుమతులు ఇచ్చినట్లుగా.. ట్రంప్ సైతం తన సన్నిహిత సిబ్బందిని ఆశ్చర్యపరిచారు. శ్వేతసౌధంలో తనకు సహకరించే నలుగురు సిబ్బందికి ఈ బహుమతులు ఇచ్చినట్లు పరిపాలన విభాగం విడుదల చేసిన ఖర్చుల లెక్కల్లో వెల్లడించారు. నివేదికల ప్రకారం.. ఎగ్జిక్యూటివ్ అసిస్టెంట్ నటాలీ హార్ప్, కమ్యూనికేషన్స్ అడ్వైజర్ మార్గో మార్టిన్, ఓవల్ ఆఫీస్ ఆపరేషన్స్ డిప్యూటీ డైరెక్టర్ ఛాంబర్‌లైన్ హారిస్‌లకు ఒక్కొక్కరికి ట్రంప్ 45,000 డాలర్ల చొప్పున కానుకలు ఇచ్చారు.

ఓవల్ ఆఫీస్ ఆపరేషన్స్ డైరెక్టర్ వాల్ట్ నౌటాకు 20,000 డాలర్ల విలువైన గిఫ్ట్‌ను అందించారు. నలుగురు ఉద్యోగులకు ట్రంప్ ఇచ్చిన బహుమతులు వారి ప్రభుత్వ విధులకు సంబంధించినవి కావని.. నైతిక ప్రమాణాల ప్రకారం అవి పూర్తిగా అనుమతించదగినవని వైట్‌హౌస్ అధికారిక వర్గాలు వెల్లడించాయి. ట్రంప్ ప్రైవేట్ రంగంలో ఉన్నా, ప్రభుత్వ అధినేతగా ఉన్నా.. తన సన్నిహిత వర్గంలోని వారికి, ఉద్యోగులకు క్రిస్మస్ బహుమతులు ఇస్తుంటారని తెలిపాయి.

## శ్రీవారి భక్తులకు ఎల్‌ఐసీ ద్వారా బీమా.. తితిదే పాలక మండలి కీలక నిర్ణయాలు

మొదటిపేజీ తరువాయి

తిరుమల: భక్తులు, ఉద్యోగుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ తితిదే పాలక మండలి కీలక నిర్ణయాలు తీసుకుంది. వివరాలను ఈవో ముద్దాడ రవిచంద్రతో కలిసి తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు వెల్లడించారు. దేశంలోనే తొలిసారిగా ఎల్‌ఐసీ ద్వారా భక్తులకు బీమా సదుపాయం కల్పిస్తున్నట్లు తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తితిదే అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తోందన్నారు. సాలకట్ల బ్రహ్మోత్సవాలు సెప్టెంబర్ 15 నుంచి 23వ తేదీ వరకు.. అక్టోబర్ 12 నుంచి 20వ తేదీ వరకు నవరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు వివరించారు. సెప్టెంబర్ 15న రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి సీఎం చంద్రబాబు పట్టువస్త్రాలు సమర్పిస్తారని చెప్పారు."శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు బీమా సౌకర్యం కల్పించాలని నిర్ణయించాం. దేశంలో ఎక్కడా లేని విధంగా తిరుమలలో సహజ మరణానికి రూ.2లక్షల బీమా వర్తిస్తుంది. ఈ పథకం కోసం ఎల్‌ఐసీ సంస్థకు తితిదే నిధుల నుంచి రూ.2.12 కోట్లు చెల్లించేందుకు ఆమోదం తెలిపాం. ప్రమాదవశాత్తు మరణించిన ఉద్యోగుల కుటుంబీకులకు బీమాను రూ.3లక్షల నుంచి రూ.10లక్షలకు పెంచుతూ నిర్ణయం తీసుకున్నాం. జూ/చీూ పెన్షనర్లు, వారి కుటుంబాలకు జుఎఖీ సౌకర్యం కల్పిస్తూ రూ.2 కోట్ల యాజమాన్య వాటాకు పాలకమండలి అంగీకారం తెలిపింది. శ్రీవారి పోటులో లడ్డూల తయారీని మరింత వేగవంతం చేసేందుకు 400 మంది అదనపు అవుట్‌సోర్సింగ్ వర్కర్ పోస్టుల కోసం ప్రభుత్వ అనుమతికి ప్రతిపాదనలు పంపుతున్నాం.

# హెడ్‌లైన్: శ్రీ పానకాల స్వామివారి దర్శనానికి పోటెత్తిన భక్తులు.




ట్రైనెట్ న్యూస్ 09ఆగస్ట్ 2026

మంగళగిరిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ పానకాల లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో బుధవారం భక్తుల రద్దీ నెలకొంది. తెల్లవారుజాము నుంచే రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు పొరుగు రాష్ట్రాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ప్రత్యేక అలంకరణలో కొలువుదీరిన స్వామివారిని దర్శించిన భక్తులు పానకాన్ని సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయంలో నిర్వహించిన నిత్యార్చనలు,ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధల మధ్య కొనసాగాయి. ఆలయ ప్రాంగణమంతా గోవింద నామస్మరణలతో, భక్తుల జయజయధ్వానాలతో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. దర్శనానికి వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయాధికారులు ప్రత్యేక క్యూలైన్లు, తాగునీటి సౌకర్యం, ప్రసాద పంపిణీ, వైద్య సహాయం వంటి ఏర్పాట్లు చేశారు. రద్దీని దృష్టిలో ఉంచుకుని భద్రతా సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు నిరంతరం పర్యవేక్షిస్తూ దర్శనం సజావుగా జరిగేలా చర్యలు చేపట్టారు. ఆలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందినందుకు ఆనందం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులతో కలిసి ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయాధికారులు భక్తులు క్రమశిక్షణ పాటిస్తూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేసీఆర్ పై అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ అతనిపై కేసు పెట్టాలని జగిత్యాల పోలీస్స్టేషన్లో ఫిర్యాదు చేసిన రాష్ట్ర బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి జీవన్ రెడ్డి

ట్రైనెట్ న్యూస్ 09ఆగస్ట్ 2026

బీఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు ఉద్యమ నేత తెలంగాణ సాధకుడు తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పై అనుచితమైన నేరపురిత వ్యాఖ్యలు చేయడం పట్ల భారత శిక్షస్మృతి నిబంధన మేరకు చర్యలు తీసుకునే విదంగా జగిత్యాల పోలీస్ స్టేషన్లో ఉదయం 11.00 గంటలకు ఫిర్యాదు చెసారు ఈ సందర్భంగాతాటిపర్తి జీవన్ రెడ్డి మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రాన్ని తెచ్చిన నాయకుడు కేసీఆర్ అటువంటి నాయకుడిని కించపరిచే విధంగా మాట్లాడడం ఆయన సభ్యతగా వదిలేయాలి రాష్ట్రమంతా చూస్తున్నా ఆయన తిట్ల పురాణం మాత్రం ఆగడం లేదు రాజకీయమంటే చేయనివారు అంటూ ఎవరూ లేరు కానీ ఇంత దిగజారి మాట్లాడడం ఇది కేవలం రేవంత్ రెడ్డికి మాత్రమే





తెలుసు ఇలాంటి మాటలతో ప్రజలను మభ్యపెట్టలేడు ప్రజలంతా చూస్తున్నారు ప్రజలు తిరగబడే రోజు అంటూ వస్తుంది ప్రజలకు వాగ్దానాలు చేయడం ఎందుకు ప్రభుత్వం లోకి రావాలని ఎన్నో అబద్ధాలు ఆడి కాంగ్రెస్ ప్రభుత్వం లోకి వచ్చి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ఆయనతో పలికారు ఈ కార్యక్రమంలో జీవన్ రెడ్డి తో పాటు జగిత్యాల జిల్లా తొలి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దావ వసంత బిఆర్ఎస్ నాయకులు పార్టీ



కార్యకర్తలు పాల్గొన్నారు

# కోటప్పకొండలో నందీశ్వరుడికి వైభవంగా అభిషేక కార్యక్రమాలు!




ట్రైనెట్ న్యూస్ 09ఆగస్ట్ 2026

పల్నాడు జిల్లా: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కోటప్పకొండలో నందీశ్వర స్వామికి, శ్రీ త్రికోటేశ్వరునికి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు ఘనంగా జరుగుతున్నాయి. కొండపై వెలసిన కొటయ్య సన్నిధిలో అనాదిగా వస్తున్న సంప్రదాయం ప్రకారం, భక్తులు మరియు అర్చకులు కలిసి మహా నందికి విశేష పూజలు, పాలాభిషేకాలు నిర్వహిస్తున్నారు.

ప్రతిరోజూ ఉదయం నుంచే భక్తులు పెద్ద ఎత్తున పాలు, జలంతో నంది విగ్రహాలకు అభిషేకాలు చేస్తూ తమ మొక్కులు చెల్లించుకుంటున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాతో పాటు ఆంధ్రప్రదేశ్ నలుమూలల నుంచి తరలివస్తున్న భక్తులతో త్రికూట పర్వతం శివనామ స్మరణతో మార్మోగుతోంది. ఆలయ అధికారులు భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, ఎలాంటి అంతరాయం లేకుండా అభిషేక కార్యక్రమాలు జరిగేలా ఏర్పాట్లు చేశారు.

# కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి.. మెట్‌పల్లి పోలీస్ సీఐకి బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు... -జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ఆరోపణ

ట్రైనెట్ న్యూస్ 09ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత, ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుపై అనుచిత, అవమానకర వ్యాఖ్యలు చేయడంతో పాటు ఆయనకు హాని కలిగించేలా ప్రజలను ప్రేరేపించే వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ జగిత్యాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు
ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు మెట్‌పల్లి సీఐకి ఫిర్యాదు చేశారు.

ఇటీవల నిర్వహించిన ఓ మీడియా కార్యక్రమంలో ప్రజా ప్రతినిధిగా ఉన్న వ్యక్తి కేసీఆర్‌పై అత్యంత అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ముఖ్యంగా కేసీఆర్‌పై "ఈ రాష్ట్రానికి పట్టిన పీడ" అంటూ, ఆయన మరణాన్ని కోరుకునే విధంగా చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరమైనవని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ఆధారాలను కూడా




పోలీసులకు అందజేశారు.ప్రజా జీవితంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేతపై ఈ విధంగా వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. రాజకీయంగా విభేదాలు ఉన్నప్పటికీ వ్యక్తిగతంగా కించపరిచేలా, బెదిరించేలా లేదా హాని కలిగించే విధంగా వ్యాఖ్యలు చేయడం సమర్థనీయం కాదని పేర్కొన్నారు.

సదరు వ్యాఖ్యలపై చట్టపరంగా విచారణ జరిపి, వర్తించే నిబంధనల ప్రకారం కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టాలని పోలీసులను కోరారు. ముఖ్యంగా ప్రజా ప్రతినిధులు బాధ్యతాయుతంగా



వ్యవహరించాలని, భవిష్యత్తులో ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్యంలో రాజకీయ విమర్శలకు హద్దులు ఉండాలని, వ్యక్తిగత దూషణలు, బెదిరింపులు, హింసను ప్రేరేపించే వ్యాఖ్యలను సహించబోమని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. కేసీఆర్‌పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు బాధ్యులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు మెట్‌పల్లి పోలీసులను కోరారు.

వారితో పాటు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లాలో విషాదం – యూరియా కలిసిన మేత తిని 18 ఆవులు మృతి





ట్రైనెట్ న్యూస్ 09ఆగస్ట్ 2026

పల్నాడు జిల్లా ముప్పాళ్ళ మండలం మాదల గ్రామంలో తీవ్ర విషాదకర ఘటన చోటుచేసుకుంది. ముప్పాళ్ళ సాగునీటి డిస్ట్రిబ్యూటరీ కమిటీ (ఐజ) చైర్మన్, టీడీపీ నేత గోగినేని కోటేశ్వరరావుకు చెందిన అమరావతి గో సంరక్షణ శాలలో ఒకేసారి 18 ఆవులు మృతివాత పడ్డాయి.

గోశాలలో నిల్వ ఉంచిన యూరియా బస్తాలపై ఇటీవల కురిసిన వర్షపు నీరు చేరడంతో యూరియా కరిగి పశువుల మేతలో కలిసిపోయింది. ఈ విషయాన్ని గమనించని నిర్వాహకులు అదే మేతను పశువులకు వేయడంతో దాన్ని తిన్న ఆవులు కొద్దిసేపటికే తీవ్ర అస్వస్థతకు గురై మాదల శివారులోని షెడ్డులోనే ఒకదాని తర్వాత ఒకటిగా మృతి చెందాయి. ఒకేసారి ఇన్ని ఆవులు మృతి చెందడంతో గోశాల నిర్వాహకులు, స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

# సర్వీస్ ఇనాం భూములపై బేషరతుగా నిషేధం ఎత్తివేయాలి పదేళ్లుగా పడ్డ క్షోభకు నష్టపరిహారం ఇవ్వాలి

**రాష్ట్ర రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ధరణికోట వెంకటరమణ డిమాండ్**

ట్రైనెట్ న్యూస్ 09ఆగస్ట్ 2026

రాష్ట్ర ప్రభుత్వం సర్వీస్ ఇనాం భూములపై విధించిన నిషేధాన్ని బేషరతుగా ఎత్తివేయాలని రాష్ట్ర రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు, వ విద్యావేత్త, ప్రముఖ జియాలజిస్ట్ ధరణికోట వెంకటరమణ డిమాండ్ చేశారు.

పదేళ్లుగా ఇనాం బాధితులు ప్రభుత్వ నిర్ణయంలో జాప్యం కారణంగా పడుతున్న మానసిక వేదనకు పరిహారం కూడా ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. బుధవారం జగ్గయ్యపేట ఎన్టీఆర్ సర్కిల్లో ఇనాం భూ బాధితుల సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న మూడో రోజు రిలే నిరాహార దీక్షలను ధరణికోట జగ్గయ్యపేట రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు ధారా వినోద్ బాబు, సెక్రటరీ మరియదాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేసిన తప్పిదానికి రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించి భూముల నిషేధంపై ఎత్తివేయాలని డిమాండ్ చూశారు. పదేళ్లుగా బాధితులు



ప్రభుత్వాలుచుట్టూతిరుగుతున్న స్పందించకపోవడం తో రోడ్డు పైకి వచ్చి ఆందోళన చేయాల్సిన దీనస్థితికి రావటం దారుణ మని, ప్రజాస్వామ్యంలో ఈ తరహా పాలనకు చోటు లేదని చెప్పారు.

జగ్గయ్యపేటలోని 900 రిటైర్డ్ ఉద్యోగుల కుటుంబాల మద్దతు ఉంటుందని వారు చెప్పారు.

**చెవిలో పువ్వుతో నిరసన**

పదేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వాలు తమ సమస్యను పరిష్కరిస్తాయని నమ్మామని వారు మాత్రం తమ చెవులో పూలు పెట్టి మభ్యపెట్టి కాలహరణం చేశారని ఇనాం భూభాయతులు ఆగ్రహం వ్యక్తం చేశారు చెవిలో పువ్వులు పెట్టుకొని వినూత్నంగా నిరసన తెలిపారు ప్రభుత్వానికి ఆర్థికంగా ఎలాంటి



నష్టం లేకున్నా కోటి మంది బాధితుల సమస్యను పరిష్కరించేందుకు మనసు రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో రాష్ట్ర సర్వీస్ ఇనాంబు బాధితుల సంఘం ప్రతినిధులు ఎలవర్తి అచ్యుతురామయ్య గద్దె సుధీర్, కాకరపర్తి వెంకట రమేష్ కుక్కడపు ప్రసాద్, నూకల బాలకృష్ణ, కళ్యాణం మురళి, యలవర్తి శరత్, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్ బి వి సత్యనారాయణ, సెక్రటరీ శ్రీకాంత్, ఉపాధ్యక్షులు జీవరత్నం, సభ్యులు దానయ్య, భాగ్యరాజా, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ మాతృమూర్తి లక్ష్మి దశదినకర్మకు హాజరైన ఐ హెచ్ ఆర్ ఎం సి అధ్యక్షుడు ఆడెపు రాజమౌళి

ట్రైనెట్ న్యూస్ 09ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా రాయికల్ మున్సిపాల్ మునిసిపల్ చైర్మన్ మాతృమూర్తి లక్ష్మి ఇటీవల మరణించారు ఆమె దశదినకర్మకు హాజరైన ఇంటర్నేషనల్ ఉమేష్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు ఆడపు రాజమౌళి హాజరయ్యారు ఈ సందర్భంగా ఆడేపు రాజమౌళి మాట్లాడుతూ పుట్టిన ప్రతి వ్యక్తి మరణించడం అందరికీ తెలుసు దాని గురించి బాధపడవద్దని మున్సిపల్ చైర్మన్ కట్కామ్ రవీందర్ వారి అన్నయ్య ప్రకాష్ ఈ సందర్భంగా ఓదార్చారు ఈ కార్యక్రమంలో దాసరి శ్యామ్ సుందర్,శేఖర్ తదితరులు పాల్గొన్నారు



# "జనం భాషకు జై కొట్టిన కాళోజీ కలం" అని- రాయికల్ మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు



ట్రైనెట్ న్యూస్ 09ఆగస్ట్ 2026

ప్రజాకవిగా పేరొందిన కాళోజీ నారాయణరావు కలం జనం భాషకు జై కొట్టిందని జగిత్యాల జిల్లా రాయికల్ మండలం విద్యాధికారి శ్రీపతి రాఘవులు అన్నారు రాయికల్ పట్టణంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు యందు బుధవారం కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా తెలంగాణ భాషా దినోత్సవం జరిపారు

ఈ సందర్భంగా తెలుగు ఉపాధ్యాయులు చెరుకు మహేశ్వర శర్మ మాట్లాడుతూ,కాళోజి
సామాన్యుడి భాష, యాస ద్వారా సమస్యలపై కాళోజీ గళం విప్పారని, తెలంగాణ ప్రాంత మాండలికాన్ని యాసను ఉపయోగిస్తూ, బడి పలుకుల భాష కాదు పలుకుబడుల భాష లో పుస్తకాల రచన ఉండాలని కాళోజీ సూచించారని తెలిపారు.అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి..! అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి అంటూ అన్యాయాన్నెదిరించిన వాడే నాకారాధ్యుడు' అని సగర్వంగా ప్రకటించి.. ఉద్యమమే ఊపిరిగా జీవించిన కాళోజి నారాయణరావు ను స్ఫూర్తి గా తీసుకుని విద్యార్థులు జీవితంలో ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పి.రాజశేఖర్,ఎ.పద్మ, జి.తరంగణి,పి.రమేష్,యస్.శోభ, యం.రమ సి.ఆర్ పి. కె.రవీందర్ బి.శాంతయ్య విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# ఇటిక్యాలలో కాలోజీ జయంతి సందర్బంగా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేసి విద్యార్థులకు వర్క్ బుక్స్, బూట్లు పంపిణీ చేసిన- - సర్పంచ్ నీరటి శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డిలు

ట్రైనెట్ న్యూస్ 09ఆగస్ట్ 2026

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇటిక్యాలలో కాలోజీ నారాయణరావుజయంతి,తెలంగాణభాషాదినోత్సవం, సెప్టెంబర్ -5 న నిర్వహించాల్సిన సర్వేపల్లి రాధాకృష్ణన్‌జయంతిలనుపాఠశాలప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారుఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నీరటి శ్రీనివాస్, జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, ఉపసర్పంచ్ నాగిరెడ్డి సాయిరెడ్డి, వార్డు సభ్యులు నిగ భూమేశ్వర్ లు ప్రధానోపాధ్యాయులు సీమలదారి సదాశివ్, పాఠశాల నుండి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కు ఎంపికైన గాజెంగి రాజేశం, ఆర్యుపిపి జిల్లా అధ్యక్షులు పాఠశాల యస్.ఎ హిందీ వేల్పుల స్వామి యాదవ్, ఎద్దండి రమేష్, జీయావుద్దీన్, హన్మంతరావు, ముజాహిద్, స్వర్ణలత, శ్రీలత, నీరజ, నాగలక్ష్మి, యండియం వర్కర్స్ లస్మమ్మ, గంగాజల లను ఘనంగా శాలువాలతొ సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు. అలాగే పాఠశాల పక్షాన ప్రధానోపాధ్యాయులు పాఠశాల సిబ్బందిని ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా సన్మాంచి



అభినందనలు తెలిపారు. అనంతరం సర్పంచ్ నిరటి శ్రీనివాస్ ఆత్మ చైర్మన్ కటిపెల్లి గంగారెడ్డి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం పంపిణీ చేసిన ఉచిత వర్క్ బుక్స్, బూట్లను విద్యార్థులకు అందజేశారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని, ఏకాగ్రతతో చదివి ఉన్నత శిఖరాలు అదిరోహించాలని కోరారు. అనంతరం పిల్లలకు, అరటిపండ్లు, స్విట్స్ పంపిణీ చేసారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రజా





ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు

ఈ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన తెలకపల్లి విద్యార్థి కొనిగారి సంపత్ కుమార్ కు సన్మానం

ట్రైనెట్ న్యూస్ 09ఆగస్ట్ 2026

తెలకపల్లి మండల కేంద్రానికి చెందిన కొనిగారి సంపత్ కుమార్ నీట్ ఫలితాలలో ప్రతిభ కనబరిచి, నాగర్ కర్నూల్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్ కి సెలెక్ట్ అయ్యాడు.ఈ విషయం తెలుసుకున్న తెల్కపల్లి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అంకూరి రాజు, సంపత్ కుమార్ ఇంటికి వెళ్లి, తల్లిదండ్రులకు మరియు విద్యార్థికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘ అధ్యక్షులు అంకురి రాజు మాట్లాడుతూ పేదరికం తరిమికొట్టాలంటే చదువు ఒకటే మార్గం అని, చదువుతో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని తెలియజేశారు, తెలకపల్లి గ్రామం నుండి సంపత్ కుమార్ ఎంబిబిఎస్ సీటు సాధించడం ఎంతో



సంతోషంగా ఉందనీ తల్లిదండ్రులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు వివిధ నాయకులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ రామకృష్ణను సన్మానించిన ఎస్పీ



ట్రైనెట్ న్యూస్ 09ఆగస్ట్ 2026

ఈనెల 1 నుంచి 4వ తేదీ వరకు అమరావతిలో ఏపీ పోలీసు స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్-2026 ను పోలీసు ఉన్నతాధికారులు నిర్వహించారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో మారథాన్ 42 కి. మీ రన్ విభాగంలో పల్నాడు జిల్లా స్పెషల్ బ్రాంచ్ పోలీసు కానిస్టేబుల్ డి. రామకృష్ణ కాంస్య పతకం సాధించారు.

?ఈ నేపథ్యంలో ఆయనను జిల్లా అదనపు ఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి ఐపీఎస్ స్థానిక కార్యాలయంలో మంగళవారం ప్రత్యేకంగా అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. రామకృష్ణ స్పోర్ట్స్ మీట్ లో పాల్గొని కాంస్య పతకం సాధించి పోలీసు శాఖకు పేరు, ప్రఖ్యాతలు తీసుకురావడం అభినందనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంగళగిరి కొండ ప్రాంతంలో పునుగు పిల్లి సంచారం (వీడియో)

ట్రైనెట్ న్యూస్ 09ఆగస్ట్ 2026

AP: గుంటూరు జిల్లా మంగళగిరి కొండ పరిసరాల్లో పునుగు పిల్లి కనిపించింది. కొండపైకి వచ్చే భక్తులు, చుట్టుపక్కల నివాసితులు ఈ అరుదైన వన్యప్రాణిని చూడటానికి ఆసక్తి చూపుతున్నారు.

అటవీశాఖ అధికారులు తక్షణమే స్పందించి కొండ పరిసరాలను పరిశీలించాలని, ప్రజలకు అవసరమైన తగిన సూచనలు ఇవ్వాలని కోరుతున్నారు. క్రూర మృగం కాకపోయినప్పటికీ, పునుగు పిల్లికి ఇబ్బంది కలిగించకుండా దూరంగా ఉండాలని స్థానికులు హెచ్చరిస్తున్నారు. కొండ ప్రాంతంలో ఈ జీవి సంచరించడం పట్ల స్థానికంగా



చర్చనీయాంశమైంది

# గట్టిగా నిలబడాలి.. పోరాడాలి: జగన్



ట్రైనెట్ న్యూస్ 09ఆగస్ట్ 2026

AP: స్థానిక ఎన్నికలపై వైసీపీ శ్రేణులకు ఆ పార్టీ అధినేత వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పార్టీ శ్రేణులంతా సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

'వైసీపీ నేతలు, కార్యకర్తలు ఎక్కడా ఆత్మస్థైర్యం కోల్పోకుండా గట్టిగా నిలబడాలి.. ప్రజా సమస్యలపై పోరాడాలి. ప్రస్తుత ప్రభుత్వ పాలనలో ఎన్నికలు సాఫీగా, నిష్పక్షపాతంగా సాగే అవకాశం లేదు. ప్రజాస్వామ్యయుతంగా ఎవరు ప్రశ్నించినా, ప్రభుత్వాన్ని నిలదీసినా అక్రమ కేసులు బనాయించి, అర్ధరాత్రి అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేస్తూ జైలుకు పంపుతున్నారు' అని జగన్ మండిపడ్డారు.

ఎన్నికలు ఎప్పుడు, ఏ రూపంలో వచ్చినా ప్రజలకు అండగా వైసీపీ నిలబడుతుందని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికలు సాధారణమైనవి కాదని, ఇది పార్టీకి ఒక కురుక్షేత్ర సంగ్రామం లాంటిదని అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సైనికులా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# వచ్చే ఏడాది పాదయాత్ర 2.0: జగన్

ట్రైనెట్ న్యూస్ 09ఆగస్ట్ 2026

వచ్చే ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో పాదయాత్ర 2.0: వైయస్ జగన్ క్లారిటీ

**తాడేపల్లి:**పాదయాత్రపై వైయస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి స్పష్టతనిచ్చారు. వచ్చే ఏడాది సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో 'పాదయాత్ర 2.0' ఉంటుందని ఆయన ప్రకటించారు.

**పార్వూరు నేతలతో భేటీ:** బుధవారం తాడేపల్లిలోని వైయస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో పార్వూరు నియోజకవర్గ నేతలతో జగన్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు.

**కార్యకర్తల్లో జోష్:** ఈ భేటీ సందర్భంగా పార్టీ శ్రేణులతో మాట్లాడుతూ భవిష్యత్తు కార్యాచరణపై చర్చించడంతో



పాటు, పాదయాత్ర నిర్వహణపై కీలక ప్రకటన చేశారు.

రాజకీయ ప్రాధాన్యత: రాష్ట్రంలో రాబోయే రాజకీయ పరిణామాలు మరియు ప్రజా సమస్యలపై పోరు బాట పట్టేందుకు ఈ పాదయాత్ర దోహదపడుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

# మీ మార్ట్.. రేషన్ డీలర్లకు అదనపు ఆదాయం



ట్రైనెట్ న్యూస్ 09ఆగస్ట్ 2026

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి అవకాశాలను కోల్పోయి, తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న సుమారు 30 వేల చౌక ధరల (రేషన్) దుకాణాల డీలర్లకు ప్రస్తుత కూటమి ప్రభుత్వం గొప్ప ఊరటనిచ్చింది. డీలర్ల కుటుంబాలకు అదనపు ఆదాయ మార్గాలను సృష్టించి, వారిని ఆర్థికంగా పటిష్టపరచడమే లక్ష్యంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా 'మీ మార్ట్' ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది.

గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన మొబైల్ డిస్ట్రిబ్యూషన్ యూనిట్ (ఎండీయూ) వాహనాల వల్ల.. ఏళ్ల తరబడి రేషన్ దుకాణాలపై ఆధారపడి జీవిస్తున్న డీలర్ల జీవనోపాధి పూర్తిగా దెబ్బతిన్నది. ఉపాధి కోల్పోయి నిరాశానిస్పృహల్లో కూరుకుపోయిన డీలర్ల దీనస్థితిని దృష్టిలో ఉంచుకున్న కూటమి ప్రభుత్వం, ఆ వాహనాల విధానాన్ని తొలగించి సరికొత్త మార్పులకు బాటలు వేసింది. ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తూనే, డీలర్ల కుటుంబాల్లో వెలుగులు నింపే ఈ బృహత్తర ప్రాజెక్టును తొలి దశలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఎంపిక చేసిన వెయ్యి రేషన్ దుకాణాలను 'మీ మార్ట్'లుగా ఆధునీకరిస్తున్నారు. ఈ నిర్ణయం ద్వారా రేషన్ షాపులు కేవలం సరుకుల పంపిణీ కేంద్రాలుగా మాత్రమే కాకుండా, సంపూర్ణ స్టోర్లుగా రూపాంతరం చెంది డీలర్లకు నిలకడైన ఆదాయాన్ని అందిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ముందడుగుతో పేద ప్రజలతో పాటు రేషన్ డీలర్ల కుటుంబాల్లోనూ నూతన ఉత్సాహం వ్యక్తమవుతోంది

# ఆలూరులో అన్ని కుల సామజిక వర్గాలు కలిసి-మెలిసి వినాయక చవితి పండుగను శాంతియుతంగా, జరుపుకోవాలని డి ఎస్ పి.వెంకట రామయ్య

ట్రైనెట్ న్యూస్ 09ఆగస్ట్ 2026

ఆలూరు లో రాబోయే వినాయక చవితి పండుగ సందర్భంగా ఆలూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయనున్న వినాయక మండలి సభ్యులు, నిర్వాహకులతో బుధవారం డీఎస్పీ వెంకటరామయ్య పర్యవేక్షణలో సి ఐ రవి శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆలూరు పోలీస్ స్టేషన్ ఎస్ ఐ. మన్మధ విజయ్ శ్రీ శ్రీ వాసవి కళ్యాణమండపం లో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా డీఎస్పీ వెంకటరామయ్య మాట్లాడుతూ వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో, శాంతియుత వాతావరణంలో మరియు అందరి సహకారంతో నిర్వహించాలని సూచించారు.

వినాయక విగ్రహాల ఏర్పాటుకు సంబంధిత శాఖల నుండి అవసరమైన అనుమతులు ముందుగానే పొందాలని, మండపాలను ఏర్పాటు చేసే సమయంలో ప్రజలకు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.మండపాల వద్ద విద్యుత్ వైరింగ్ విషయంలో జాగ్రత్తలు పాటించాలని, అగ్ని ప్రమాదాలు జరగకుండా అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, సాధ్యమైన చోట సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.



అలాగే లౌడ్‌స్పీకర్లు, డీజేలు మరియు ఇతర శబ్ద పరికరాలు ఎలాంటి పర్మిషన్ లేదు . ఇతర మతాలు, వర్గాల మనోభావాలను కించపరిచే విధంగా ఎటువంటి పోస్టర్లు, బ్యానర్లు, పాటలు లేదా కార్యక్రమాలు నిర్వహించరాదని, సోషల్ మీడియాలో కూడా రెచ్చగొట్టే లేదా వివాదాస్పద పోస్టులు చేయరాదని హెచ్చరించారు.

వినాయక మండలి సభ్యులు, వాలంటీర్లు మండపాల వద్ద క్రమశిక్షణ పాటిస్తూ భక్తులు, మహిళలు, చిన్నారులు మరియు వృద్ధులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని సూచించారు. విరాళాల సేకరణలో ఎవరినీ బలవంతం చేయరాదని, మద్యం సేవించడం, జూదం, గొడవలు మరియు ఇతర అసాంఘిక కార్యకలాపాలకు మండపాలను వేదికగా మార్చరాదని స్పష్టం చేశారు.

విగ్రహ నిమజ్జనం సమయంలో కూడా పోలీస్ శాఖ సూచించిన మార్గాలు, సమయాలు మరియు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. ఊరేగింపుల సమయంలో ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా, వాహనాలపై అధిక సంఖ్యలో వ్యక్తులను ఎక్కించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

వినాయక చవితి పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా, భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి. ప్రజల భద్రత, శాంతిభద్రతలు మరియు ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖకు సహకరించాలి. ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి" అని డి.ఎస్.పి వెంకటరామయ్య తెలిపారు.

ఈ సమావేశంలో ఆలూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది, వివిధ గ్రామాల వినాయక మండలి సభ్యులు, నిర్వాహకులు పాల్గొన్నారు

# ఆలూరు ను కరువు నియోజకవర్గంగా ప్రకటించాలి. నిత్యావసర ధరలు తగ్గించాలి. సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్.

ట్రైనెట్ న్యూస్ 09ఆగస్ట్ 2026

సీపీఐ ఆధ్వర్యంలో నిరసన..వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. భూపేష్, సీపీఐ మండల కార్యదర్శి ఎస్.ఎస్. భాషా

సీపీఐ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కె. భూపేష్, సీపీఐ మండల కార్యదర్శి ఎస్.ఎస్. భాషా మాట్లాడుతూ, నిత్యావసర సరుకుల ధరలు రోజురోజుకూ పెరుగుతుండటంతో సామాన్యప్రజలుతీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. బియ్యం, పప్పులు, వంట నూనె, కూరగాయలు,గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలపై తీవ్ర భారం పడుతోందని తెలిపారు.





పెరుగుతున్న నిత్యావసరసరుకుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని వారు విమర్శించారు. వెంటనే ధరలను తగ్గించి సామాన్య ప్రజలకు ఉపశమనం కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే ఆలూరు మండలాన్ని వెంటనే కరువు మండలంగా ప్రకటించి, కరువు సహాయక చర్యలను తక్షణమే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. కరువు పరిస్థితులతో ఇబ్బందులు పడుతున్న రైతులు, వ్యవసాయ కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే సీపీఐ ఆధ్వర్యంలో మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు రామాంజనేయులు. సిపిఐ మండల సహా కార్యదర్శి చంద్రకాంత్ రెడ్డి.రైతు సంఘం అధ్యక్షుడు చాపల గోపాల్, ఆలూరు టౌన్ సెక్రెటరీ సిద్ధి లింగ. సిపిఐ సీనియర్ నాయకులు ఎర్రి స్వామి. వన్నూరు వలి, శ్రీనివాసులు, వడాల రామాంజి. కాకా రామాంజనేయులు. తదితరులు పాల్గొన్నారు

# పంచారామ క్షేత్రాలు ఎక్కడెక్కడ ఉన్నాయి? - అమరావతి అమరలింగేశ్వర స్వామి ప్రత్యేకత

ట్రైనెట్ న్యూస్ 09ఆగస్ట్ 2026

2026ఆంధ్రప్రదేశ్ లో మాత్రమే ఉన్న 5 శైవ క్షేత్రాలే పంచారామాలు. ఒకే శివలింగం 5 ముక్కలై 5 చోట్ల వెలసింది. వాటి పూర్తి వివరాలు ఇవే

**..మొత్తం 5 పంచారామ క్షేత్రాలు:**

**1. అమరారామం - అమరావతి (పల్నాడు జిల్లా)**

స్వామి: అమరలింగేశ్వర స్వామి, అమ్మవారు: బాల చాముండిక

ప్రతిష్ట: ఇంద్రుడు

విశేషం: 15 అడుగుల తెల్లని లింగం, కృష్ణా నది ఒడ్డున ఉన్న ఏకైక పంచారామం. లింగంపై ఇంద్రుడి గోటి గుర్తు ఉంటుంది

.2. **ద్రాక్షారామం - ద్రాక్షారామం (కోనసీమ జిల్లా, రామచంద్రాపురం దగ్గర)**

స్వామి: భీమేశ్వర స్వామి, అమ్మవారు: మాణిక్యాంబ (18 శక్తిపీఠాలలో ఒకటి)

ప్రతిష్ట: సూర్యుడు, రాముడు



విశేషం: 60 అడుగుల లింగం, సగం తెలుపు సగం నలుపు.

3. **సోమారామం - భీమవరం (పశ్చిమ గోదావరి జిల్లా, గునిపూడి)**

స్వామి: సోమేశ్వర స్వామి, అమ్మవారు: అన్నపూర్ణ

ప్రతిష్ట: చంద్రుడు

విశేషం: లింగం రంగు మారుతుంది - పౌర్ణమికి తెలుపు, అమావాస్యకు గోధుమ రంగు. ఎదురుగా చంద్రకుండం కోనేరు.

4. **క్షీరారామం - పాలకొల్లు (పశ్చిమ గోదావరి జిల్లా)**

స్వామి: క్షీర రామలింగేశ్వర స్వామి

ప్రతిష్ట: సీతారాములు

విశేషం: ఇక్కడ బాణం వేస్తే భూమి నుండి పాలు వచ్చాయని, అందుకే పాలకొల్లు, క్షీరారామం అని పేరు. 125 అడుగుల ఎత్తు, 9 గోపురాలు.

**5. కుమారారామం - సామర్లకోట (కాకినాడ జిల్లా)**

స్వామి: కుమార భీమేశ్వర స్వామి, అమ్మవారు: బాలా త్రిపుర సుందరి

ప్రతిష్ట: కుమారస్వామి

విశేషం: చాళుక్య రాజు భీముడు నిర్మించాడు.ఈ 5 క్షేత్రాలలో అమరావతి క్షేత్రం అత్యంత పురాతనమైనది, 11వ శతాబ్దం నాటిది.

# పల్నాటి పౌరుషానికి సాక్షి, సృష్టికి మూలం - కారంపూడి వీర్ల అంకమ్మ తల్లి దివ్య చరిత్ర మరియు పల్నాటి యుద్ధ పూర్వాపరాలు

ట్రైనెట్ న్యూస్ 09ఆగస్ట్ 2026

పల్నాడు జిల్లా కారంపూడి లో వెలసిన వీర్ల అంకమ్మ తల్లి చరిత్ర రాజుల చరిత్ర కంటే, రాజ్యాల చరిత్ర కంటే ఎంతో పురాతనమైనది. సృష్టి ఆరంభంలోనే మానవుల ధర్మాన్ని, అధర్మాన్ని పరీక్షించడానికి వెలసిన స్వయంభు శక్తి ఈ తల్లి అని స్థల పురాణం చెబుతోంది. ఎవరూ ప్రతిష్టించకుండా స్వయంగా వెలసింది కాబట్టే ఈ తల్లిని స్వయంభు అంటారు


**.అమ్మవారు మనుషులను ఎందుకు పరీక్షించింది?**

లోకంలో అధర్మం పెరిగి, కుల వివక్ష, అహంకారం పెరిగినప్పుడు ఆ ఆదిశక్తి మానవ రూపంలో వచ్చి పరీక్షిస్తుందని నమ్మకం. అందులో భాగంగానే పల్నాడు గడ్డపై బ్రహ్మనాయుడు ద్వారా సమసమాజ స్థాపన కోసం "చాపకూడు" అనే విప్లవాన్ని తీసుకువచ్చింది. అన్ని కులాల వారు ఒకే చాపపై కూర్చుని భోజనం చేయడం నాటి సమాజంలో పెద్ద సంచలనం. ఈ ధర్మాన్ని నాగమ్మ వర్గం వ్యతిరేకించడంతోనే అసలు సంఘర్షణ మొదలైందని పెద్దలు చెబుతారు.

**పల్నాటి యుద్ధం ఎందుకు జరిగింది? ఎన్ని సంవత్సరాలు జరిగింది?**

ఈ యుద్ధం ఒక్కరోజులో జరిగింది కాదు. దీని వెనుక 7 సంవత్సరాల కథ ఉంది.

**కారణం:** గురజాల రాజు నలగామరాజు, మాచర్ల రాజు మలిదేవరాజు అన్నదమ్ములు. గురజాల రాజ్య ప్రధాని నాయకురాలు నాగమ్మ (శైవం), మాచర్ల



ప్రధాని బ్రహ్మనాయుడు (వైష్ణవం) మధ్య ఆధిపత్య పోరు.

**మొదటి ఘట్టం - కోడిపందాలు:** నాగమ్మ కుట్రతో మలిదేవరాజు కోడిపందాల్లో ఓడిపోయి, 7 సంవత్సరాలు అడవుల్లో అజ్ఞాతవాసం చేయాల్సి వచ్చింది

**.రెండవ ఘట్టం - రాయబారం:** 7 ఏళ్ల తర్వాత రాజ్యం తిరిగి ఇవ్వమని బ్రహ్మనాయుడు తన సవతి తమ్ముడు అలరాజును రాయబారానికి పంపగా, నాగమ్మ వర్గం అతన్ని విషప్రయోగంతో చంపింది.

**మూడవ ఘట్టం - మహా యుద్ధం:** రాయబారం విఫలం కావడంతో క్రీ.శ. 1182 సంవత్సరంలో కారంపూడి నాగులేరు ఒడ్డున భీకర యుద్ధం జరిగింది. ఈ యుద్ధం ఒకే రోజులో ముగిసినా, దాని నష్టం మాత్రం తరతరాలకు మిగిలింది. బ్రహ్మనాయుడి కుమారుడు బాలచంద్రుడు, కన్నమదాసు, వీరబ్రహ్మనాయుడు లాంటి 66 మంది ప్రధాన వీరులు వీరమరణం పొందారు.





**యుద్ధాన్ని ఆపాలని అమ్మవారి ప్రయత్నం**

యుద్ధం జరగకూడదని అంకమ్మ తల్లి తన దివ్య శక్తులతో ప్రకృతి వైపరీత్యాలు సృష్టించి హెచ్చరించిందని, అయినా రాజుల అహంకారం ముందు యుద్ధం ఆగలేదని జానపద గాథ. అందుకే నేటికీ అమ్మవారు రణక్షేత్రం వైపు చూస్తూ కన్నీరు పెడుతుందని భక్తులు నమ్ముతారు.ప్రస్తుతం కారంపూడిలోని వీర్ల గుడిలో ఆ నాటి వీరుల ఆయుధాలు, శిలలను భద్రపరిచి ప్రతి ఏటా వీరారాధన ఉత్సవాలు నిర్వహిస్తున్నారు.

## జగ్గయ్యపేటలో డాలర్స్ కాలనీ వాసుల ఆందోళన..!

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేటలోని డాలర్స్ కాలనీ వాసులు రోడ్డుపై ధర్నాకు దిగారు. కొత్తగా నిర్మిస్తున్న రోడ్డు డివైడర్ తమ రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందంటూ ఆందోళన చేపట్టారు, డాలర్స్ కాలనీకి వెళ్లాలంటే చాలా దూరం వెళ్లి యూటర్న్ తీసుకుని రావాల్సి వస్తోందని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ కాలనీకి సమీపంలో డివైడర్ కటింగ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్ అండ్ బీ డీఈ పరశురాం సంఘటనా స్థలానికి వచ్చి తమ సమస్యకు స్పష్టమైన హామీ ఇచ్చే వరకు ఆందోళన విరమించబోమని భీష్మించుకుని కూర్చున్నారు. తమ సమస్యపై ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) హామీ ఇచ్చారని, దాని మేరకు డివైడర్ కటింగ్ ఇవ్వాల్సిందేనని కాలనీ వాసులు స్పష్టం చేశారు. ఈ విషయంలో ఆర్ అండ్ బీ డీఈ నిర్లక్ష్య వైఖరిని ఆందోళనకారులు తీవ్రంగా ఎండగట్టారు. రేపటిలోగా సమస్య పరిష్కరించకపోతే కుటుంబాలతో సహా రోడ్డెక్కుతామని హెచ్చరించారు.

## రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో కాళోజి నారాయణరావు జయంతి పురస్కరించుకొని ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:



జగిత్యాల జిల్లా రాయికల్ కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాళోజి నారాయణరావు జయంతిని పురస్కరించుకుని పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి, కొబ్బరికాయ కొట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కాళోజి నారాయణరావు తెలుగు భాషకు, తెలంగాణ యాసకు చేసిన సేవలను, ఆయన గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. అలాగే తెలుగు భాష యొక్క గొప్పతనం, తీయదనం, ప్రత్యేకత గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

అనంతరం విద్యార్థులు తెలంగాణలోని వివిధ ప్రాంతాల యాసలను ప్రతిబింబించేలా నాటక ప్రదర్శనలు నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. "తెలుగు భాష తీయదనం" అనే పాటకు విద్యార్థులు చేసిన ప్రత్యేక ప్రదర్శన విశేషంగా అలరించింది. మరికొందరు విద్యార్థులు తెలుగు భాష గొప్పతనం, కాళోజి సాహిత్య సేవల గురించి ప్రసంగాలు చేసి తమ ప్రతిభను చాటుకున్నారు.

ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో తెలుగు భాష పట్ల, తెలంగాణ సంస్కృతి మరియు యాస పట్ల అభిమానం పెంపొందించడమే కాకుండా, కాళోజి నారాయణరావు ఆశయాలను తెలుసుకునే అవకాశం కలిగింది.

ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి అండగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

ఆమనగల్ మున్సిపాలిటీ 8వ వార్డుకు చెందిన మద్దురి జంగమ్మ ఇంటి నిర్మాణానికి అవసరమైన సామగ్రిని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఉప్పల వెంకటేష్ సహకారంతో అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో 8వ వార్డు కౌన్సిలర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శ్రీ ఎనమల్ల రమేష్,సైదులు,అంజి,మహేష్,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## కొడుకులు పోషించడం లేదని వృద్ధురాలి ఫిర్యాదు... త్వరగా సమస్య పరిష్కరించాలి -డిప్యూటీ సి ఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశం

**సీనియర్ సిటిజన్స్ చట్టం ప్రకారం శనివారం హియరింగ్ నిర్వహిస్తాం - జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:



తనను కొడుకులు పోషించడం లేదని, తనకు న్యాయం చేయాలని జగిత్యాల జిల్లా మెట్పల్లి పట్టణంలోని ఆరపేటకు చెందిన వృద్ధురాలు చౌటపల్లి సత్తెమ్మ సోమవారం ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు ఈ ఫిర్యాదుపై సమాచారం అందుకున్న డిప్యూటీ ముఖ్యమంత్రి సమస్యను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్‌ను ఆదేశించారు.

డిప్యూటీ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు సత్తెమ్మ సమస్యను సీనియర్ సిటిజన్స్ చట్టం ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు.

రాబోయే శనివారం సంబంధిత కుటుంబ సభ్యులను పిలిపించి హియరింగ్ నిర్వహించి, వృద్ధురాలి సమస్యను చట్టపరంగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

చౌటపల్లి సత్తెమ్మ దంపతులకు ఇద్దరు కుమారులు మల్లేశ్, ఉశాలు, ఒక కుమార్తె ఉన్నారని, అందరికీ వివాహాలు కాగా కుమారులిద్దరూ వేర్వేరుగా నివసిస్తున్నారని తెలిపారు. సుమారు మూడేళ్ల క్రితం ఆమె భర్త మృతి చెందడంతో అప్పటి నుంచి సత్తెమ్మ ఒంటరిగా జీవిస్తున్నారని పేర్కొన్నారు.

భర్త జీవించి ఉన్న సమయంలో ఇద్దరు కుమారులకు మూడెకరాల చొప్పున భూమిని ఇచ్చారని, సత్తెమ్మ పేరిట 2.15 ఎకరాల భూమిని రిజిస్ట్రేషన్ చేశారని తెలిపారు. భర్త మరణానంతరం తన పేరిట ఉన్న భూమిని కుమారులిద్దరూ సమానంగా పంచుకున్నారని, ఆ సమయంలో రూ.2 లక్షలు డిపాజిట్ చేయడంతో పాటు ప్రతి నెలా నిత్యావసర సరుకులు అందిస్తామని హామీ ఇచ్చారని సత్తెమ్మ ఫిర్యాదులో పేర్కొన్నారు.

అయితే అనంతరం హామీ మేరకు పోషణ అందకపోవడంతో తన జీవనానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని, తనకు న్యాయం చేయాలని ప్రజావాణిలో అధికారులను కోరారు. వృద్ధురాలి ఫిర్యాదును సానుకూలంగా పరిశీలించి, సీనియర్ సిటిజన్స్ చట్టంలోని నిబంధనల ప్రకారం హియరింగ్ నిర్వహించి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## భైంసాలో వాసవి విద్యార్థుల ఘనత - జిల్లా స్థాయిలో సత్తా చాటి రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపిక



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

భైంసా పట్టణంలోని ప్రముఖ విద్యా సంస్థ అయిన వాసవి హై స్కూల్ ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడల్లో తమ ప్రతిభను మరోసారి చాటుకున్నారు. ఇటీవల నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో వాసవి హై స్కూల్.విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 03-09-2026 న జరిగిన ఈ పోటీల్లో జిల్లాలోని పలు పాఠశాలల నుండి విద్యార్థులు పాల్గొనగా, వాసవి హై స్కూల్ విద్యార్థులు తమ నైపుణ్యంతో విజేతలుగా నిలిచారు. ఈ నెల 11, 12, 13వ తేదీల్లో మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో జరగనున్న రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో వీరు నిర్మల్ జిల్లా తరపున ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ విషయాన్ని శ్రీనిడి కొత్త సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోశెట్టి, సెక్రటరీ అన్నపూర్ణ తెలిపారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ రాజేశ్వర్, ప్రిన్సిపాల్ హరిప్రసాద్, అకాడమిక్ ఇన్చార్జి సురేందర్ రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు భూమేష్, ఇతర ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా విజయం సాధించి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా కాళోజి నారాయణరావు జయంతి వేడుకలు -జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:



ప్రజాకవి, తెలంగాణ వైతాళికుడు కాళోజి నారాయణరావు జయంతి వేడుకలను జగిత్యాల జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ హాజరై కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూకాళోజి నారాయణరావు తన రచనల ద్వారా సామాన్య ప్రజల సమస్యలను, సామాజిక రుగ్మతలను, అన్యాయాలను ఎత్తిచూపుతూ ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చారని అన్నారు. ప్రజల పక్షాన నిలబడి తన కలం, గళం ద్వారా సామాజిక మార్పు కోసం కాళోజి చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.తెలంగాణ భాష, యాస, సంస్కృతి, సంప్రదాయాలపై కాళోజికి అపారమైన అభిమానం ఉండేదని తెలిపారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను తన రచనల్లో ప్రతిబింబిస్తూ, తెలంగాణ ఉద్యమానికి తన రచనలు మరియు పోరాటాల ద్వారా స్ఫూర్తిని అందించారని గుర్తు చేశారు.ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం, మానవతా విలువల పరిరక్షణ కోసం కాళోజి నారాయణరావు జీవితాంతం పోరాడారని అన్నారు. ఆయన రచనలు నేటికీ సమాజాన్ని ఆలోచింపజేస్తూ,ప్రజల్లోచైతన్యాన్ని కలిగిస్తున్నాయని పేర్కొన్నారు.కాళోజి ఆశయాలను, ఆయన చూపిన ప్రజాస్వామ్య స్ఫూర్తిని నేటి తరం ముందుకు తీసుకెళ్లాలని జిల్లా కలెక్టర్ అన్నారు. తెలంగాణ భాష, సాహిత్యం, సంస్కృతి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి.రాజ గౌడ్, జిల్లా అధికారులు, కలెక్టరేట్



సిబ్బంది తదితరులు పాల్గొని కాళోజి నారాయణరావుచిత్రపటానికి పుష్పాలతో ఘనంగా నివాళులర్పించారు.

## పేద కుటుంబం నుంచి అంతర్జాతీయ స్థాయికి.. జావెలిన్ త్రో లో ప్రతిభ చాటిన ప్రవీణ్‌కు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలి







ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

పేద కుటుంబానికి చెందిన యువ క్రీడాకారుడు ప్రవీణ్ కుమార్ జావెలిన్ త్రోలో ప్రతిభ కనబరుస్తూ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించడం అభినందనీయమని, అతని క్రీడా భవిష్యత్తుకు ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని అమర్ సేవా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శ్రీరామ్ సింగ్ కోరుతున్నారు. ప్రవీణ్ కుమార్ జావెలిన్ త్రోలో జాతీయ స్థాయిలో స్వర్ణ పతకం సాధించి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. అనంతరం యువ క్రీడల ఇండోనేపాల్ అంతర్జాతీయ సిరీస్2022లో భారతదేశం తరపున అండర్17 జావెలిన్ త్రో విభాగంలో పాల్గొని అంతర్జాతీయ స్థాయిలోనూ తన సత్తా చాటాడు. ప్రవీణ్‌లోని క్రీడా ప్రతిభను గుర్తించి, అతడిని అథ్లెటిక్స్ వైపు ప్రోత్సహించడంలో అతని మార్గదర్శకుడు జాన్సన్ దేవరాజ్ కీలక పాత్ర పోషించారు. శిక్షణకు ప్రోత్సహిస్తూ అథ్లెటిక్స్‌లో ముందుకు వెళ్లేలా ఆయన వెన్నుదన్నుగా నిలిచారు. అలాగే శ్రీరామ్ సింగ్ ప్రవీణ్ ప్రతిభను గుర్తించి, అతని మిత్రుడు ద్వారా అంతర్జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అవసరమైన ఆర్థిక సహకారం అందించి ప్రోత్సహించారు. అంతర్జాతీయంగా గోల్డ్ మెడల్ సాధించి దేశానికి గర్వకారణం గా నిలిచాడు.

ప్రవీణ్ వంటి పేద కుటుంబానికి చెందిన ప్రతిభావంతుడైన క్రీడాకారుడికి అండగా నిలిచి అంతర్జాతీయ వేదికపై తన ప్రతిభను చాటుకునే అవకాశం కల్పించడంలో ఆయన సహకారం ప్రశంసనీయం. అయితే ప్రవీణ్‌ది పేద కుటుంబం కావడంతో నిరంతర శిక్షణ, క్రీడా సామగ్రి, జావెలిన్, పోటీలకు ప్రయాణం, వసతి తదితర ఖర్చులను భరించడం కుటుంబానికి భారంగా మారుతోంది.ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంతటి ప్రతిభావంతుడైన క్రీడాకారుడి భవిష్యత్తు దెబ్బతినకుండా ప్రభుత్వం ప్రత్యేకంగా స్పందించాల్సిన అవసరం ఉంది. ప్రవీణ్‌కు ఉచితంగా మెరుగైన క్రీడా శిక్షణ, అవసరమైన క్రీడా సామగ్రి, పోటీలకు ప్రయాణ మరియు వసతి ఖర్చులు, విద్యా సహాయం, ఆర్థిక ప్రోత్సాహకం అందించాలని కోరుతున్నారు. పేద కుటుంబాల నుంచి వచ్చిన ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రభుత్వం గుర్తించి అండగా నిలిస్తే భవిష్యత్తులో వారు రాష్ట్రానికి, దేశానికి మరింత పేరు తీసుకురాగలరని పేర్కొన్నారు. జాన్సన్ దేవరాజ్, శ్రీరామ్ సింగ్ ఇప్పటికే ప్రవీణ్‌కు అండగా నిలిచిన నేపథ్యంలో, ప్రభుత్వం కూడా ముందుకు వచ్చి అతని క్రీడా ప్రస్థానానికి నిరంతర ఆర్థిక సహకారం అందించాలని క్రీడాభిమానులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## హామీలు అమలు చేయని కూటమి ప్రభుత్వం.. తాగునీటికి సైతం ప్రజల ఇబ్బందులు పడుతున్నారు: తన్నీరు నాగేశ్వరరావు





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

జగ్గయ్యపేట పట్టణంలోని 22వ వార్డు నాగమయ్య బజార్‌లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు ప్రజా పోరుబాట కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు పాల్గొన్నారు. వార్డులోని ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు

ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సూపర్ సిక్స్ పథకాలను అమలు చేయకుండా సాకులు చెబుతూ కాలయాపన చేస్తోందని విమర్శించారు. కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, అరాచకాలను ప్రజలకు వివరిస్తూ వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో ప్రజా పోరుబాట కొనసాగిస్తున్నామని తెలిపారు

22వ వార్డు నాగమయ్య బజార్‌లో తాగునీటి సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన తెలిపారు. బ్రాహ్మణ బజార్ నుంచి నాగమయ్య బజార్ వరకు సుమారు 130 మీటర్ల పైపులైన్ ఏర్పాటు చేస్తే ఈ ప్రాంత ప్రజల తాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కారమవుతుందని పేర్కొన్నారు. ఇంత చిన్న సమస్యను కూడా పరిష్కరించకుండా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమన్నారు

అదేవిధంగా వార్డులో ట్రాన్స్‌ఫార్మర్ కింద స్థాయిలో ఉండటం వల్ల ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని ట్రాన్స్‌ఫార్మర్‌ను తగిన ఎత్తులో ఏర్పాటు చేయడానికి విద్యుత్ అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన మున్సిపల్, విద్యుత్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ప్రజల కనీస అవసరాలైన తాగునీరు, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాల విషయంలో ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్యం చేయడం తగదన్నారు

ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని స్పష్టం చేశారు ప్రజా సమస్యలను పరిష్కరించకపోతే అధికారుల తీరుపై ప్రజలతో కలిసి మరింత బలమైన పోరాటాలు చేపడతామని హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు పటాన్ ఫిరోజ్ ఖాన్, జిల్లా కార్యదర్శి షేక్ జుబేర్ , మాజీ వార్డు కౌన్సిలర్ నీలం నరసింహారావు, చావా పిచ్చయ్య, వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్యకర్తలు వార్డు నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలుజిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న తెలంగాణ భాషా దినోత్సవం సందర్భంగా ప్రజాకవి కాళోజీ నారాయణరావు 112వ జయంతి వేడుకలను బుధవారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ హాజరై, కాళోజీ చిత్రపటానికి పూలమాలలు సమర్పించి, ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజాకవి కాళోజీ తెలంగాణ ఆత్మను, ప్రజల జీవనాన్ని, సామాజిక స్పృహను తన కవిత్వంలో ప్రతిబింబించిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. తెలుగు మాత్రమే కాకుండా ఉర్దూ, హిందీ, మరాఠీ, ఆంగ్లం, తదితర భాషల్లో కూడా కవితలు రచించిన బహుభాషా కోవిదుడిగా కాళోజీ నిలిచారని తెలిపారు.సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేసిన ప్రజా కవిగా కాళోజీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు కాళోజీ చేసిన కృషి అందరికీ ఆదర్శమని అన్నారు.

కాళోజీ సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం 1992లో పద్మ విభూషణ్ పురస్కారాన్ని ప్రదానం చేసిందని గుర్తు చేశారు. ఒకసారి ఎమ్మెల్యేగా సేవలందించిన కాళోజీ ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యత ఇచ్చారని చెప్పారు.

జీవితాంతం మానవతా విలువలను ఆచరించిన కాళోజీ, మరణానంతరం కూడా తన అవయవాలను దానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. కాళోజీ ఆశయాలు, మానవతా దృక్పథం, సామాజిక న్యాయం కోసం చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని పిలుపునిచ్చారు.



అదే విధంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.అనిల్ కుమార్, అధికారులు, కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులు సమర్పించారు.

ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, ఐడీఓసీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో వైభవంగా నిర్వహించాలి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

-ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి
-పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత.. మూడు షిఫ్టుల్లో సిబ్బంది నియామకం
-నిమజ్జనానికి ముందే అన్ని శాఖల అధికారులు జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించాలి
-సెప్టెంబర్ 23, 24 తేదీల్లో నిమజ్జనం.. ముందస్తు ప్రణాళికతో ఏర్పాట్లు
-పీస్ కమిటీ సమావేశంలో గణేష్ ఉత్సవాలు, నిమజ్జన ఏర్పాట్ల పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన కార్యక్రమాలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో, వైభవోపేతంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు.

మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం నేపథ్యంలో నిర్వహించిన పీస్ కమిటీ సమావేశంలో జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్తో కలిసి పాల్గొని ఏర్పాట్లపై సమీక్షించారు.

జిల్లాలోని జగిత్యాల, కోరుట్ల, మెట్పల్లి, ధర్మపురి, రాయికల్ మొత్తం ఐదు మున్సిపాలిటీల్లో చేపడుతున్న ఏర్పాట్లపై సంబంధిత మున్సిపల్ కమిషనర్లను, గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న ఏర్పాట్లపై జిల్లా పంచాయతీ అధికారిని ప్లాన్ ఆఫ్ యాక్షన్ అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ,ప్రతి సంవత్సరం జిల్లాలో పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకుంటున్నామని, అదే మంచి సంప్రదాయాన్ని ఈ ఏడాది కూడా కొనసాగించాలని అన్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనాన్ని జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణంలో వైభవోపేతంగా నిర్వహించాలని తెలిపారు.

వినాయక చవితి నుంచి నిమజ్జనం వరకు ఉత్సవాలు ఘనంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముందస్తు ప్రణాళిక రూపొందించుకొని అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆదేశించారు.

ట్రాఫిక్ నియంత్రణ, గణేష్ మండపాలకు విద్యుత్ సరఫరా, నిమజ్జన పాయింట్ల వద్ద ఏర్పాట్లు తదితర అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు.

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటించాలని కలెక్టర్ కోరారు.

ఉత్సవ కమిటీ సభ్యులు పోలీస్, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్య, అగ్నిమాపక తదితర శాఖల అధికారులతో పూర్తి స్థాయిలో సహకరించాలని అన్నారు.

**పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత**

గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్థానిక సంస్థలు పారిశుధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నిమజ్జన పాయింట్ల వద్ద మూడు షిఫ్టుల్లో పారిశుధ్య సిబ్బందిని నియమించి నిరంతరం పరిశుభ్రత ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఉత్సవ కమిటీ సభ్యులు కూడా పరిశుభ్రత విషయంలో పూర్తి సహకారం అందించాలని కోరారు.

**నిమజ్జన పాయింట్ల వద్ద పకడ్బందీ ఏర్పాట్లు**

జిల్లాలోని అన్ని నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు బ్యారికేడ్లు, క్రేన్లు, విద్యుత్ సరఫరా, తాగునీరు, లైటింగ్ తదితర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రతి నిమజ్జన పాయింట్ వద్ద మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి 108 వాహనం, పాము కాటు నివారణ మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.

నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన చోట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం మానిటరింగ్ చేయాలని అన్నారు.

నిమజ్జన పాయింట్ల వద్ద క్రేన్లకు అదనపు డ్రైవర్లను, క్రేన్ మరమ్మతులు చేసే మెకానిక్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. నిమజ్జనం రోజున ఉదయం 6 గంటలకే క్రేన్లు సిద్ధంగా ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలి**

నిమజ్జన పాయింట్ల వద్ద అవసరమైన మేరకు గజ ఈతగాళ్లను షిఫ్టుల వారీగా నియమించాలని కలెక్టర్ ఆదేశించారు. స్విమ్మర్లతో ముందుగానే చర్చించి వారికి షిఫ్ట్ వివరాలు తెలియజేయాలని సూచించారు.

**విద్యుత్ ప్రమాదాలు జరగకుండా చర్యలు**

గణపతి విగ్రహాల తరలింపు సమయంలో ఎక్కడా విద్యుత్ షాక్కు గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అన్నారు. గణేష్ మండపాల వద్ద షార్ట్ సర్క్యూట్కు అవకాశం లేకుండా విద్యుత్ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని సూచించారు.

ప్రతి గణేష్ మండపానికి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం ఉచిత విద్యుత్ కనెక్షన్ అందిస్తుందని, మండపాలకు విద్యుత్ కనెక్షన్ను లైన్మెన్ ద్వారా ఏర్పాటు చేస్తారని తెలిపారు. ప్రజలు అనవసరంగా స్వయంగా విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేసుకుని ప్రమాదాలకు గురికావద్దని కలెక్టర్ కోరారు.

**మద్యం విక్రయాలపై కఠిన చర్యలు**

నిమజ్జనం సందర్భంగా జిల్లాలో మద్యం విక్రయాలకు అవకాశం లేకుండా చర్యలు చేపట్టాలని, మద్య నిషేధాన్ని కట్టుదిట్టంగా అమలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. గణేష్ మండపాల సమీపంలో ఎక్కడైనా బెల్ట్ షాపులు ఉంటే మద్యం విక్రయాలను నియంత్రించాలని సూచించారు.

**రూట్ మ్యాప్ ముందుగానే సిద్ధం చేయాలి**

గణేష్ విగ్రహాల నిమజ్జనానికి అవసరమైన రూట్ మ్యాప్ను ముందుగానే సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. నిమజ్జన రూట్లలో అవసరమైన రోడ్డు మరమ్మతు పనులను వెంటనే పూర్తి చేయాలని, నిమజ్జన పాయింట్లకు అప్రోచ్ రోడ్లు సక్రమంగా ఉండేలా చూడాలని ఆదేశించారు.

విగ్రహాల తరలింపుకు అడ్డుగా వచ్చే చెట్ల కొమ్మలను తొలగించాలని, ఇంటర్నెట్, టీవీ కేబుళ్లు ఇబ్బంది కలిగించకుండా ముందుగానే సరిచేయాలని అన్నారు. జిల్లాలో ఎత్తైన విగ్రహాల తరలింపును ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు.

ప్రతి వినాయక విగ్రహ మండపం తప్పనిసరిగా రిజిస్టర్ కావాలని, ప్రతి మండపం వద్ద చేపట్టే ఏర్పాట్ల వివరాలను అధికారులు ముందుగానే తెలుసుకోవాలని అన్నారు. వివాదాస్పద ప్రాంతాల్లో విగ్రహాలను ఏర్పాటు చేయకుండా ఉత్సవ కమిటీ సభ్యులు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

ప్రతి వినాయక మండపం వద్ద పోలీస్, ఫైర్, విద్యుత్, హెల్త్ తదితర అత్యవసర సేవల కాంటాక్ట్ వివరాలతో కూడిన చిన్న పోస్టర్ను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.

ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, జిల్లాలో సెప్టెంబర్ 23, 24 తేదీల్లో ప్రధానంగా గణేష్ నిమజ్జన కార్యక్రమాలు జరుగనున్న నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు ముందుగానే జాయింట్ ఇన్స్పెక్షన్ నిర్వహించి అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

నిమజ్జనం రోజున ఊరేగింపు కార్యక్రమం, చివరి పూజా కార్యక్రమాలను సూర్యాస్తమయం కంటే ముందే సాయంత్రం ప్రారంభించేలా ఉత్సవ కమిటీ సభ్యులు ప్రణాళిక చేసుకోవాలని కోరారు. విగ్రహాల తరలింపు వాహనాలను ముందుగానే బుక్ చేసుకోవడంతో పాటు, విగ్రహం తరలించే రూట్ మ్యాప్ను ముందుగానే ఫైనల్ చేసుకోవాలని సూచించారు.

మున్సిపల్ అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు, పోలీస్ అధికారులు సమన్వయంతో నిమజ్జన రూట్ మ్యాప్ను ఖరారు చేయాలని అన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు వివాదాస్పద ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

వినాయక మండపాల సమీపంలో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపులు ఉంటే మద్యం విక్రయాలను నియంత్రించాలని, బెల్ట్ షాపుల సమాచారాన్ని ఎక్సైజ్ శాఖ అధికారులు తక్షణమే పోలీసులకు అందించాలని ఆదేశించారు.

నిమజ్జన పాయింట్ల వద్ద సమృద్ధిగా తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని, ఆర్టీసీ నుంచి అవసరమైన డ్రైవర్లు, మెకానిక్లను అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనం నిర్వహించేందుకు పోలీస్ శాఖ నుంచి సంపూర్ణ సహకారం అందిస్తామని ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు పోలీసులకు సహకరించి ఉత్సవాలను శాంతియుతంగా విజయవంతం చేయాలని కోరారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్. లత, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు బి. రాజ్ గౌడ్, అదనపు ఎస్పీ చేతన్ నితిన్, ఆర్డీవోలు, డిఎస్పి లు, జిల్లా అధికారులు, పుర ప్రముఖులు, పీస్ కమిటీ సభ్యులు, గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు బుధవారం కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. ఈ జయంతి వేడుకలలో జిల్లా స్థానిక సంస్థల ఈ కార్యక్రమంలో భాగంగా కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సాధారణ ప్రజానీకానికి అర్థమయ్యేలా తెలంగాణ యాసలో ఎన్నో కవితలు రచించి, ప్రజలను చైతన్యపరిచిన గొప్ప వ్యక్తి కాళోజీ అని కొనియాడారు. కాళోజీ సేవలకు కేంద్ర ప్రభుత్వం 1992 లో పద్మ విభూషణ్ అవార్డు ఇచ్చి సత్కరించిందని చెప్పారు. ఆయన పుట్టిన రోజును తెలంగాణ భాష దినోత్సవంగా జరుపుకుంటున్నామని



తెలిపారు. కాళోజీ లాంటి గొప్ప వ్యక్తుల జయంతులను ఈ విధంగా అధికారికంగా నిర్వహించుకోవడం ఎంతో గర్వించదగ్గ విషయమని అన్నారు. ఇటువంటి మహనీయుల జయంతి ఉత్సవాల అధికారికంగా నిర్వహించడం ద్వారా భావితరాల వారికి వారి గొప్పతనాన్ని తెలియజెప్పిన



వారిమవుతామని తెలిపారు. ఈ జయంతి వేడుకల్లో డిఆర్ఓ రాథోడ్ రమేష్, బిసి, ఎస్సీ సంక్షేమ అధికారులు శ్రీనివాస్, దయానంద్, హార్టికల్చర్ అధికారి రమణ, ఎల్డిఎం రామ్ గోపాల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మరణించిన కుటుంబానికి ఆర్థిక చేయూత.

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశానుసారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందించిన తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పత్తేపురం గ్రామానికి చెందిన చలగోల్ల నరసయ్య ఇటీవల మృతి చందగా విషయం తెలుసుకున్న తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మడిపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి జక్కా మహబూబ్ రెడ్డి మరియు జక్కా ఇంద్రసేనా రెడ్డి వారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి బాధితుని కుటుంబానికి ఆర్థిక సహాయం 3000 వేలు నగదు మరియు 25 కేజీల బియ్యాన్ని అందించారు.అనంతరంపాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మరియు టిపిసిసి ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి సహకారంతో అన్ని విధాలుగా ఆదుకుంటామని



భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ సర్పంచ్ ఇట్టే మాధవరెడ్డి, ఉపసర్పంచ్ కొండ సతీష్, జమ్ముల యాకన్న, ఠాకూర్ రామ్ సింగ్, నల్లమాస సమ్మయ్య, ఇట్టే మహేందర్ రెడ్డి, వెన్నం సోమిరెడ్డి, దేశ బోయిన వెంకన్న, జమ్ముల కొమురయ్య, మహంకాళి సంపత్, యర్రం రాజు యాదవ్, కసర బోయిన రాజకుమార్, గువ్వ లక్ష్మయ్య, గతి బర్ల వెంకట మల్లు, చల్ల గొల్ల యాకన్న, బెల్లం వెంకట మల్లు, కురువ శీను ,నల్లమస రామ్మూర్తి, వేల్పుల వెంకన్న వేల్పుల హరీష్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గ్రామ ప్రజలు మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ జాతిపిత కె.సి.ఆర్ పై అనుచిత వాఖ్యలు చేసిన కాంగ్రెస్ శాసనసభ్యుడు వీర్లపెల్లి శంకరయ్య పై చర్యలు తీసుకోవాలని -రాయికల్ పోలిస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన బి.ఆర్.యస్ నాయకులు





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

బిఆర్ఎస్ పార్టీ గౌరవ అధ్యక్షులు ఉద్యమ నేత తెలంగాణ సాధకుడు తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్ )పై అనుచితమైన నేరపూరిత వ్యాఖ్యలు చేసిన షాద్ నగర్ శాసనసభ్యులు కె. శంకరయ్య పై భారత శిక్షస్మృతి నిబంధన మేరకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జగిత్యాల జిల్లా రాయికల్ మండల మరియు పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక రాయికల్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాడం జరిగింది

ఈ కార్యక్రమంలో మండల మరియు పట్టణ బి. ఆర్.యస్ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలగేటి అనిల్ కుమార్ మండల & పట్టణ కో. ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డికౌన్సిలర్ భూక్య రాకేష్ నాయక్ , సర్పంచ్ లు స్వామిరెడ్డి, గుమ్మడి సంతోష్ , ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి,నాయకులు గోపి రాజారెడ్డి, కొయ్యాడి మహిపాల్ రెడ్డి, కన్నక మహేందర్, సోహైల్,రమపతిరావు, జకిలేటి హరీష్ రావు, చింత పెల్లి గంగారెడ్డి, ఆదిరెడ్డి, ఎద్దండి దివాకర్ రెడ్డి,ఎనుగంటి రవి, కడతల లక్ష్మీ నారాయణ,నందు నాయక్, చిలుముల గంగాధర్, వాసాల రాంప్రసాద్,ఎనుగంటి రాములు, అలుపట్ల లక్ష్మణ్, రాజేంధర్ రెడ్డి , వంశీ, రాజశేఖర్ రావు, తిరుపతిరెడ్డి, బూస గంగమల్లయ్య, సత్యం గౌడ్, అంజిరెడ్డి , సత్యనారాయణ, శ్రీను నాయక్, భూక్య లక్ష్మీ, సందెల విక్రమ్,మహేష్,వినోద్, బానావత్ వెంకటేష్, తేజ, నవీన్,

## జిల్లా ఉపాధి కార్యాలయంలో ఉద్యోగ మేళా

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

మహబూబాబాద్ జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో డెలివరీ కంపెనీలో పనిచేయుటకు అర్హత కలిగిన పురుష అభ్యర్థులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు తేదీ: 11.09.2026 న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి అధికారి టి. రజిత నేడు ఒక ప్రకటనలో తెలిపారు.

కంపెనీలో ఉన్న 25 ఖాళీలకు గాను అభ్యర్థులు 18 – 35 సంవత్సరాలు కలిగి ఎస్.ఎస్.సి (రాజ) పూర్తి చేసి బైక్ మరియు డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండవలెనని అన్నారు.అర్హత, ఆసక్తి కలిగిన పురుష అభ్యర్థులు తేది.11.09.2026 న ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు తమ విద్యార్హతల సర్టిఫికెట్లు మరియు రెజ్యూమ్తో జిల్లా ఎంప్లాయ్ మెంట్ కార్యాలయం, రూమ్ నెంబర్ 25, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (నూతన కలెక్టరేట్), కురవి రోడ్, మహబూబాబాద్ నందు నేరుగా హాజరుకావలెనని అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## పొలాస శ్రావణమాస మాస శివరాత్రి ప్రత్యేక పూజల్లో అడువాల జ్యోతి లక్ష్మణ్





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

జగిత్యాల జిల్లా పొలాస గ్రామంలో శ్రావణమాస మాస శివరాత్రి సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ ఆలయానికి చేరుకుని శివాలయాన్ని దర్శించుకుని భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నపూజా కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

ఈ సందర్భంగా అడువాల జ్యోతి లక్ష్మణ్ మాట్లాడుతూ, శ్రావణమాసంలో శివారాధనకు ఎంతో విశిష్టమైన ప్రాధాన్యత ఉందన్నారు. మాస శివరాత్రి సందర్భంగా మహాశివుడిని భక్తిశ్రద్ధలతో ఆరాధించడం వల్ల ఆధ్యాత్మిక ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ పరమేశ్వరుడిని ప్రార్థించినట్లు అడువాల జ్యోతి లక్ష్మణ్ తెలిపారు.ఆలయాల్లో నిర్వహించే పూజా కార్యక్రమాలు భక్తుల్లో ఆధ్యాత్మిక భావనను పెంపొందించడంతో పాటు సమాజంలో ఐక్యత, భక్తి భావాలను మరింత బలోపేతం చేస్తాయని అడువాల జ్యోతి లక్ష్మణ్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, కొత్త మోహన్, ఆలయ నిర్వాహకులు, గ్రామ పెద్దలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉద్యాన మరియు పట్టుపరిశ్రమ శాఖ, మల్బరీ సాగుతూ ఎకరానికి రెండు లక్షల ఆదాయం(నా పట్టు నా అభిమానం 2.0)నూతన రైతులకు మల్బరీ సాగు లాభదాయకం





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

కేసముద్రం మండలం కోరుకొండపల్లి కేంద్ర సిల్క్ బోర్డు 75 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంలో మల్బరీ సాగు విస్తీర్ణం ను పెంచే క్రమంలో నా పట్టు నా అభిమానం 2.0 ఈ కార్యక్రమానికి కేంద్ర సిల్క్ బోర్డు కర్ణాటక రాష్ట్రానికి చెందిన మైసూర్ శాస్త్రవేత్త జె. శ్రీకాంత్ నాయక్, సహాయ పట్టు పరిశ్రమ అధికారి కె సురేష్ మల్బరీ సాగు మరియు పట్టు పురుగుల పెంపకము గురించి రైతులకు పలు సాంకేతిక సలహాలు ఇస్తూ పలు సందేహాలు నివృత్తి చేశారు.

ఈ కార్యక్రమంలో రైతాంగం పంట మార్పిడి ద్వారా మార్కెట్ డిమాండ్ ఉన్న మల్బరీ సాగు చేపట్టి ఎకరానికి 2 లక్షల ఆదాయం పొందాలని తెలిపారు. ఈ పంట ఆదాయం సాఫ్ట్వేర్ ఇంజనీర్ జీతం తో సమానం అని తెలిపారు. క్లస్టర్ స్థాయిలో సామూహికంగా మల్బరీ సాగు చేపట్టాలని దీనికి కోతులు, దొంగల బెడద లేదని, ఒక సంవత్సరం లో 5 నుండి 6 పంటలు తీసుకోవచ్చని ఎక్కువ స్థాయిలో ఎరువులు అవసరం లేదని, పురుగు మందులు అసలు అవసరం లేదని తెలుపుతు ఈ సాగు వైపు మొగ్గుచూపాలని తెలిపారు.

వరి, మొక్కజొన్న, ప్రత్తి, మిరప సాగు విస్తీర్ణం తగ్గించి ఈ మల్బరీ పంటని సాగు చేసి ఆర్థికంగా ఎదగాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డిపాలెంలో చెక్క రాములు దశదిన కర్మల్లో పాల్గొన్న నేతలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం రెడ్డిపాలెం గ్రామానికి చెందిన చెక్క రాములు గారి దశదిన కర్మలు బుధవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి టీడీపీ ఐటీసీ రాష్ట్ర నాయకులు పోటు రంగారావు, మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు సిద్దెల తిరుమలరావు, నాయకులు కోండ్రు నరేందర్, వెంకటేశ్వర్లు హాజరై చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ రాములు గారి మరణం బాధాకరమని, వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక
గురువారం ,సెప్టెంబర్,10, 2026
www.trinetnews.com

## వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో దడవాయిల పాత్ర కీలకం - ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

వ్యవసాయ మార్కెటింగ్ శాఖలో దడవాయిల పాత్ర ఎంతో కీలకమైందని ఐఎన్టీయూసీ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ జి. సంజీవరెడ్డి అన్నారు.

మంగళవారం రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ దడవాయిల యూనియన్ ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనీస వేతనాలు చెల్లించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల బోర్డు చైర్మన్ బి. జనక్ ప్రసాద్, ఐఎన్టీయూసీ ఉపాధ్యక్షుడు రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి వై. నాగన్న గౌడ్, వి. భాస్కర్ రెడ్డి, కార్యదర్శి ఎన్. సంజీవరెడ్డి, వ్యవసాయ మార్కెటింగ్ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రవికుమార్, భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, యూనియన్ అధ్యక్షుడు ఎస్. సురేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎన్. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడు చీర్ల భాస్కర్ కు సన్మానం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

తెలకపల్లి మండల కేంద్రానికి చెందిన చీర్ల భాస్కర్ ఇంగ్లీష్ ఉపాధ్యాయుడు ఉత్తమ ఉపాధ్యాయుడుగా ఎంపికయ్యారు.. ఈ విషయం తెలుసుకున్న తెలకపల్లి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు అంకురి రాజు భాస్కర్ ఉపాధ్యాయునీ ఇంటికి వెళ్లిసన్మానం చేశారు.ఈ సందర్భంగా చీర్ల భాస్కర్ మాట్లాడుతూ పూలే అంబేద్కర్ గారి ఆశయాలకు అనుగుణంగా, ప్రతి ఒక్కరూ జ్ఞానాన్ని పెంపొందించాలని, చదువు ద్వారా పేదరికం ని తొలగించవచ్చు అన్నారు. విద్యార్థులలో ప్రభుత్వ పాఠశాలల్లో చదివించేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈసన్మానం చేసిన అంబేద్కర్



సంఘం నాయకులకి ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఘన నివాళులు సమర్పించిన జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

తెలంగాణ ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రజా ఉద్యమాల గొంతుక కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా నిర్మల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... కాళోజీ నారాయణరావు తెలంగాణ ప్రజల సమస్యలను తన రచనలు, కవిత్వం ద్వారా సమాజానికి తెలియజేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో, సామాజిక విలువలను పెంపొందించడంలో ఆయన సాహిత్యం ఎంతో కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు.కాళోజీ గారి "నా గొడవ" వంటి రచనలు ప్రజల ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేసి, అన్యాయాన్ని ప్రశ్నించే ధైర్యాన్ని కల్పించాయని అన్నారు. ఆయన ఆశయాలు, ప్రజాస్వామ్య విలువలు, సామాజిక బాధ్యత వంటి స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ కొనసాగించాలని ఎస్పీ సూచించారు.కాళోజీ నారాయణరావు ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పోలీసు అధికారులు, సిబ్బంది కృషి చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ ఓ యూనస్ అలీ, ఎస్బి సీఐ మల్లేష్, ఆర్ ఐ లు రామ్ నిరంజన్, శేఖర్, శ్రీపాల్, ఆర్ ఎస్ ఐ లు మరియు డీపీఓ సిబ్బంది పాల్గొన్నారు

## నెల 12న జరిగే టీఎంజేఎఫ్ మహాసభల కరపత్రం విడుదల చేసిన : ఎస్ ఐ పుట్ట మహేష్





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

ఈనెల 12న హైదరాబాదులోని కోటి బి సి సి ఈ భవన్ లో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం (టీఎంజేఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించనున్న 3వ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ రూపొందించిన కరపత్రాలను ఉప్పునుంతల మండల కేంద్రంలో బుధవారం ఉప్పునుంతల ఎస్ ఐ పుట్ట మహేష్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా టీఎంజేఎఫ్ నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం భద్రతతో పాటు సామాజిక సమస్యలపై మహాసభల్లో చర్చించనున్నట్లు తెలిపారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి టీఎంజేఎఫ్ నిరంతరం కృషి చేస్తోందన్నారు. అచ్చంపేట ప్రాంతం నుంచి మాదిగ జర్నలిస్టులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప్పునుంతల సర్పంచ్ చింతల శ్రీనివాసులు టీఎంజేఎఫ్ నాయకులు, చందు టీన్యూస్ రాము ప్రజాదర్బార్ విజయ్‌కుమార్ జనం సాక్షి ప్రజాదర్బార్ జైపాల్ ప్రజా దర్బార్ రామకృష్ణ నీలగిరి ఎక్స్ ప్రెస్ సత్యవార్త మెట్రో జంగయ్య రేనయ్య సుందర్ వి 9 జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేటలో ఎమ్మెల్సీ తాడ్వాయి రమాదేవికి ఆత్మీయ సన్మానం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

అనంతపురం ఎమ్మెల్సీ తాడ్వాయి రమాదేవి వెంకటనారాయణ దంపతులకు జగ్గయ్యపేటలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు.రాష్ట్ర తెలుగుదేశం కార్యదర్శి ఆచంట సునీత నివాసానికి రమాదేవి బుధవారం విచ్చేసారు. ఆచంట సునీత సతీష్ దంపతులు, నియోజకవర్గ టిడిపి సమన్వయ కమిటీ సభ్యుడు శ్రీరాం చినబాబు, రాష్ట్ర సంచార జాతుల విముక్తి కన్వీనర్ తాళ్లూరి వెంకటేశ్వర్లు, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు నాయిని రజని, మాజీ కౌన్సిలర్ తాళ్లూరి సోమయ్య, కాకులపాటి కృష్ణ మోహన్, బండారు రవికుమార్ తెలుగు మహిళా ప్రతినిధులు తదితరులు ఆమెకు స్వాగతం పలికారు. ఆ జంట దంపతులు ఆమెకు దుస్సాలువా, నూతన వస్త్రాలతో సత్కరించారు.తెలుగుదేశం పార్టీ తొలిసారిగా సామాజిక వర్గానికి చెందిన రమాదేవికి ఎమ్మెల్సీగా అవకాశం ఇచ్చినందుకు హర్షం వ్యక్తం చేశారు.





## ఈవీఎం గోదాం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా.







ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

కలెక్టరేట్ సమీపంలో గల ఈవీఎం గోదాం కేంద్రాన్ని సాధారణ తనిఖీల్లో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అన్ని రిజిస్టర్లను పరిశీలించారు. చేశారు. సీసీ కెమెరాల పనితీరు చూశారు. అగ్నిమాపక వ్యవస్థ పనితీరు తనిఖీ చేశారు. పోలీసు సిబ్బంది నిరంతరం సీసీ కెమెరాలు పర్యవేక్షణతో మెరుగైన భద్రతను నిర్వహించాలని తెలిపారు. పటిష్ట అగ్నిమాపక వ్యవస్థ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

ఈ తనిఖీలో జిల్లా అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రాజు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు గంద్రత్ రమేష్, సిరికొండ రమేష్, మజార్, ముజాహిద్ శ్రావణ్, అజార్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రాంపూర్ గ్రామంలో విజయవంతంగా ముగిసిన గ్రామసభ

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

రాంపూర్ గ్రామంలో బుధవారం గ్రామ సర్పంచ్ మరియు కార్యదర్శి ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ పై,ఉపాధి హామీపై గ్రామసభ నిర్వహించడం జరిగింది. ఇట్టి గ్రామ సభకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్వో రమేష్ మరియు ఎమ్మార్వో ఆఫీస్ బృందం,ఎంపిడిఓ ఆఫీస్ బృందం విచ్చేయడం జరిగింది.గ్రామంలో ఉన్న ప్రజలందరూ అర్హత కలిగిన వారి ఓటు పదిలంగా ఉండేటట్టు బిఎల్ఓ లు, గ్రామ పెద్దలందరూ సహకరించి గ్రామంలో ఉన్న వారి ఓట్లు తొలగిపోకుండా చూడాలని తెలియజేయడం జరిగింది.అదేవిధంగా అన్ని గ్రామాలలో పోలిస్తే రాంపూర్ గ్రామంలో మంచి రిజల్ట్ ఉంది అని గ్రామ సర్పంచి గారిని మరియు బిఎల్ఓ లను అభినందించడం జరిగింది. మరియు గ్రామంలోని అంగన్వాడి,ప్రైమరీ స్కూల్ లో ఉన్న భవనం శిథిలావస్థకు చేరుకున్నది అని తెలుసుకొని అక్కడికి వెళ్లి పరిశీలించి ఆ బిల్డింగ్ ని త్వరగా డిస్మెంటల్ చేసి విద్యార్థులకు ఎలాంటి హానికరమైన విషపురుగులు



మరియు ఇతర సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని విద్యా వ్యవస్థ అధికారులను ఆదేశించడం జరిగింది. అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులు ఎమ్మార్వో రమేష్,గ్రామ సర్పంచ్ మరియు పాలకవర్గం చేతులమీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాంపూర్ గ్రామ సర్పంచ్ వట్టెల నిర్మల-శ్రీశైలం యాదవ్,ఎమ్మార్వో రమేష్,ఉప సర్పంచ్ సప్పిడి ఆంజనేయులు,సెక్రెటరీ రవీందర్,ఆర్ఐ శ్రీకాంత్



సార్,జిపిఓ శ్రీశైలం,మరియు ఎమ్మార్వో ఆఫీస్ సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్ నరసింహ,ఎంపిడిఓ ఆఫీస్ బృందం,వార్డుసభ్యులుసునీత-కృష్ణయ్య,లాలమ్మ-జంగయ్య,తిక్కల జంగయ్య,కాకి రాము,పెరుమళ్ళ నరేష్,మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు,మాజీ ఉపసర్పంచ్లు,మాజీ వార్డు సభ్యులు,అంగన్వాడి టీచర్ లక్ష్మీదేవి,ఎఎన్ఎమ్ రేవతి,ఆశావర్కర్ జంగమ్మ,గ్రామ యువకులు,గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలో బుధవారం రోజు ఉదయం ఏడు గంటలకు కాళోజీ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి వాకర్ అసోసియేషన్ అధ్యక్షులు నామిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షత వహించగా..... ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ డి ఎస్పీ యన్. తిరుపతి రావు హాజరై మాట్లాడుతూ. కాళోజీ నారాయణ రావు జీవితమంతా తెలంగాణకే అంకితం చేసిన వ్యక్తి అని, కాళోజీ నిజాం నిరంకుశ ప్రభుత్వం కొనసాగిస్తున్న ప్రజా వ్యతిరేక పరిపాలనకు వ్యతిరేకంగా పోరాడిన వ్యక్తి అని, వారి రచనలు ఎల్లప్పుడూ అన్యాయానికి, అసమానతలకు వ్యతిరేకంగా ఉండేవి అని వారు 69 ఉద్యమంలోనూ, 96 లో ప్రారంభమైన తెలంగాణ ఉద్యమంలో కూడా చెరుకుగా పాల్గొన్నారని అన్నారు.

కాళోజీ వాకర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ డోలి సత్యనారాయణ మాట్లాడుతూ కాళోజీ జయంతి సందర్భంగా వారిని మనము గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉందని, మహనీయులను వారి జయంతి, వర్ధంతు ల సందర్భంగా వారు సమాజానికి వారు



అందించినటువంటి విలువలను, ఆదర్శాలను,స్ఫూర్తిదాయకరచనలనుగుర్తుచేసుకొని,వాటి ని భావితరాలకు అందించవలసిన బాధ్యత వాకర్స్ అసోసియేషన్ సభ్యులుగా మనందరిపై ఉందని అన్నారు. అలాంటి వారిలో కాళోజీ ఒకరిని, వారి రచనల్లో ప్రముఖమైనది నా గొడవ పుస్తకమని, అందులో అన్యాయాన్ని ఎదిరించిన వాడే నా స్నేహితుడని కాళోజీ అన్నారని గుర్తు చేశారు. విశిష్ట అతిథిగా ఖమ్మం ఎక్సైజ్ సిఐ చిరంజీవి మాట్లాడుతూ. కాళోజి వాకర్స్ అసోసియేషన్ అనేక సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు ఆరోగ్యపరమైన అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని, ఈ వాకర్స్ అసోసియేషన్ కు నా వంతు సహకారము అందిస్తానని అన్నారు. ఇంకనూ ఈ



సమావేశంలో వాకర్ అసోసియేషన్ సలహాదారులు మైస నాగయ్య, మైస శ్రీనివాస్, కార్యదర్శి పట్టాభి లక్ష్మయ్య, కోశాధికారి సోమ విష్ణువర్ధన్, పెద్ది వెంకన్న, జిలకర శ్రీహరి, నేతుల వెంకన్న,బి రాజు, జగదీష్, వీరేందర్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, ఉపేందర్, మల్లారెడ్డి, వేముల రవీందర్, ఎస్ శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, నరేష్ రెడ్డి, మహేందర్ రెడ్డి, తోలెం వెంకటేశ్వర్లు, కమలాకర్, రాజన్న, రాంబాబు, మేడ వెంకటేశ్వర్లు, పగడయ్య, నల్లు దేవేందర్‌రెడ్డి,దామోదర్, మధుకర్, విద్యాసాగర్,మల్లయ్య, లక్ష్మీనారాయణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

## భైంసా గ్రీవెన్స్ డేలో ప్రజల సమస్యలపై జిల్లా ఎస్పీ ప్రత్యేక దృష్టి ఫిర్యాదులను స్వీకరించి తక్షణ పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు







ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

నిర్మల్ జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల, ఐపీఎస్ బుధవారం భైంసా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. భైంసా సబ్‌డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల సమస్యలను ఎస్పీ ఓర్పుగా విని, ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించారు.

ఫిర్యాదుదారుల సమక్షంలోనే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి, సమస్యలపై చట్టపరమైన చర్యలు చేపట్టి బాధితులకు సత్వర న్యాయం అందేలా చూడాలని ఆదేశించారు.

కుటుంబ సమస్యల పరిష్కారానికి కౌన్సిలింగ్‌గ్రీవెన్స్ డేకు వచ్చిన కొన్ని కుటుంబ వివాదాలపై షీ టీం సిబ్బంది ఇరు వర్గాలకు కౌన్సిలింగ్ నిర్వహించారు. పరస్పర అవగాహన కల్పించడం ద్వారా కుటుంబ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకున్నారు. భైంసాలోనే కౌన్సిలింగ్ సదుపాయం కల్పించడం పట్ల బాధితులు సంతృప్తి వ్యక్తం చేశారు.పెండింగ్ ఫిర్యాదులపై సమీక్షగత గ్రీవెన్స్ డేల్లో అందిన ఫిర్యాదుల పరిష్కార స్థితిని ఎస్పీ సమీక్షించారు. ఇంకా పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులపై సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని, వాటిని వేగంగా పరిష్కరించి బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం పొందేందుకు గ్రీవెన్స్ డే కార్యక్రమం ఉపయోగకరంగా నిలుస్తోందని తెలిపారు.

## ఎస్టీఎస్సీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు గుగులోత్ కిషన్ నాయక్‌కు ఘన సత్కారం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

ఎస్టీఎస్సీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నియామకమైన గుగులోత్ కిషన్ నాయక్ బుధవారం జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జటోత్ హుస్సేన్ నాయక్ తన క్యాంప్ కార్యాలయంలో మర్యాద పూర్వక కలిశారు. ఈ సందర్భంలో హుస్సేన్ నాయక్ జిల్లా మనిటరింగ్ కమిటీ సభ్యులు హుస్సేన్ నాయక్ ను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జటోత్ హుస్సేన్ నాయక్ మాట్లాడుతూ.. జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గిరిజనుల హక్కులు, సంక్షేమం, విద్య, ఉపాధి, భూమి, ప్రభుత్వ పథకాల అమలు తదితర అంశాలపై నిరంతరం పర్యవేక్షణ చేస్తూ.. సమస్యల పరిష్కారం కోసం గట్టిగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఎస్టీఎస్సీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా తన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ.. అణగారిన వర్గాల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు కృషి చేయాలని సూచించారు .



ఈ సందర్భంగా గుగులోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కమిటీ సభ్యుడిగా అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

గురువారం ,సెప్టెంబర్,10, 2026

www.trinetnews.com

# నిలిచి గెలిస్తేనే ఘనత. ఆత్మహత్యల నివారణ సామాజిక బాధ్యతజిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

జీవితం జీవించడానికే, ఆత్మహత్యలకు పాల్పడవద్దని, కష్టాలు ఎదురై నప్పుడు ధైర్యంతో ఎదుర్కొని ముందుకు సాగాలని, వైఫల్యాలను వెక్కిరించి అఘాయిత్యాల ఆలోచనను మానుకొని ఆత్మస్థైర్యంతో ముందుకు సాగిన మనిషి పరిపూర్ణుడు అవుతాడని జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ పిలుపునిచ్చారు.బుధవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆత్మహత్యల నివారణ కమిటీ ఆధ్వర్యంలో ఆత్మహత్యల నివారణ దినం సెప్టెంబరు 10 నుండి అక్టోబర్ 10 వరకు చేపట్టనున్న నెలరోజుల, రాష్ట్రవ్యాప్త కార్యక్రమాన్ని సంబంధిత బ్యానర్, పోస్టర్లు, కరపత్రాలను ఆత్మహత్యల నివారణ కమిటీ చైర్మన్ డాక్టర్ పరికిపండ్ల అశోక్ తో కలిసి ఆవిష్కరించి
మాట్లాడుతూ ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ గత 20 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలో ఆత్మహత్యల నివారణపై నిరంతరం కృషి చేస్తూ ఇప్పటివరకు 28 మంది జీవితాలను కాపాడడం అభినందనీయమని, ఇటీవల పోలీస్ శాఖలో జరుగుతున్న ఆత్మహత్యల పరంపరను దృష్టిలో పెట్టుకొని తెలంగాణ రాష్ట్ర పోలీసు డిజిపి ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలో పోలీసు వారికి ప్రత్యేకంగా అవగాహన సదస్సులు నిర్వహించడం మంచి కార్యక్రమని, మహబూబాబాద్ జిల్లాలో కూడా విస్తృతంగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఆత్మ హత్యల నివారణ కమిటీ చైర్మన్ & సైకాలజిస్ట్ డాక్టర్ అశోక్ మాట్లాడుతూ ఆత్మహత్య ప్రయత్నం చేసుకునే వ్యక్తుల పట్ల, సమాజం స్వాంతన చేకూర్చి మానసిక ధైర్యాన్ని నింపాలని, తనకి ఎవరూ లేరనే, అగాధాన్ని పూడ్చే ప్రయత్నంతో భరోసా నింపాలని, కష్టాల్లో ఉన్న వ్యక్తికి తనకు ఉన్న అన్ని దారులు మూసుకుపోయినప్పుడే ఆత్మహత్య ప్రయత్నం అనే దారి తెరుచుకుంటుందని, ఆ ప్రమాదకర క్షణంలో మేమున్నామంటూ భరోసానిస్తే బయటపడతారనీ తెలిపారు. సెప్టెంబర్ 10వ తారీకు ఆత్మహత్యల నివారణ దినం ను పురస్కరించుకొని తొర్రూరు డివిజన్ కేంద్రంలోని లయన్స్ భవన్లో ఉదయం 10 గంటలకు యువత కు ఆత్మహత్యల నివారణ సదస్సు నిర్వహించనున్నామని ప్రతి ఒక్కరూ ఈ సదస్సును వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆత్మ హత్యల నివారణ కమిటీ సభ్యులు రాంపల్లి లింగమూర్తి, ఆరోగ్య మిత్ర ప్రతినిధులు సుందర్ నాయక్ ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న జగిత్యాల మున్సిపల్ డ్రైవర్ జుట్టు జగన్ కు రూ.3 లక్షల సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ అలాగే – మాజీ మంత్రి రాజశేశీ గౌడ్

**మోకాలు శాస్త్ర చికిత్స జరిగిన తర్వాత హైదరాబాద్లో పరామర్శించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

హైదరాబాదులో మాజీ మంత్రి రాజశేఖర్ గౌడ్, మోకాలు శాస్త్ర చికిత్స తర్వాత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అలాగే జగిత్యాల అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించే ఆర్థిక స్థోమత లేక ఇబ్బందులు పడుతున్న జగిత్యాల మున్సిపల్ డ్రైవర్ జుట్టు జగన్ కుటుంబానికి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అండగా నిలిచారు.
జగన్ అనారోగ్య పరిస్థితిని స్థానిక నాయకులు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంర్ఫ్ ) ద్వారా రూ.3 లక్షల విలువైన ఎల్ఓసి మంజూరుకు కృషి చేసి రూ.3 లక్షల ఎల్ఓసి నీ హైదరాబాద్లో జగన్ కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా





జగన్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.
ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు సీఎం సహాయ నిధి ఒక వరం అన్నారు.
వెంట తాళ్ళ ధర్మారం మాజీ సర్పంచ్ మహిపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా గండి సాయిబాబు గౌడ్ నియామకం.



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం మహబూబాబాద్ జిల్లా ఉపాధ్యక్షులుగా గండి సాయి బాబు గౌడ్ నియమితులయ్యారు.
ఈ సందర్భంగా ఈరోజు హైదరాబాద్లోని తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం కేంద్ర కార్యాలయంలో వ్యవస్థాపక అధ్యక్షులు గట్టు రామచంద్రయ్యా గౌడ్ చేతుల మీదుగా గండి సాయి బాబు గౌడ్ నియామక పత్రాన్ని అందుకున్నారు.
నియామక పత్రం అందుకున్న అనంతరం గండి సాయి బాబు గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వహిస్తూ, గౌడ జాతి అభ్యున్నతి, సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. గౌడ సమాజం ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.
అలాగే గౌడ యువతకు విద్య, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు, సామాజికంగా మరియు ఆర్థికంగా గౌడ సమాజం అభివృద్ధి చెందేలా కృషి చేస్తానని సాయి బాబు గౌడ్ తెలిపారు.
తనకు జిల్లా ఉపాధ్యక్ష బాధ్యతలు అప్పగించిన తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు గట్టు రామచంద్రయ్య గౌడ్ కి మరియు రాష్ట్ర అధ్యక్షులు గుండాల మల్లేష్ గౌడ్, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోల్కాపురి శ్రీకాంత్ గౌడ్ కు మరియు జిల్లా అధ్యక్షులు గండి వీరేందర్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# డిజేల శబ్ద రాక్షసత్వాన్ని వెంటనే అడ్డుకోండి... ప్రజాల ప్రాణాలను బలికోరే సౌండ్ సిస్టమ్‌లను జప్తు చేయాలి:... తెలంగాణ జన సమితి ఖాదర్ పాషా




ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

వనపర్తి: జిల్లా కేంద్రంలోఉత్సవాలు, ఊరేగింపుల పేరుతో మితిమీరిన శబ్దాలతో చెవులు చిల్లులు పడేలా మోగుతున్న డిజే (డీజే ) సౌండ్ సిస్టమ్‌లపై పోలీస్ శాఖ తక్షణమే సంపూర్ణ నిషేధం విధించాలని తెలంగాణ జన సమితి (టీ.జె.ఎస్) వనపర్తి జిల్లా అధ్యక్షుడు ఖాదర్ పాషా తీవ్రస్థాయిలో ఉద్ఘాటించారు. చట్టాలు, సుప్రీంకోర్టు ఉత్తర్వులను బహిరంగంగా ఉల్లంఘిస్తూ డిజేలను ఉపయోగిస్తుంటే అధికారులు ప్రేక్షకపాత్ర వహించడం దారుణమని ఆయన మండిపడ్డారు.ఈ సందర్భంగా ఖాదర్ పాషా ప్రధానంగా ఉద్ఘాటించిన అంశాలు:ప్రజా ఆరోగ్యంపై తీవ్ర దాడి: విపరీతమైన డెసిబెల్ శబ్దాల వల్ల గుండె రోగులు, వృద్ధులు, చిన్నపిల్లలు తీవ్రమైన అస్వస్థతకు గురవుతున్నారు. రాత్రివేళల్లో శబ్ద కాలుష్యం వల్ల ఆసుపత్రుల్లోని రోగుల పరిస్థితి అత్యంత భయానకంగా మారింది.
చట్టబద్ధమైన చర్యలు తప్పనిసరి: శబ్ద కాలుష్య నియంత్రణ చట్టాలను కఠినంగా అమలు చేయాలి. డిజేల వినియోగానికి పోలీస్ శాఖ ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదు.సౌండ్ సిస్టమ్‌లను సీజ్ చేయాలి: నిబంధనలు అతిక్రమించి డిజేలు ఏర్పాటు చేసే నిర్వాహకులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు, ఆయా సౌండ్ సిస్టమ్‌లను వెంటనే జప్తు చేయాలి.
సాంప్రదాయానికే ప్రాధాన్యత: సంస్కృతీ సాంప్రదాయాల పేరుతో శబ్ద భయానక వవాతావరణాన్ని సృష్టించడం సరికాదు. చట్టబద్ధమైన పరిమితులకు లోబడి ఉండే మైక్ సెట్లు, సాంప్రదాయ వాయిద్యాలకు మాత్రమే అనుమతులు పరిమితం చేయాలి.ప్రజా శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీస్ యంత్రాంగం తక్షణమే స్పందించి కఠిన ఉత్తర్వులు జారీ చేయాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి టీ జెఎస్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతామని ఖాదర్ పాషా స్పష్టం చేశారు.

# టీచర్లు, అధికారుల సమయపాలనపై ప్రభుత్వం దృష్టి సారించాలి

**-ఏజెన్సీ ప్రాంతాల్లో విధులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలి**
**-సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు**



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో పనిచేస్తున్న కొంతమంది అధికారులు, ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు ఆరోపించారు.
ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం ఉద్యోగులకు జీతభత్యాలు, హెచ్ఆర్ఏ తదితర అలవెన్సులు చెల్లిస్తున్నప్పటికీ, కొంతమంది ఉద్యోగులు విధులకు సమయానికి హాజరు కాకపోవడం, కార్యాలయాలు మరియు పాఠశాలల్లో సమయపాలన పాటించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.
ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లో పనిచేస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు విధులకు సక్రమంగా హాజరై గిరిజనులు, పేద ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రభుత్వం ప్రత్యేకంగా పర్యవేక్షణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు అందుబాటులో లేకపోవడంతో వివిధ పనుల కోసం వచ్చే ప్రజలు రోజుల తరబడి తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని తెలిపారు.
ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల సమయపాలన, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతున్నదా లేదా అనే అంశాలపై అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని కోరారు. అదేవిధంగా ప్రభుత్వ ఉద్యోగుల హాజరు నమోదును పర్యవేక్షించి, విధుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.
ప్రజలకు జవాబుదారీతనంతో పనిచేసే పరిపాలన అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించాలని లేనిపక్షంలో పోరాటం చేస్తామన్నారు

# మహిళలకు ఉచిత క్యాన్సర్ వైద్య పరీక్షలు12న మాచర్లలో వైద్య శిబిరం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

మహిళల్లోక్యాన్సర్పైఅవగాహన కల్పించడంతోపాటు, వ్యాధి నిర్ధారణకు అవసరమైన వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించేందుకు ఈ నెల 12న మాచర్లలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కే.సీ.పీ సీనియర్ జనరల్ మేనేజర్ వి. వెంకటరమణ తెలిపారు. కే.సీ.పీ సంస్థల చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెలగపూడి ఇందిరాదత్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు బుధవారం కే.సీ.పీ జనరల్ మేనేజర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన వెల్లడించారు. మారుతున్న జీవన విధానంతో వివిధ రకాల వ్యాధుల ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో మహిళల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. నందమూరి బసవతారకంఇండో అమెరికన్ క్యాన్సర్



సంస్థకు చెందిన ప్రముఖ వైద్యులు శిబిరంలో పాల్గొని మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ఉదరం, రొమ్ము, ఛాతీ, గర్భాశయానికి సంబంధించిన వ్యాధులపై పరీక్షలు చేసి, అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తారన్నారు. శిబిరంలో ఎక్స్‌రే, అల్ట్రాసౌండ్ స్కానింగ్, పాప్ స్మియర్, మెమోగ్రఫీ వంటి ఖరీదైన వైద్య పరీక్షలను సైతం ఉచితంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. వ్యాధులపై మహిళలకు అవగాహన కల్పించడంతోపాటు, అవసరమైన వారికి తదుపరి వైద్య చికిత్సకు తగిన సూచనలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల సహకారం అందిస్తోందని వెల్లడించారు. ఈ నెల 12న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కే.సీ.పీ జనరల్ స్టోర్ సమీపంలోని వెలగపూడి లక్ష్మణదత్ ఆడిటోరియంలో వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మహిళలందరూ ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. శిబిరానికి వచ్చే మహిళలు ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతిని తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. సమావేశంలో కే.సీ.పీ హెచ్ఆర్ ఉదయ్‌కుమార్, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ సభ్యులు, రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల అధ్యక్షుడు పఠాన్ నాగూర్‌వలి, ట్రెజరర్ ఆవుల వెంకట వీరాంజనేయులు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట పట్టణంలో 18 మందికి రూ.9.39 లక్షల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ బాధితుల ఇళ్లకు స్వయంగా వెళ్లి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

జగ్గయ్యపేట పట్టణానికి చెందిన 18 మంది కాకాని నగరుకు చెందిన బూరెల సంపూర్ణ 41,870. చెరువు బజారునకు చెందిన వేముల నరసింహారావు 23,420. ఉప్పతల శ్రీరాములు 30,000 రంగస్వామి బజారునకు చెందిన దేవరశెట్టి భవాని 42,074. కాకాని నగర్ కు చెందిన దుడ్డుల ప్రభాకర్ రావు 100258. సీతారామపురం నకు చెందిన కాకనబోయిన దుర్గ 30,000. అమర బోయిన రాంబాబు 1,54,142. వెంకటేశ్వర్లు 103117. మంగలి బజారునకు చెందిన రామ్ బహుదూర్ రౌల్ 109855. షేక్ సాదియా 18,460. కొలింబజార్ నకు చెందిన యాదల నాగరాజు 45000. దుర్గాపురం నకు చెందిన పఠాన్ బిజాన్బి 11,757. ప్రణీత 31377. మఠం బజారునకు చెందిన వల్లూరి రాధా 46,084. తొర్రగుంటపాలెం నకు చెందిన చిలుకూరి గోపి వర్ధన్ 33,278. గిరిజ 49258. ధనం బోర్డు కాలనీకి చెందిన బచ్చులకూరి కుమారి 29461. విలియంపేట నకు చెందిన మల్లెల స్వాతి 39,729. అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్సలు, శస్త్రచికిత్సలు చేయించుకుని ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో, వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం రిలీఫ్ ఫండ్ ) ద్వారా మంజూరైన మొత్తం రూ.9 లక్షల 39 వేల 140 విలువైన చెక్కులను జగ్గయ్యపేట శాసనసభ్యులు, తెలుగుదేశం పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) బాధితుల ఇళ్లకు స్వయంగా వెళ్లి అందజేశారు.
వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన అనంతరం అయిన వైద్య ఖర్చుల వివరాలు, మెడికల్ బిల్లులను స్థానిక నాయకుల ద్వారా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) దృష్టికి తీసుకురాగా, ఆయన వెంటనే స్పందించారు. బాధిత కుటుంబాలకు అండగా నిలుస్తూ, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆర్థిక సహాయం అందేలా తన సిఫార్సు ద్వారా సంబంధిత అధికారులకు పంపించారు.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే తాతయ్య స్థానిక నాయకులతో కలిసి బాధితుల ఇళ్లకు వెళ్లి స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా బాధితులను, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయం ద్వారా వైద్య ఖర్చుల భారాన్ని కొంతమేర తగ్గించుకోవచ్చని, ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే తాతయ్య పేర్కొన్నారు. పేదలు, మధ్యతరగతి కుటుంబాలు, రైతులు, మహిళలు, యువత, వృద్ధులు, నిరుపేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు.
ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య సహాయం అందించడం ద్వారా ప్రభుత్వం మానవతా దృక్పథాన్ని చాటుకుంటోందని తెలిపారు.
జగ్గయ్యపేట నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, రహదారుల అభివృద్ధి, విద్యుత్, తాగునీరు, విద్య, వైద్యం, గ్రామీణాభివృద్ధి తదితర రంగాల్లో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) నిరంతరం కృషి చేస్తున్నారని స్థానిక నాయకులు తెలిపారు.
అదేవిధంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా, ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తూ, నియోజకవర్గ అభివృద్ధి మరియు సంక్షేమానికి ఎమ్మెల్యే తాతయ్య ప్రాధాన్యత ఇస్తున్నారని పేర్కొన్నారు.
జగ్గయ్యపేట నియోజకవర్గంలోని అనారోగ్యంతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పెద్ద మొత్తంలో ఆర్థిక సహాయం



అందేలా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని స్థానికులు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కూడా అధిక మొత్తంలో సీఎం రిలీఫ్ ఫండ్ సహాయాన్ని నియోజకవర్గ ప్రజలకు అందించేందుకు కృషి చేస్తున్న ఎమ్మెల్యేగా తాతయ్య నిలుస్తున్నారని వారు పేర్కొన్నారు.
ఆపదలో ఉన్న కుటుంబాల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని, ప్రభుత్వ సహాయాన్ని అందించడమే కాకుండా బాధితులను స్వయంగా పరామర్శిస్తున్న ఎమ్మెల్యే తాతయ్య సేవా దృక్పథాన్ని నియోజకవర్గ ప్రజలు అభినందించారు.
ఈ సందర్భంగా 18 మంది కుటుంబాలకు రూ.9,39,140 సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరు చేయించి అందించినందుకు ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కి నియోజకవర్గ ప్రజలు, బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లెల సీతమ్మ కొండయ్య, కౌన్సిలర్లు నకిరకంటి వెంకట్, కర్ల శాంత కుమారి జోజి, కాటగాని నరసింహారావు, కొంకిమళ్ళ మల్లు, కటికల అనిల్, పున్నా ఉపేంద్ర, మారేపల్లి శౌరి, బాషా, పునుగుపాటి పుల్లారావు,వేముల రామకృష్ణ, పి యమ్ ఎస్ ఆర్ బాబ్జీ, షేక్ ఇజాజ్, ముత్యాల వెంకటేశ్వర్లు, గోగుల సీతారాములు, మల్లెల కనకరాజు, సయ్యద్ ఉమ్మర్, సురేష్, కర్నాటి రమేష్, పణితి వెంకటేశ్వర్లు, షేక్ షబ్బు, గౌస్య, భరత జగన్,శ్రీను, కొచ్చర్ల రాముడు, కర్ల వెంకటి, షేక్ బాలిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో సిద్ధం సేవ న్యూస్ చైర్మన్ మంచా సాయి కి ఘన సన్మానం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:

కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో సిద్ధం సేవ న్యూస్ చైర్మన్ మంచా. సాయిని మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. సిద్ధం సేవ న్యూస్ ద్వారా సమాజంలో ప్రజా సమస్యలు, విద్యా రంగానికి సంబంధించిన అంశాలు, సామాజిక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తున్నందుకు పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

గురువారం ,సెప్టెంబర్,10, 2026

www.trinetnews.com

## నిత్యశ్రీ నీ అభినందించిన జిల్లా కలెక్టర్

**కరాటేలో 16 స్టేట్ ఇంటర్నేషనల్ గోల్డ్ మెడల్స్ ,4 ఛాంపియచిప్పు సాధించిన మెదక్ పట్టణానికి చెందిన నిత్యశ్రీ ని అభినందించి, శాలువాతో సత్కరించారు**



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:
అనంతరం శుభాకాంక్షలు తెలిపారు. జీవితంలో ఉన్నత శిఖరాలు అందుకోవాలని విద్యార్థికి సూచించారు.
నగేష్ మల్లూరి సారధ్యంలో శిక్షణ తీసుకొని పతకాలన్నీ సాధించానని,ఇంటర్నేషనల్ బ్రూస్లీ ఐకాన్ అవార్డ్ సైతం సొంతం చేసుకున్నానని నిత్యశ్రీ అన్నారు.

## తెలంగాణ ప్రజాధనాన్ని వృధా చేస్తున్న అధికార కాంగ్రెస్ పార్టీ! ప్రతిపక్ష బిఆర్ఎస్



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:
అసెంబ్లీ సమావేశాలు స్టార్ట్ అయి మూడు రోజులు అవుతున్న బి ఆర్ఎస్ వాళ్ళు కాంగ్రెస్ పార్టీని విమర్శించడం కాంగ్రెస్ పార్టీ .బి ఆర్ ఎస్ పార్టీని విమర్శించు కోవడం తప్ప కోవడం తప్ప చేసింది ఏమీలేదనిలి మాసాయిపేట మండల బిజెపి అధ్యక్షుడు మొలుగు నాగేందర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యల గురించి పట్టించుకున్న పాపాన పోని రెండు పార్టీలు దొంగలు దొంగలు ఊర్లు పంచుకున్నట్టు ఉంది ఈ రెండు పార్టీల లెక్కవిద్యార్థులకు సంబంధించిన ఫీజు రియంబర్మెంట్ కోసం గానీ రైతులను ఇబ్బంది పెడుతున్న 22ఏ పైన కానీ ఇంకా ఉద్యోగస్తుల గురించి గానీ రైతులకు యూరియా దొరకట్లేదు దాని గురించి గానీ ఇంకా చాలా ప్రజా సమస్యల గురించి చర్చించకుండా కాంగ్రెస్ వాళ్లు మరియు బిఆర్ఎస్ వాళ్లు తిట్టుకోవడానికి ఈ అసెంబ్లీ సమావేశాలు పెట్టినట్లుగా ఉంది అసెంబ్లీ సమావేశాల పేరుతో వేలకోట్ల ప్రజాధనం వృధా అవుతుంది. ఇప్పటికైనా రెండు పార్టీలు బుద్ధి తెచ్చుకొని ప్రజా సమస్యలపై చర్చించాలని భారతీయ జనతా పార్టీ మాసాయిపేట మండల శాఖ తరపున డిమాండ్ !

## గవర్నర్ చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టా.. మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మానం

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:
తానూర్: మండలంలోని భామ్ని తాండ గ్రామానికి చెందిన బెల్ తరోడ విజేత హైస్కూల్ ప్రిన్సిపల్ రాథోడ్ గణేష్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి హిందీ విభాగంలో పీహెచ్‌డీ పట్టా సాధించారు.
విశ్వవిద్యాలయం 85వ స్నాతకోత్సవంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా పీహెచ్‌డీ పట్టా అందుకున్న సందర్భంగా, దేగాం గ్రామంలోని మాజీ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి నివాసంలో ఆయన ఆధ్వర్యంలో రాథోడ్ గణేష్‌ను శాలువతో సన్మానించి అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతానికి చెందిన గణేష్ ఉన్నత విద్యను అభ్యసించి పీహెచ్‌డీ సాధించడం అభినందనీయమని, ఆయన విజయం విద్యార్థులకు, యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు.
కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ సాగర్ బాయ్ రాజన్న, మాజీ జెడ్పిటిసి ఉత్తం బాలేరావ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ పోతన్న యాదవ్



ముధోల్ మండల కమిటీ సంజీవ్ బామ్ని తాండ గ్రామపంచాయతీ సర్పంచ్ రాథోడ్ రోహిదాస్, మాజీ ఎంపీటీసీ పోశెట్టి బేల్ తరోడా విజేత హై స్కూల్ డైరెక్టర్ రమేష్ గాడే లచ్చారం, విద్య కమిటీ మాజీ చైర్మన్ బాయి నగేష్ గైక్వాడ్ సాయినాథ్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొని గణేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

## మహారాష్ట్ర డీజేల వల్ల ఉపాధి కోల్పోతున్నామని జిల్లా ఎస్పీకి వినతి ఇచ్చిన స్థానిక డీజే నిర్వాహకులుస్థానిక డీజే నిర్వాహకుల సమస్యలను సానుకూలంగా విన్న జిల్లా ఎస్పీ





ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:
నిర్మల్ జిల్లాకు చెందిన వంద మందికి పైగా డీజే నిర్వాహకులు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిలను కలిసి తమ సమస్యలను వివరించారు.మహారాష్ట్రకు చెందిన డీజేలు నిర్మల్ జిల్లాకు వచ్చి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల స్థానిక డీజే నిర్వాహకులకు ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయని వారు ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే అధిక శబ్దంతో డీజేలు నిర్వహించడం వల్ల శబ్ద కాలుష్యం పెరిగి ప్రజలకు అసౌకర్యం కలుగుతోందని తెలిపారు.
వారి సమస్యలను జిల్లా ఎస్పీ సానుకూలంగా విని స్థానిక డీజే నిర్వాహకులకు భరోసా కల్పించారు. మహారాష్ట్రలో డీజేల వినియోగంపై ఆంక్షలు ఉండటంతో అక్కడి నుంచి కొంతమంది నిర్వాహకులు ఇతర ప్రాంతాలకు వస్తున్నారని, నిర్మల్ జిల్లాకు మహారాష్ట్ర నుంచి డీజేలు రాకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అధిక శబ్దంతో డీజేలు నిర్వహించడం వల్ల ప్రజల ఆరోగ్యానికి, శాంతిభద్రతలకు ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్నందున పరిమిత శబ్ద స్థాయిలోనే డీజేలు నిర్వహిస్తూ ప్రజలకు ఎలాంటిఇబ్బందికలగకుండా నిర్వాహకులు సహకరించాలని జిల్లా ఎస్పీ సూచించారు.ప్రజలకు ఇబ్బంది కలగకుండా, నిబంధనలకు అనుగుణంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల కోరారు.

## డప్పు చర్మకారుల పింఛన్లపై గందరగోళం స్పష్టమైన మార్గదర్శకాలు కావాలి. నేదరపల్లి జయరాజ్ ( ఎమ్మార్పీఎస్ )



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కూటమి ప్రభుత్వం నూతనంగా పింఛన్ నమోదు కొరకు డప్పు చర్మకారుల పెన్షన్ అప్లై చేసుకునేందుకు దరఖాస్తులు నమోదు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చెప్పినప్పటికీ డప్పు మరియు చర్మ కళాకారుల చేతివృత్తులపై ఆధారపడిన వారికి పెన్షన్ల కొరకు నమోదు చేసుకునేందుకు ప్రభుత్వం స్పష్టమైనమార్గదర్శకాలను గ్రామ సచివాలయాలకు అందించకపోవడంతో ఆ వృత్తిని నమ్ముకున్న పేద కుటుంబాల ప్రజలు అయోమయానికి గురవుతున్న పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ శాఖ ద్వారా ఆ రెండు వృత్తులు చేపట్టే వారిని ఎంపిక చేసే విధానాన్ని స్పష్టంగా తెలియజేయకపోవడం గందరగోళం పరిస్థితి సులువుగా దరఖాస్తు చేసుకోనే వీలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు వారం రోజులలో దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం సర్కులర్ ద్వారా ఆదేశించినను చేతివృత్తుల వారికి స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వకుండా ఉండటంపై ఆవృత్తిని నమ్ముకున్న వృత్తిదారులు ఆవేదన చెందుతున్నారు కూటమి ప్రభుత్వానికి మాదిగ మాదిగ ఉపకులాలసామాజిక ప్రజలు అందరూ ఓట్లు వేశారన్న వాస్తవాన్ని గమనించాలని డప్పులు కొట్టడం మరియు చెప్పులు కుట్టడం ద్వారా జీవనాన్ని కొనసాగిస్తున్న వారికి అందించే పెన్షన్ మంజూరులో ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి స్పష్టమైన ఆదేశాలను సత్వరమే అందజేసి వారి జీవన భృతికి తోడ్పాటు అందించాలనీ మార్కాపురం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నేదరపల్లి జయరాజ్ కూటమి ప్రభుత్వనికి విజ్ఞప్తి చేయడమైనది.

## పాటిమట్ల జడ్పీహెచ్ఎస్ యందు నీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

**సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటానికి పూలమాల వేసి ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించిన కానుగంటి శ్రీశైలం**

ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు09:
లయాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూరు మండలం పాటిమట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం రోజు నీడ్(చీజుజుణ)స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం రోజు ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకోవడం జరిగింది.ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం మాట్లాడుతూ నేటి విద్యార్థులే తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చి ఉన్నత స్థానం చేరుకున్న తర్వాత వారి బాగోగులను చూసుకునే బాధ్యత విద్యార్థులదేనని వారే తల్లిదండ్రులకు, దేశానికి నిజమైన సంపదని అన్నారు. స్థానిక సర్పంచ్ బండ రమా విజయ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగిస్తూ ఇక ప్రతి సంవత్సరం మన పాఠశాలలో



విద్యార్థుల అడ్మిషన్ల సంఖ్యను పెంచడానికి ప్రధాన పాత్ర పోషిస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మిర్యాల దామోదర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత దర్శనం వెంకన్న (తెలుగు ఉపాధ్యాయులు)ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు, అలాగే ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను మరియు ఉపాధ్యాయులను, అంగన్వాడీ టీచర్ పుష్పలతను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాటిమట్ల ఉపాధ్యాయ ఉపాధ్యాయిని బృందం ఎం లింగమల్లు,జి వెంకటేశ్వర్లు,బండారు మల్లయ్య,వంగూరి





యాదయ్య,పిడి చిరుమర్తి యాదయ్య,ఎర్ర శంకర్, తిరుపతి నాయక్,వి కృష్ణవేణి, స్కోప్ స్వచ్ఛంద సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య,ప్రాథమికపాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. ప్రవీణ్ కుమార్,ఉపాధ్యాయిని వినీత,విద్యార్థినీ విద్యార్థులు, స్కావెంజర్ యాదయ్య పాల్గొన్నారు.

## ఎరువుల పంపిణీలో పారదర్శకత కోసమే యాప్

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:
యూరియా, ఇతర సబ్సిడీ ఎరువులు నిజమైన రైతులకు పారదర్శకంగా, అవసరమైన మేరకు అందించడమే లక్ష్యంగా తీసుకొచ్చిన యాప్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేసే ప్రసక్తే లేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు. యాప్ అమలులో ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని, భవిష్యత్‌లో రైతులకు మరింత సులభంగా, సమర్థవంతంగా సేవలు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
బుధవారం శాసనమండలిలో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా పలువురు సభ్యులు యూరియా సరఫరా, యాప్ ద్వారా బుకింగ్, కౌలు రైతుల ఇబ్బందులు, సొసైటీలకు యూరియా రవాణా చార్జీలు, సాంకేతిక సమస్యలు తదితర అంశాలను ప్రస్తావించారు. వాటిపై మంత్రి సమగ్రంగా వివరణ ఇచ్చారు.

**నిజమైన రైతులకే సబ్సిడీ ఎరువులు అందేలా యాప్..**
గతంలో ఆధార్ ఆధారంగా ఎరువుల పంపిణీ జరిగేదని మంత్రి తెలిపారు. అయితే సబ్సిడీపై లభించే ఎరువులు భూమిని వాస్తవంగా సాగు చేస్తున్న రైతులకే అందేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందన్నారు. ఎరువుల అక్రమ తరలింపు, బ్లాక్‌మార్కెటింగ్, అవసరానికి మించి నిల్వ చేసుకోవడం వంటి సమస్యలను అరికట్టడంతో పాటు, రైతులకు అవసరమైన మేరకు ఎరువులు అందేలా చేయడమే యాప్ తీసుకురావడానికి ప్రధాన ఉద్దేశమని వివరించారు.
పారదర్శకంగా, అవసరమైన మేరకు సబ్సిడీ యూరియా నిజమైన రైతులకు అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం రబీ 2025-26లో 'యూరియా బుకింగ్ యాప్'ను ప్రవేశపెట్టిందని మంత్రి తెలిపారు. తెలంగాణలో అమలు చేసిన ఈ విధానం సత్ఫలితాలను ఇవ్వడంతో దీని ఆధారంగా కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని సబ్సిడీ ఎరువుల విక్రయాలను డిజిటల్ విధానంలోకి తీసుకురావడానికి 'ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ యాప్'ను ప్రవేశపెట్టిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గతంలో అమలు చేసిన యూరియా యాప్ స్థానంలో ప్రస్తుతం ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా అన్ని సబ్సిడీ ఎరువుల విక్రయాలను నిర్వహిస్తున్నామని చెప్పారు.

**యాప్‌లో వచ్చిన సాంకేతిక సమస్యలను పరిష్కరిస్తున్నాం..**
కొత్త యాప్‌ను రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తున్న సమయంలో అక్కడక్కడా కొన్ని సాంకేతిక సమస్యలు తలెత్తిన విషయం వాస్తవమేనని మంత్రి అన్నారు. అయితే అవి వ్యవస్థలో శాశ్వతమైన లోపాలు కావని, సాంకేతిక కారణాలతో ఏర్పడిన సమస్యలని తెలిపారు. భారత ప్రభుత్వం నియమించిన సాంకేతిక బృందం మా అధికారులు యాప్ పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తోందన్నారు. రాబోయే పంట కాలాల్లో రైతులకు ఎలాంటి అంతరాయం లేకుండా సేవలు అందించేందుకు వ్యవస్థను మరింత పటిష్టం చేస్తున్నామని తెలిపారు.

**స్మార్ట్‌ఫోన్ లేని రైతులకూ బుకింగ్ సౌకర్యం...**
స్మార్ట్‌ఫోన్లు లేని రైతులు కూడా ఎరువుల బుకింగ్ చేసుకునేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశామని మంత్రి తెలిపారు. కామన్ సర్వీస్ సెంటర్ల (జూజం) ద్వారా రైతులు ఎరువులు బుక్ చేసుకోవచ్చన్నారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులు, ఎరువుల డీలర్లు, రిటైల్ ఎరువుల విక్రయ కేంద్రాల వద్ద ఉన్న వాలంటీర్ల సహకారంతో రైతులకు బుకింగ్ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. రైతు గుర్తింపు, ఓటీపీ వెరిఫికేషన్‌కు లోబడి ఈ సహాయం అందిస్తారని చెప్పారు.
FFS యాప్ ద్వారా రైతులు సులభంగా ఎరువులు బుక్ చేసుకునేలా 'మీ-సేవ' బుకింగ్‌లను కూడా అనుసంధానం చేస్తున్నామని మంత్రి తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం లేని రైతులు లేదా స్మార్ట్‌ఫోన్ లేని రైతులు ఇబ్బంది పడకుండా ప్రభుత్వం అన్ని ప్రత్యామ్నాయ మార్గాలను అందుబాటులోకి తెస్తోందన్నారు.

**డిజిటల్, భౌతిక స్టాక్‌ల మధ్య తాత్కాలిక వ్యత్యాసాలు...**
గిడ్డంగుల నుంచి రిటైల్ విక్రయ కేంద్రాలకు ఎరువులను తరలించడానికి పట్టే సమయం, రసీదుల లెక్కింపు, స్టాక్ బదిలీ నమోదులు, వ-ూూూ సింక్రొనైజేషన్, నెట్‌వర్క్ కనెక్టివిటీ వంటి కారణాలతో కొన్ని సందర్భాల్లో డిజిటల్ స్టాక్, భౌతిక స్టాక్ మధ్య తాత్కాలిక వ్యత్యాసాలు కనిపిస్తున్నాయని మంత్రి వివరించారు. ఈ సమస్యలను అధిగమించేందుకు జిల్లాల వారీగా స్టాక్ తనిఖీలు నిర్వహించాలని, డిజిటల్ రికార్డులు మరియు భౌతిక నిల్వలను క్రమం తప్పకుండా సరిపోల్చాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా ఎవరైనా అక్రమాలకు పాల్పడితే



వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చామని చెప్పారు.

**గరిష్ట లోడ్‌ను తట్టుకునేలా సర్వర్ సామర్థ్యం పెంపు...**
రాబోయే పంట కాలాల్లో రైతుల సంఖ్య పెరిగినా, ఒకేసారి పెద్ద సంఖ్యలో రైతులు యాప్‌ను వినియోగించినా ఎలాంటి సాంకేతిక అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు.
FFS యాప్ సాంకేతిక బృందం ఎప్పటికప్పుడు లోడ్ టెస్టింగ్ నిర్వహిస్తోందని, అవసరానికి అనుగుణంగా సర్వర్ సామర్థ్యాన్ని ఆటోమేటిక్‌గా పెంచుకునే విధంగా వ్యవస్థను రూపొందిస్తున్నామని తెలిపారు. గరిష్ట వినియోగ సమయంలో కూడా రైతులకు సేవలు అందేలా సాంకేతిక వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని చెప్పారు.

**యాప్‌ను రద్దు చేయాలని సభ్యుల విజ్ఞప్తి..**
అనంతరం పలువురు సభ్యులు యూరియా రైతులకు అవసరమైన సమయంలో అందుబాటులో ఉండటం లేదని సభ దృష్టికి తీసుకొచ్చారు. కౌలు రైతులు యాప్ ద్వారా ఎరువులు బుక్ చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో సిగ్నల్ సమస్యలు, సాంకేతిక ఇబ్బందుల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో యాప్‌ను రద్దు చేయాలని వారు కోరారు.

**యాప్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేయం: మంత్రి తుమ్మల...**
దీనిపై స్పందించిన మంత్రి తుమ్మల యాప్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ రద్దు చేసే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. ఎరువుల పంపిణీలో పారదర్శకత, బ్లాక్‌మార్కెటింగ్‌ను అరికట్టడం, నిజమైన రైతులకు సబ్సిడీ ఎరువులు అందించడం కోసం తీసుకొచ్చిన ఈ విధానాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని తెలిపారు.
యాప్ ద్వారా ఇప్పటికే 50 లక్షలకు పైగా రైతులు ఎరువులు కొనుగోలు చేశారని మంత్రి వెల్లడించారు. ఇంత పెద్ద సంఖ్యలో రైతులు ఈ వ్యవస్థను వినియోగిస్తున్న నేపథ్యంలో, ఎదురవుతున్న సాంకేతిక సమస్యలను పరిష్కరించి వ్యవస్థను మరింత మెరుగుపరచడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు.
యూరియా పంపిణీలో పారదర్శకత కోసం తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన యాప్‌ను ఆదర్శంగా తీసుకుని కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా అన్ని సబ్సిడీ ఎరువులను యాప్ ద్వారా విక్రయించే విధంగా ఫ్రేమ్‌వర్క్ ఫర్ ఫెర్టిలైజర్ సేల్ (ఖీఖీూ) విధానాన్ని తీసుకొచ్చిందని మంత్రి తుమ్మల తెలిపారు.
రాష్ట్రంలో మొదట యూరియా పంపిణీ కోసం ప్రారంభించిన విధానాన్ని ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం విస్తరించి అన్ని సబ్సిడీ ఎరువులకు వర్తింపజేస్తోందన్నారు. రాష్ట్ర యాప్ స్థానంలో కేంద్రం రూపొందించిన ఖీఖీూ యాప్‌ను గత వారమే రాష్ట్రవ్యాప్తంగా పూర్తి స్థాయిలో అమలు చేశామని తెలిపారు.

**యూరియాను పరిశ్రమలకు తరలించకుండా అరికట్టేందుకే చర్యలు...**
గతంలో రైతులకు కేటాయించిన యూరియాను 'ఇండస్ట్రియల్ యూరియా' పేరుతో పరిశ్రమలకు తరలించిన సందర్భాలు ఉన్నాయని మంత్రి తెలిపారు. అలాగే అవసరానికి మించి కొంతమంది యూరియాను కొనుగోలు చేసి ఇళ్లలో నిల్వ చేసుకునే పరిస్థితులు కూడా ఉండేవని చెప్పారు.
ఇలాంటి అక్రమాలు, దుర్వినియోగం, బ్లాక్‌మార్కెటింగ్ జరగకుండా చూడటంతో పాటు, ప్రభుత్వం అందించే సబ్సిడీ నేరుగా నిజమైన రైతుకు చేరాలనే ఉద్దేశంతో యాప్ విధానాన్ని తీసుకొచ్చామని మంత్రి స్పష్టం చేశారు.

**యూరియాపై రైతుల ఆధారపడే పరిస్థితికి కేంద్ర విధానాలే కారణం...**
రైతులు యూరియాపై ఎక్కువగా ఆధారపడటానికి ప్రధాన కారణం కేంద్ర ప్రభుత్వ ఎరువుల ధరల విధానమేనని మంత్రి తుమ్మల వ్యాఖ్యానించారు.
యూరియాకు కేంద్ర ప్రభుత్వం అధిక సబ్సిడీ ఇస్తుండగా, ఇతర కాంప్లెక్స్ ఎరువుల ధరలు రూ.2,000కు మించి ఉండటంతో రైతులు భూమి ఆరోగ్యాన్ని కాపాడే సమతుల్య ఎరువుల కంటే తక్కువ ధరకు లభించే యూరియా వైపు మొగ్గు చూపాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు.
అధికంగా యూరియా వినియోగించడం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు, దీర్ఘకాలంలో పంటలపై కూడా ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. రైతులు నేల ఆరోగ్యాన్ని కాపాడే కాంప్లెక్స్ ఎరువులను సమతుల్యంగా వినియోగించే పరిస్థితి రావాలంటే ఎరువుల ధరలను కేంద్ర ప్రభుత్వం రేషనలైజ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.
ఎరువుల ధరలను రేషనలైజ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని అనేకసార్లు కోరినప్పటికీ ఇప్పటివరకు ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోలేదని మంత్రి తెలిపారు.

**రాష్ట్రంలో యూరియా తగినంతగా ఉంది...**
తెలంగాణలో ప్రస్తుతం యూరియా కొరత లేదని మంత్రి తుమ్మల స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా, ముఖ్యంగా పశ్చిమాసియాలో ఏర్పడిన యుద్ధ పరిస్థితుల కారణంగా యూరియా దిగుమతుల్లో కొన్ని అంతరాయాలు ఏర్పడి, అనుకున్న సమయానికి దేశానికి యూరియా చేరుకోని పరిస్థితులు గత సంవత్సరం, ఈ సంవత్సరం ఎదురయ్యాయని తెలిపారు.

అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై నిరంతరం ఒత్తిడి తెస్తూ, రాష్ట్రానికి అవసరమైన యూరియాను తెప్పిస్తుందని అన్నారు. రైతులకు ఎరువుల కొరత రాకుండా కేంద్రంతో నిరంతరం సమన్వయం చేస్తూ అవసరమైన సరఫరాలను రాష్ట్రానికి తీసుకొస్తున్నామని చెప్పారు.

ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ఎరువుల పంపిణీకి సంబంధించి ఒకే విధమైన వ్యవస్థ ఉంటుందని మంత్రి తెలిపారు. ఏ నెలకు ఆ నెలలోని వ్యవసాయ అవసరాలు, సాగు విస్తీర్ణం, పంటల పరిస్థితి, రైతుల డిమాండ్‌కు అనుగుణంగా ఎరువుల సరఫరా జరుగుతుందని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా ఎరువుల సరఫరాలో ఇబ్బందులు ఉన్నప్పటికీ, రాష్ట్రంలో రైతులకు ఎలాంటి కొరత రాకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోందన్నారు.

గతంలో రాష్ట్రంలో 16 నుంచి 17 లక్షల మెట్రిక్ టన్నుల మేరకు ఎరువుల నిల్వలు ఉండేవని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ నిల్వలను 22 నుంచి 23 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచి, కేంద్రం నుంచి ఎరువులను సమర్థవంతంగా తీసుకొస్తున్నామని మంత్రి తెలిపారు.

డీలర్లు, సొసైటీల వద్ద ధరల్లో వ్యత్యాసాన్ని తొలగించాం...

రాష్ట్రవ్యాప్తంగా సుమారు 12 వేల ఎరువుల విక్రయ అవుట్‌లెట్లు ఉన్నాయని మంత్రి తెలిపారు. వీటిలో కేవలం 900 వరకు మాత్రమే సొసైటీలు ఉన్నాయని వివరించారు.

సుమారు 40 సంవత్సరాల క్రితం గ్రామీణ ప్రాంతాల్లో కమ్యూనికేషన్, రవాణా సౌకర్యాలు అంతగా అభివృద్ధి చెందని పరిస్థితుల్లో రైతుల సౌకర్యం కోసం సొసైటీలకు ఎరువుల రవాణా చార్జీలను ప్రభుత్వం భరించేదని తెలిపారు.

ప్రస్తుతం రాష్ట్రంలో రవాణా, కమ్యూనికేషన్ సౌకర్యాలు గణనీయంగా మెరుగుపడ్డాయని, గతంలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవని చెప్పారు. అందువల్ల సొసైటీలకు ప్రభుత్వం భరించే రవాణా చార్జీల విధానాన్ని ఉపసంహరించుకున్నామని మంత్రి వివరించారు.

డీలర్ల వద్ద, సొసైటీల వద్ద యూరియా ధరల్లో గతంలో కొంత వ్యత్యాసం ఉండేదని, దీంతో సొసైటీల వద్దే రైతులు ఎక్కువగా యూరియా కొనుగోలు చేసేందుకు వెళ్లడంతో అక్కడ రద్దీ పెరిగి, రైతులకు ఇబ్బందులు ఎదురయ్యేవని చెప్పారు.

రైతులు ఒకే రకమైన ధరకు ఎక్కడైనా యూరియా కొనుగోలు చేసుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకుందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఎక్కడైనా రైతులు ఒకే రేటుకు యూరియాను కొనుగోలు చేసుకునే విధంగా నియంత్రించామని మంత్రి స్పష్టం చేశారు. కౌలు రైతులకు కూడా ఎరువుల బుకింగ్ లో ఇబ్బందులు రాకుండా చూసుకుంటామని మంత్రి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## కుత్బుల్లాపూర్ డివిజన్ ACP Sir శ్రీ బాల గంగి రెడ్డి గారు, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులతో సమావేశమై వారితో పరస్పరం మాట్లాడారు.






హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 9:
ఈ రోజు కుత్బుల్లాపూర్ డివిజన్ ACP Sir శ్రీ బాల గంగి రెడ్డి గారు, జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో నివసిస్తున్న ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీ సభ్యులతో సమావేశమై వారితో పరస్పరం మాట్లాడారు.
ఈ సందర్భంగా ACP Sir గారు, గృహప్రవేశ కార్యక్రమాలు, షాపుల ప్రారంభోత్సవాలు, పండుగలు, ఇతర మతపరమైన కార్యక్రమాల సమయంలో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తూ డబ్బులు డిమాండ్ చేయడం వంటి ఎటువంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడవద్దని వారికి సూచించారు. ఎవరైనా చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు పాల్పడినట్లయితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు.అదేవిధంగా, ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీకి ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. హైదరాబాద్‌లో ట్రాఫిక్ పోలీస్ మరియు ఇతర ప్రభుత్వ విభాగాల్లో ట్రాన్స్‌జెండర్ కమ్యూనిటీకి ఇటీవల లభిస్తున్న ఉద్యోగ అవకాశాల గురించి కూడా వివరించారు. సమాజానికి ఉపయోగపడే గౌరవప్రదమైన వృత్తులను ఎంచుకొని స్వయం సమృద్ధి సాధించాలని ACP Sir గారు వారికి సూచించారు. భిక్షాటన మరియు ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని వారికి అవగాహన కల్పించారు.
ఈ సమావేశంలో జీడిమెట్ల PS SHO శ్రీ కె. రవి కుమార్ గారు, సెక్టార్ SIs శ్రీ ప్రేమ్ సాగర్, శ్రీనివాస్, శ్యామ్ బాబు, రామచంద్రయ్య మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## యాదగిరిగుట్టప్రభుత్వపాలిటెక్నిక్ కళాశాలలో ఎంఎస్ఎంఈ ర్యాంప్ అవగాహన కార్యక్రమం





ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు09:
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట ప్రభుత్వ పాలిటెక్నిక్‌కళాశాలలోరామ్ప్(Raising and Accelerating MSME Performance) కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఒకరోజు అవగాహన కార్యక్రమంలో ఎల్డీఎం వీరన్నవిద్యార్థులకు వ్యాపార అవకాశాలు, పారిశ్రామికవేత్తగా ఎదగడం, బ్యాంకింగ్ సేవలు మరియు ఆర్థికవనరులకు ప్రాప్యతతదితరఅంశాలపైఅవగాహనకల్పించారు.
కోఆర్డినేటర్ ధనుంజయ్ మరియు జిల్లా ఈడీసీ మేనేజర్ కుమ్మరికుంట్ల రంజిత్ కుమార్ విద్యార్థులకు వ్యాపార ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడం, ప్రభుత్వ పథకాలు, రుణ సౌకర్యాలు, మార్కెట్ అవకాశాలు, మార్కెటింగ్ మరియు స్వయం ఉపాధి అవకాశాలు గురించి వివరించారు.అనంతరం మనోజ్ కుమార్ విద్యార్థులకు ఆర్థిక అవకాశాలు, వ్యాపార అభివృద్ధి మరియు అందుబాటులో ఉన్న వివిధ సహాయ కార్యక్రమాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ రామానాయుడు అసిస్టెంట్ మేనేజర్ మహేష్, కళాశాల అధ్యాపకులుమరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లోపారిశ్రామికఆలోచనావిధానం,స్వయంఉపాధి,ఆర్థికఅవగాహన మరియుమార్కెట్అవకాశాలపైఅవగాహ పెంపొందించేందుకు కృషి చేశారు.

## అపెక్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న యేమ్మే కల్యాణ్ ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు09:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల కేంద్రానికి చెందిన యేమ్మే కల్యాణ్ కి ఇటీవల ఆక్సిడెంట్ జరిగి బోడుప్పల్ లోని అపెక్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని హాస్పిటల్ కు వెళ్లి వారిని పరామర్శించి వైద్యులను ప్రస్తుత ఆరోగ్య పరిస్థులను అడిగి తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్,ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి.



## ఇటీవల మృతి చెందిన నూనెముంతల బుచ్చిరాములు గౌడ్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు09:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నూనెముంతల విజయ్ గౌడ్ తండ్రి గ్రామ మాజీ సర్పంచ్ నూనెముంతల బుచ్చి రాములు గౌడ్ ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునిత మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు

## సమాచార శాఖలో మట్టి గణపతుల పంపిణీ





హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:
పర్యావరణ పరిరక్షణ గాను మట్టి వినాయకుడిని పూజించాలని సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ ముకుంద రెడ్డి పేర్కొన్నారు. బుధ వారం సమాచార పౌర సంబంధాల శాఖ ఉద్యోగులకు మట్టి గణపతి ప్రతిమల పంపిణీని కమీషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ముకుంద రెడ్డి మాట్లాడుతూ, పండుగలను పర్యావరణ పరిరక్షణలో భాగంగా భాద్యతాయుతంగా జరుపుకోవాలని అన్నారు. జల వనరుల పరిరక్షణ కాలుష్య నివారణకు కేవలం మట్టి గణపతి మాత్రమే పూజించాలని పేర్కొన్నారు. ఈ ఉచిత గణపతి ప్రతిమల కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ డి.ఎస్ జగన్ తో పాటు ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు

## ఫేక్ మార్ఫింగ్, చిత్రాలపై కఠిన చర్యలు తీసుకోవాలి -బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:
బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులను లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియా, వివిధ డిజిటల్ వేదికల్లో మార్ఫింగ్ చేసిన తప్పుడు ఏఐ ద్వారా రూపొందించిన చిత్రాలు, దుష్ప్రచార కంటెంట్‌ను విస్తృతంగా ప్రచారం చేస్తున్న వారిపై తక్షణమే దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ శాసనసభాపక్షం ఎమ్మెల్యేలు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ,బండారు లక్ష్మారెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ మధుసూదనా చారి తెలంగాణ డీజీపీకి మహేష్ మురళీధర్ భగవత్ (లా అండ్ ఆర్డర్) కి బీఆర్ఎస్ శాసనసభాపక్షం తరఫున ఫిర్యాదు అందజేశారు. రెండు రోజుల క్రితం తెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ మహిళా



ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులపై జరిగిన దాడి, దురుసు ప్రవర్తన ఘటనల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు కావాలనే ఫేక్ డిజిటల్ కంటెంట్‌ను సృష్టించి ప్రచారం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఏఐ జనరేటెడ్ చిత్రాలను నిజమైనవిగా చూపిస్తూ ప్రచారం చేయడం వల్ల ప్రజల్లో తప్పుడు సమాచారం వ్యాప్తి చెందడంతో పాటు ఎన్నికైన ప్రజాప్రతినిధుల ప్రతిష్టకు తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందని బీఆర్ఎస్ శాసనసభా పక్షం పేర్కొంది. సైబర్ క్రైమ్ విభాగం వెంటనే ఫేక్, మార్ఫింగ్, ఏఐ జనరేటెడ్ చిత్రాలు పోస్టులను గుర్తించి దర్యాప్తు చేయాలన్నారు. వాటిని రూపొందించి అప్‌లోడ్ చేసి ప్రచారం చేసిన వ్యక్తులను గుర్తించాలని కోరారు. రాజకీయ భేదాలు ఉన్నాయనే కారణంతో ఎన్నికైన ప్రజాప్రతినిధులపై కల్పిత డిజిటల్ కంటెంట్‌ను తయారు చేసి ప్రచారం చేయడం సమర్థనీయం కాదని బీఆర్ఎస్ శాసనసభాపక్షం స్పష్టం చేసింది.అలాగే అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనలో పోలీసుల వైఖరిపై, అలాగే సంబంధిత కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలపై కూడా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు.

## బడిపిల్లల కష్టాలు తీర్చిన సర్పంచ్ 'సైకిల్' బాసట! మాట నిలబెట్టుకున్న సర్పంచ్ నాతాల వెంకట్‌రెడ్డి

-నలుగురు విద్యార్థులకు సొంత ఖర్చులతో సైకిళ్ల పంపిణీ
-"ప్రతి ఏటా ఉచితంగా సైకిళ్లు అందిస్తా" - సర్పంచ్ సరికొత్త హామీ
-ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి అరుదైన చొరవ



సూర్యాపేట, పెన్ పహాడ్, ట్రైనెట్ న్యూస్ , సెప్టెంబర్ 9:
ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడమే లక్ష్యంగా, ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ స్థానిక సర్పంచ్ నాతాల వెంకట్‌రెడ్డి అరుదైన ఉదారతను చాటుకున్నారు. మండల పరిధిలోని గాజుల మల్కాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ పాఠశాలలో చదవడానికి ప్రతిరోజూ సుమారు 7 కిలోమీటర్ల దూరం నుండి కాలినడకన ప్రయాణిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్న నలుగురు పేద విద్యార్థులను సర్పంచ్ గుర్తించారు. రవాణా కష్టాల వల్ల విద్యార్థులు బడికి దూరం కాకూడదనే ఉద్దేశంతో, ఒక్కొక్కటి రూ. 6,000 చొప్పున మొత్తం రూ. 24,000 విలువైన నాలుగు సైకిళ్లను తన సొంత ఖర్చులతో కొనుగోలు చేసి బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నాతాల వెంకటరెడ్డి మాట్లాడుతూ.. దూర భారం వల్ల ఏ ఒక్క విద్యార్థి చదువు ఆగిపోకూడదనే ఈ చిన్న సహాయం చేశానని తెలిపారు. అంతేకాకుండా, రాబోయే రోజుల్లో కూడా ప్రతి సంవత్సరం ఇదే విధంగా దూరం నుండి వచ్చే పేద విద్యార్థులను గుర్తించి, వారికి సొంత ఖర్చులతో సైకిళ్లను పంపిణీ చేస్తానని ఈ వేదికగా ఆయన సంచలన హామీ ఇచ్చారు. భవిష్యత్తులో పాఠశాల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు మరింత కృషి చేస్తానని స్పష్టం చేశారు. హెచ్ఎం చేకూరి అంజయ్య మాట్లాడుతూ.. విద్యార్థుల కష్టాన్ని గుర్తించి సకాలంలో స్పందించిన సర్పంచ్ చొరవ అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు.
ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి లావణ్య, డాక్టర్ కవిత, మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు మంజుల, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ శ్రీరాములు, విద్యార్థుల తల్లిదండ్రులు భూక్య వెంకటేశ్వర్లు, గుగులోతు సురేష్, వెంకన్న, నిర్మల, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఈ రోజు కుత్బుల్లాపూర్ డివిజన్ ACP Sir గారు, రాబోయే వినాయక చవితి పండుగను పురస్కరించుకొని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులు మరియు ప్రజలతో సమన్వయ సమావేశం నిర్వహించారు.

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 9:
ఈ సందర్భంగా ACP Sir గారు నిర్వాహకులతో మాట్లాడి, పండుగను ప్రశాంతంగా మరియు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన పలు సూచనలు చేశారు.
అధిక శబ్దం వచ్చే సౌండ్ సిస్టమ్స్ మరియు వాయిద్యాలను వినియోగించవద్దని, సాధ్యమైనంత వరకు సంప్రదాయ బ్యాండ్ మరియు సంప్రదాయ వాయిద్యాలను మాత్రమే వినియోగించాలని సూచించారు.
పండుగ సందర్భంగా మద్యం సేవించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ఎటువంటి అసాంఘిక లేదా చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడవద్దని



ACP Sir గారు నిర్వాహకులకు మరియు భక్తులకు సూచించారు.
అదేవిధంగా, వినాయక విగ్రహాల నిమజ్జనం సమయంలో చెరువులు, కుంటలు మరియు ఇతర నిమజ్జన ప్రదేశాల వద్ద భక్తుల భద్రతకు సంబంధించిన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలని తెలిపారు.
వినాయక చవితి పండుగను శాంతియుతంగా, సురక్షితంగా మరియు సజావుగా నిర్వహించేందుకు నిర్వాహకులు మరియు ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని ACP Sir గారు కోరారు.
ఈ సమావేశంలో జీడిమెట్ల PS SHO శ్రీ కె. రవి కుమార్ గారు, సెక్టార్ SIs శ్రీ ప్రేమ్ సాగర్, శ్రీనివాస్, శ్యామ్ బాబు, రామచంద్రయ్య మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల పాలిట వరం సీఎం రిలీఫ్ ఫండ్..

నాచారం, ట్రైనెట్ న్యూస్ , సెప్టెంబర్ 9 :
పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) అండగా నిలుస్తోందని బీఆర్ఎస్ నాయకులు తెలిపారు. నాచారం, హెచ్ఎంటీ నగర్ డివిజన్ లకు చెందిన పలువురు ఆర్థిక సాయం కోసం ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డిని కలిసి దరఖాస్తు చేసుకున్నారు. వారి అభ్యర్థనలను పరిశీలించిన ఎమ్మెల్యే సీఎం కార్యాలయం ద్వారా రిలీఫ్ ఫండ్ మంజూరయ్యేలా చొరవ తీసుకున్నారు. మంజూరైన సీఎంఆర్ఎఫ్



చెక్కులను బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బన్నెపాక పరశురాం రూ.42,000, టి. రేఖ రూ.37,500, బి. శశిరేఖ రూ.54,000 చొప్పున చెక్కులు అందజేశారు. మొత్తం రూ.1,33,500 విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరుకు సహకరించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేదలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నాయకులు పేర్కొన్నారు.

## ఒంటరి మహిళ సర్టిఫికెట్ కోసం కొత్త నిబంధనలు కౌన్సిలర్ తో సంతకం చేయించుకుని రావాలని చెబుతున్న ఆర్ఐ



ట్రైనెట్ న్యూస్ , సెప్టెంబర్ 9 :
రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కొత్త పింఛన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్న వేళ ఒంటరి మహిళ సర్టిఫికెట్ కోసం కొత్త నిబంధనలతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్న జగ్గయ్యపేట తాసిల్దార్ కార్యాలయం రెవెన్యూ ఇన్స్పెక్టర్. ఒంటరి మహిళ పింఛన్ దరఖాస్తు చేసుకోవాలంటే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కోర్టు ద్వారా పొందిన విడాకులు/ పెళ్లి కాలేదని ధృవీకరణ పత్రం మరియు తాసిల్దార్ కార్యాలయం నుండి భర్త వదిలివేసి ఒంటరిగా నివసిస్తున్నట్టు సర్టిఫికెట్ అవసరమనిసచివాలయవర్గాలు తెలియజేస్తున్నాయి.
కానీ అనివార్య కారణాలు, మనస్పర్థలు కారణంగా భర్తలను వదిలేసి ఒంటరిగా నివసిస్తున్న మహిళలకు తాసిల్దార్ కార్యాలయం నుండి ఒంటరి మహిళ సర్టిఫికెట్ కోసం వీఆర్వో స్థానికంగా ఎంక్వయిరీ చేసి పంచనామా రిపోర్ట్ రాసి రెవెన్యూ ఇన్స్పెక్టర్ కి పంపించగా కౌన్సిలర్ తో సంతకం చేయించుకొని రావాలని, ఫలానా కౌన్సిలర్ తో సంతకం చేయించుకొని వస్తే నీకు నేను సంతకం పెట్టనని ఒంటరి మహిళలను రెవిన్యూ ఇన్స్పెక్టర్ కార్యాలయాల చుట్టూ తిప్పుతున్నాడు.
ప్రభుత్వ ఉద్యోగాల కోసం కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదించిన వీఆర్వో, రెవెన్యూ ఇన్స్పెక్టర్ల కంటే కౌన్సిలర్ సంతకం ఏ విధంగా గొప్పదో? రాజ్యాంగం లోని ఏ నిబంధన ప్రకారం కౌన్సిలర్ సంతకం అవసరమో? స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్ తెలియజేయాల్సి ఉందిదీనిపై వివరణ కోసం ఉన్నతాధికారులకు ఫోన్ చేస్తే మీడియా ఫోన్లకు స్పందించడం లేదు. దీనిపై కూటమి నాయకులు చొరవ తీసుకొని తాసిల్దార్ కార్యాలయం నుండి ఒంటరి మహిళా సర్టిఫికెట్లు త్వరితగతిన జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ట్రైనెట్ న్యూస్
నిజం • బాధ్యత • నిబద్ధత
తెలుగు దిన పత్రిక

గురువారం ,సెప్టెంబర్,10, 2026

www.trinetnews.com

## ఆత్మకూరులో షోలంకి సుభాష్ కి ఘన నివాళులు



ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు09:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి ఇతర ప్రాంతం నుంచి పని కోసం వచ్చి, ఇక్కడే ఆత్మకూరు మెయిన్ రోడ్డుపై బీటీ కమ్మరి పని చేసుకుంటూ జీవనం సాగిస్తున్న షోలంకి సుభాష్ (46) మృతి చెందడం బాధాకరం.వారి మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు ఉగ్గె నరేష్ , ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నోముల యాదగిరి,కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ పట్టణ అధ్యక్షులు గట్టు రాజు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించడం జరిగిందని అన్నారు.

## మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక





ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి,సెప్టెంబరు09:
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం బుధవారం రోజున మండల కేంద్రంలో ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడాకారుల (కబడ్డీ,వాలీబాల్, ఖో ..ఖో...) ఎంపిక స్థానిక జి.ప.ఉ.పా. ఆత్మకూరు(ఎం) నందు నిర్వహించడం జరిగినది. ఎంపిక అయిన మండల జట్లను జిల్లాస్థాయికి పంపడం జరుగుతున్నదని మండల విద్యాధికారి పి.వెంకట రామి రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ మక్సూద్ అలీ, పి.డి.లు ఇందిరా ప్రియ,రవీందర్,రామ అంజమ్మ,స్వప్న,అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## శుభకార్యాలలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి





ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు09:
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం పెద్దకందుకూరు గ్రామ సర్పంచ్ గుండ్లపల్లి మంగమ్మ వెంకటేష్ గౌడ్ మనుమరాలి బారసాల కార్యక్రమంలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించిన అనంతరం యాదగిరిగుట్ట మండలం చిన్నకందుకూరు గ్రామానికి చెందిన మండల బిఆర్ఎస్ యూత్ జనరల్ సెక్రటరీ భీమగానీ నరసింహ కుమారుల నూతన(దోతి) వస్త్రాలంకరణ వేడుకల్లో పాల్గొన్న మాజీ ప్రభుత్వ విప్ ఆలేరు మాజీ ఎమ్మెల్యే నియోజకవర్గ ఇంచార్జ్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు మరియు మండల బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ ఘటనలపై సమగ్ర విచారణ - సీఎం రేవంత్ రెడ్డి



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:
బీఆర్ఎస్‌పై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఫాంహౌస్‌లో కుట్రకు ప్రణాళికలు రూపొందించారని ఆరోపించారు. సభను అడ్డుకోవాలని బీఆర్ఎస్ సభ్యులు కుట్ర చేశారని ధ్వజమెత్తారు. బుధవారం అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి పలు అంశాలపై మాట్లాడారు. మూడు రోజుల ఘటనలకు ఫాంహౌస్ సాక్షిగా కుట్ర జరిగిందని ఆరోపించారు. అసెంబ్లీ ఘటనలపైవిచారణకు ఆదేశించామని అన్నారు. దళితులను ఉద్దేశపూర్వకంగా అవమానించడం.. శాంతిభద్రతలకు విఘాతం కలిగించడం.. విద్వేషాలు, అల్లర్లు రెచ్చగొట్టడం నేరమని హెచ్చరించారు. దళితులపై అణచివేత, దురాగతాలకు పాల్పడిన వారిని, చట్టపరంగా శిక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. కుట్ర చేసిన వారితో పాటు అమలు చేసిన వారిని.. కోర్టులో నిలబెట్టి శిక్షించాలని నిర్ణయించామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

## కోమటిరెడ్డి మదన్ కు పీహెచ్‌డీ పట్టా ప్రదానం



రవీంద్ర భారతి, హైదరాబాద్ ట్రైనెట్ న్యూస్ 9 :
ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగిన వర్సిటీ 85వ పట్టా ప్రదానోత్సవంలో (కాన్వోకేషన్) అబ్దుల్లాపూర్‌మెట్ మండలానికి చెందిన కోమటిరెడ్డి మదన్ ఆంగ్ల విభాగం నుంచి పీహెచ్‌డీ పట్టాను అందుకున్నారు. తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అధ్యక్షత వహించగా, భారత్ బయోటెక్ వ్యవస్థాపకుడు, చైర్మన్ డాక్టర్ కృష్ణ ఎల్లా ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ సమక్షంలో మదన్‌కు ఈ పీహెచ్‌డీ పట్టాను అందజేశారు. డాక్టర్ కోమటిరెడ్డి మదన్ ఓయూ ఆంగ్ల విభాగం ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు పర్యవేక్షణలో తన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. అబ్దుల్లాపూర్‌మెట్ మండలం పెద్ద అంబర్‌పేట్ గ్రామానికి చెందిన కోమటిరెడ్డి పాపిరెడ్డి, లక్ష్మి దంపతుల కుమారుడైన డాక్టర్ మదన్ ఒక సామాన్య కుటుంబం నుండి వచ్చి ఈ స్థాయికి ఎదిగారు. ప్రస్తుతం ఆయన నల్గొండ జిల్లా దేవరకొండలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో జూనియర్ లెక్చరర్‌గా సేవలందిస్తున్నారు. ఆంగ్ల సాహిత్యంపై ఆయన చేసిన పరిశోధనకు, పట్టుదలకు దక్కిన ఈ ఉన్నత పురస్కారం పట్ల కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, కుటుంబ సభ్యులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు డాక్టర్ మదన్‌ను అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

ట్రైనెట్ న్యూస్, యాదాద్రి భువనగిరి, సెప్టెంబరు09:



యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పురపాలక సంఘం పరిధిలోని 35వ వార్డు నివాసి బండ పద్మకి ముఖ్యమంత్రి సహాయ నిధి (జవీ=ఫ్) కింద మంజూరైన రూ. 22,500/- (ఇరవై రెండు వేల ఐదు వందల రూపాయలు) చెక్కును బుధవారం రోజు మున్సిపల్ చైర్ పర్సన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని, అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేద కుటుంబాలకు సిఎంఆర్ఎఫ్ (జవీ=ఫ్)ద్వారా ఆర్థిక సహాయం అందిస్తూ అండగా నిలుస్తోందని తెలిపారు. లబ్ధిదారురాలు బండ పద్మ తనకు సహాయం అందించిన ముఖ్యమంత్రికి, చైర్ పర్సన్ కి కృతజ్ఞతలు తెలిపారు.




## తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌కు హాజరు కానున్న ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి ఫ్రాన్సిస్కో పి. టీయు లారెల్

## సానుకూలంగా స్పందించిన ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి ఫ్రాన్సిస్కో పి. టీయు లారెల్

**-తెలంగాణ బియ్యం ఎగుమతుల విస్తరణకు సానుకూల స్పందన**
**-మాంసఉత్పత్తులు,నాణ్యమైన విత్తనాల కొనుగోలుపైనా ఆసక్తి**
**-అంతర్జాతీయ విపణిలో తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులకు విస్తృత అవకాశాలు**



న్యూ ఢిల్లీ , ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:
తెలంగాణను ప్రపంచ పెట్టుబడులు, వ్యవసాయ వాణిజ్యం, పారిశ్రామిక అవకాశాలకు ప్రధాన గమ్యస్థానంగా నిలిపే లక్ష్యంతో డిసెంబర్‌లో హైదరాబాద్‌లో నిర్వహించనున్న ప్రతిష్ఠాత్మక "తెలంగాణరైజింగ్‌సమ్మిట్"కుహాజరుకావాల్సిందిగా ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి ఫ్రాన్సిస్కో పి. టియు లారెల్ జూనియర్‌ను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖల మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆహ్వానించారు. న్యూఢిల్లీలో ఫిలిప్పీన్స్ వ్యవసాయ శాఖ కార్యదర్శి ఫ్రాన్సిస్కో పి. టియు లారెల్ తో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ ఉదయం ప్రత్యేక సమావేశం నిర్వహించారు.
తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తుల నాణ్యత, ఉత్పాదక సామర్థ్యం, ఎగుమతి అవకాశాలను ఆయనకు వివరించడంతోపాటు తెలంగాణ రైజింగ్ సమ్మిట్ లక్ష్యాలు, రాష్ట్రంలో అందుబాటులో ఉన్న పెట్టుబడి అవకాశాలను వివరించారు.
ఈ సందర్భంగా తెలంగాణ నుంచి ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతులను భారీగా పెంచడం, ఇరు ప్రాంతాలమధ్య వ్యవసాయ వాణిజ్య సంబంధాలను మరింత విస్తరించడం, దీర్ఘకాలిక వాణిజ్య భాగస్వామ్యాన్ని నెలకొల్పడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.
తెలంగాణ నుంచి పెద్ద పరిమాణంలో బియ్యాన్ని కొనుగోలు చేసే అవకాశాలను పరిశీలిస్తామని ఫిలిప్పీన్స్‌వ్యవసాయశాఖ కార్యదర్శి సానుకూలంగా స్పందించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు.తెలంగాణలో ఉత్పత్తి అవుతున్న నాణ్యమైన మాంస ఉత్పత్తులు, అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విత్తనాల కొనుగోలుపైనా ఫ్రాన్సిస్కో పి. టియు లారెల్ జూనియర్ ఆసక్తి వ్యక్తం చేశారని తెలిపారు. ప్రపంచస్థాయి ప్రమాణాలు, విస్తారమైన ఉత్పత్తి సామర్థ్యం, నాణ్యతతో తెలంగాణ వ్యవసాయ ఉత్పత్తులు అంతర్జాతీయ మార్కెట్లలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించగలవని ఆయన పేర్కొన్నారు.
"తెలంగాణ రైతు పండించిన ధాన్యానికి అంతర్జాతీయ మార్కెట్ ద్వారాలు తెరవడమే మా ప్రభుత్వ లక్ష్యం. బియ్యం ఎగుమతులు విస్తరించడం ద్వారా రైతులకు మెరుగైన ధరలు లభించడంతోపాటు రైస్‌మిల్లర్లు, విత్తన కంపెనీలు, మాంస ఉత్పత్తిదారులు, ఆహారశుద్ధి పరిశ్రమలకు అపారమైన అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. వ్యవసాయాన్ని కేవలం జీవనాధారంగా కాకుండా ప్రపంచ మార్కెట్‌తో అనుసంధానమైన లాభసాటి ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోంది" అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ సమ్మిట్ రాష్ట్ర అభివృద్ధి ఆకాంక్షలకు అంతర్జాతీయ వేదికగా నిలుస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. వ్యవసాయం, ఆహారశుద్ధి, విత్తనోత్పత్తి, ఎగుమతులు, సాంకేతిక పరిజ్ఞానం, పెట్టుబడుల రంగాల్లో తెలంగాణ--ఫిలిప్పీన్స్ మధ్య నూతన భాగస్వామ్యానికి ఈ సమ్మిట్ బలమైన పునాది వేస్తుందన్న విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు.

## సెప్టెంబర్ 11న బ్యాంకుల దేశవ్యాప్త సమ్మె

## ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ పరిరక్షణ కోసం పోరాటం

**బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం సహించం**
**- ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జాతీయ చైర్మన్ అనిల్ కుమార్ వెల్లంకి**




హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 9:
దీర్ఘకాలికంగా పెండింగ్ లోఉన్న బ్యాంకు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 11న బ్యాంకుల దేశవ్యాప్త సమ్మె చేపట్టనున్నట్లు ఆల్ ఇండియా బ్యాంక్ ఆఫీసర్స్ అసోసియేషన్ జాతీయ చైర్మన్ అనిల్ కుమార్ వెల్లంకి వెల్లడించారు.
కేంద్ర ప్రభుత్వం తమ డిమాండ్లనుఅంగీకరించి, సమస్యలనుసంతృప్తికరంగా పరిష్కరించకపోతే, సెప్టెంబర్ 28, 29, 30 తేదీలలో మూడు రోజులపాటు మళ్లీ తదుపరి దేశవ్యాప్త సమ్మె జరిపి తీరుతామని హెచ్చరించారు. హైదరాబాద్ , బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో అసోసియేషన్ జాతీయ సంయుక్త కార్యదర్శి పి. మురళి, ఏపీ అండ్ తెలంగాణ అధ్యక్షులు ఐ. హరనాథ్, ప్రధాన కార్యదర్శి ఎస్. సుబ్రహ్మణ్యం తో లసి అనిల్ కుమార్ మాట్లాడుతూ, బ్యాంకు పనితీరు, వ్యాపారం మరియు లాభాలు ఏ ఒక్క అధికారి లేదా ఎగ్జిక్యూటివ్ కృషి వల్ల మాత్రమే సాధ్యం కావని, సబ్‌స్టాఫ్, క్లరికల్ సిబ్బంది, అధికారులు, సీనియర్ అధికారులు ఎగ్జిక్యూటివ్‌లు అందరి సమిష్టి కృషి ఫలితంగానే నేడు బ్యాంకింగ్ వ్యాపారం లాభదాయకంగా నడుస్తుందని తెలిపారు.
ప్రభుత్వరంగ బ్యాంకులను లాభాల్లో నడిపిస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా కేంద్ర ప్రభుత్వం, ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ లు వివక్ష చూపుతూ ప్రభుత్వరంగ బ్యాంకులను డిజిన్వెస్ట్మెంట్ పేరుతో ప్రైవేటు పరం చేసి ప్రజల సొమ్ము లూటీకి మార్గం చూపుతుందని మండిపడ్డారు. ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్ చర్చల సందర్భంగా కార్మిక సంఘాల మధ్య కుదిరిన అవగాహన ఉన్నప్పటికీ ఐదు రోజుల బ్యాంకింగ్ వారాన్ని పర్ఫార్మెన్స్ లింక్డ్ ఇన్సెంటివ్ అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. జాతీయ ప్రయోజనాలకు విరుద్ధంగా లాభాల్లో నడుస్తున్న ఐడీబీఐ
బ్యాంకు ను డిజిన్వెస్ట్మెంట్ చేసి ప్రభుత్వ యాజమాన్యాన్ని గణనీయంగా తగ్గించి, ప్రైవేట్, విదేశీ పెట్టుబడిదారులకు అప్పగించే ప్రతిపాదన దుర్మార్గమన్నారు. బ్యాంకు ఉద్యోగుల, అధికారుల ప్రధాన డిమాండ్లు అందరికీ సమానమైన పర్ఫార్మెన్స్ లింక్డ్ ఇన్సెంటివ్ అమలు, ఐదు రోజుల బ్యాంకింగ్ వారం, ఐడీబీఐ
బ్యాంక్ డిజిన్వెస్ట్‌మెంట్‌ను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ లేనిపక్షం దేశవ్యాప్తంగా పోరాటాలను తీవ్రతరం చేస్తామని అనిల్ కుమార్ వెల్లంకి హెచ్చరించారు.

## డిఫెన్స్ లో పడిపోయిన ప్రతిపక్షంమంచి అవకాశాన్ని చేజార్చుకున్న బీఆర్ఎస్

## బెడిసికొట్టిన వ్యూహం





హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 09:
అసెంబ్లీ సమావేశాల్లో అధికార పక్షాన్ని ఇరుక్కుని పెట్టే విధంగా ప్రవర్తించవలసిన ప్రతిపక్షం ఎమ్మెల్సీలు ప్రవర్తించిన తీరుతో డిఫెన్స్ లో పడిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు కావస్తున్నా ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ప్రజల్లో కొంత అసంతృప్తి నెలకొంది. అసెంబ్లీ సమావేశాల్లో అధికార పార్టీ వైఫల్యాలను ప్రశ్నించేందుకు ప్రతిపక్షాలకు మంచి అవకాశం దొరికింది. ప్రశ్నోత్తరాలు, జీరో అవర్ సెషన్ తీర్మానాల సమయంలో సంబంధిత అంశాలపైప్రభుత్వాన్ని అసెంబ్లీలో ఎండగట్టడానికి అవకాశం ఉంది. అందులోనూ పదేళ్లపాటు ప్రభుత్వంలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఏ అంశాన్ని ప్రస్తావిస్తే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టొచ్చో చాలా బాగా తెలుసు. ఈ సమావేశాల్లో ప్రధానంగా 1000 రోజుల పాలనా వైఫల్యాలను ప్రస్తావించి సర్కారును టార్గెట్ చేయాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్ రావు, సీనియర్ నాయకులు
కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీశ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, పెద్ద కసరత్తే చేశారు. కానీ సొంతపార్టీకి చెందిన ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డి దూకుడు తనం కారణంగా ప్లాన్ మొత్తం బెడిసి కొట్టిందనే చర్చ గులాబీ శ్రేణుల్లో చర్చ మొదలైంది.
వారిద్దరికీ దూకుడు స్వభావం ఎక్కువగా ఉందని సొంత పార్టీ నేతల నుంచే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మీడియాలో కనిపించాలనే ఉద్దేశంతో సహనం కోల్పోయి శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ మీద చేసిన అనుచితవ్యాఖ్యలు బీఆర్ఎస్ పార్టీకి నష్టం చేకూర్చిందనిఅభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. రెండ్రోజుల పాటు ఒకే అంశంపై చర్చే జరిగేలా అధికార పార్టీ వేసిన స్కెచ్ సక్సెస్ అవడంతో పాటు సంబంధిత ఎమ్మెల్సీలపై చర్యలు తీసుకోవాలంటూ శాసన మండలికి తీర్మానం పంపడం, ఆ ఇద్దరిపై సమావేశాలు ముగిసేవరకు సస్పెన్షన్ వేటుపడటంతో అధికార పార్టీ పైచేయి సాధించినట్లు అయ్యింది. మీడియాలో హైలెట్ కావాలనే ఆత్రం సమావేశాల ప్రారంభం రోజున అసెంబ్లీలోకి వెళ్లే సమయంలో పోలీసులతో జరిగిన తోపులాటలో ఆవేశంతో
శాసన సభాపతి పై చేసిన అనుచిత వ్యాఖ్యలతో పాటుకొందరుసీనియర్ ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరు పార్టీకి అభ్యంతకరంగా మారింది. నూతన ఎమ్మెల్యేలు మీడియాలో కనిపించాలనే ఉద్దేశంతో పోలీసులతో వాగ్వాదానికి దిగగా, ఇంకొందరు తాము ధరించిన టీ షర్ట్స్ విప్పారు. ఆ విధంగా వ్యవహరించడం వెనుక సీనియర్ ఎమ్మెల్యేల ప్రోత్సాహం ఉన్నట్లు స్పష్టంగా కనిపిస్తున్నది. స్లోగన్స్ తో కూడిన నల్లటి రంగు టీ షర్ట్స్ ను ధరించి వచ్చేందుకు సభలోకి అనుమతివ్వబోమని పోలీసులు చెప్పారు. దీంతో టీ షర్ట్స్ విప్పి, అర్ధనగ్నంగా సభలోకి వెళ్తామంటూ మాజీ మంత్రులు హంగామా చేయడం సరైనది కాదనే చర్చ రాజకీయ వర్గాల్లో నడుస్తోంది.

## సూర్య దేవాలయ నిర్మాణానికి కంబాల రూ.లక్ష విరాళం



ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 09:
గోకవరం--రాజమహేంద్రవరం మార్గంలో నూతనంగా నిర్మిస్తున్న సూర్య భగవాన్ దేవాలయ నిర్మాణానికి విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గ బీఎల్ఏ-1 కంబాల శ్రీనివాసరావు రూ.లక్ష విరాళం అందించారు.
మంగళవారం రాత్రి గోకవరం--తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయంలో సూర్యాపీఠం ట్రస్ట్ సభ్యులు తోట సాయికి రూ.లక్ష విలువైన చెక్కును కంబాల శ్రీనివాసరావు అందజేశారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్య దేవాలయం అభివృద్ధికి తన వంతు సహాయ, సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. గతంలో సూర్య దేవాలయం వద్ద అన్నదానం షెడ్ నిర్మాణానికి రూ.2 లక్షలు, అన్నసమారాధన కార్యక్రమానికి రూ.లక్ష విరాళం అందించినట్లు గుర్తుచేశారు. ప్రస్తుతం నూతనంగా చేపడుతున్న దేవాలయ నిర్మాణానికి మరోసారి రూ.లక్ష విరాళం అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, సూర్యాపీఠం ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాళోజి ఆలోచన ధోరణిని ఉనికిపుచ్చుకోవాలి



పురస్కారం అందజేస్తున్న మంత్రి జూపల్లి



: హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 9 :

పద్మవిభూషణ్ కాళోజీ నారాయణరావు ప్రజల గొంతుక, సామాజిక చైతన్యానికి చిరునామా అని తెలంగాణ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం రవీంద్ర భారతిలో తెలంగాణ రాష్ట్ర భాష సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో ప్రజా కవి కాళోజి నారాయణరావు 112 వ జయంతి ఉత్సవాలు, తెలంగాణ భాష దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ... నేటితరం కవులు కాళోజి ఆలోచన ధోరణి ఉనికిపుచ్చుకోవాలని సూచించారు. సమాజంలో సామాజిక పరివర్తన కవులు కళాకారులతోనే సాధ్యమవుతుందని ఆ దిశగా వారు పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలపై ప్రశ్నించడం కాళోజీ సాహిత్య ప్రక్రియలు ఒక భాగమని కొనియాడారు. ఎవరి వాడుక భాష వారు రాయాలని, బానిస భావన పోవాలనే కాళోజి మాటలను స్ఫూర్తిగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం ప్రముఖ కవి వి ఆర్ విద్యార్థికి కాళోజి సాహిత్య పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి అధ్యక్షులు వెన్నెల గద్దర్, సంస్కృతిక శాఖ డైరెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, సాంస్కృతిక సలహా మండలి సభ్యులు దినకరన్, పల్లె నరసింహ, కాళోజీ ఫౌండేషన్ సంయుక్త కార్యదర్శి పొట్లపల్లి శ్రీనివాస రావు, ప్రొఫెసర్ వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దులు లేని వారసత్వం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 09 :

పంజాబ్, చండీగఢ్‌ల వారసత్వ సంపదను తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషనర్, తెలంగాణ గౌరవ గవర్నర్‌తో పంచుకున్నారు. బుధవారం హైదరాబాద్‌లోని లోక్ భవన్‌లో పంజాబ్ రాష్ట్ర సమాచార కమిషనర్ హర్‌ప్రీత్ సంధు, తెలంగాణ గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా తో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా, పంజాబ్ రాష్ట్ర సమాచార కమిషనర్ హర్‌ప్రీత్ సంధు, పంజాబ్ యొక్క గొప్ప వ్యవసాయ వారసత్వాన్ని చండీగఢ్ విశిష్ట వారసత్వ సంపదను ప్రదర్శించే తాను రచించిన 'సుఖ్నా సరస్సుపై పుస్తకం'తో పాటు, భారతదేశ జాతీయ పక్షి అయిన నెమలిని చిత్రీకరించిన ప్రశంసలు పొందిన కళాకృతి 'ది ప్రైడ్ ఆఫ్ పీకాక్ – గ్లోరీ ఆఫ్ ఇండియా'ను గవర్నర్ కు సమర్పించారు. ఈ సందర్భంగా హర్‌ప్రీత్ సంధు రూపొందించిన జాతీయ వారసత్వ కళాకృతిని తెలంగాణ గవర్నర్ ప్రశంసించారు.



## రోటరీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సత్కారాలు

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 09 :

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించు పెద్దాపురం – సామర్లకోట రోటరీ క్లబ్, ఇన్నర్ వీల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో రోటరీ హాల్ లో ఏడుగురు ఉపాధ్యాయులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. దీనిలో ముఖ్య అతిథిగా పెద్దాపురం డివైఈఓ ఈరంకి ప్రభాకర శర్మ పాల్గొన్నారు. కార్యక్రమంలో పెద్దాపురం మండలం నుండి గరిమెళ్ళ పద్మావతి, సూరాడి సత్యవేణి, పాబోలు నరసింహ మూర్తి, మంగం సందరంలను, సామర్లకోట మండలం నుండి అలవాటు కుమారి, కలిగినీడి కృష్ణ వేణి, మేడిశెట్టి నాగేశ్వరరావు లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షుడు




పి.వి.చలపతి రావు, కార్యదర్శి బండారు ఆంజినేయులు, సభ్యులు గంగాధరుడు, చౌదరి, శేష్ కెమార్, అలక్కి కృష్ణ, ఇన్నర్ వీల్ సభ్యులు సీతా దేవి, అనంతలక్ష్మి రోటరీ సామ్రాజ్య క్లబ్ బి ప్రసాద్, ఆదిత్య, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వచ్చే రెండు గంటల్లో పలు జిల్లాల్లో భారీ వర్షాలు



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబర్ 09:

తెలంగాణలోని జగిత్యాల, పెద్దపల్లి, నిజామాబాద్, ఏపీలోని అనకాపల్లి పరిసర ప్రాంతాల్లో బుధవారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. దీంతో ఉక్కపోత నుండి ప్రజలకు ఉపశమనం లభించింది. రాబోయే రెండు గంటల్లో నల్గొండ, సూర్యాపేట, భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో మోస్తరు నుండి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉరుములు, ఈదురుగాలుల నేపథ్యంలో వాహనదారులు, రైతులు, ఆయా జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.









## ఆకట్టుకున్న సహస్రరెడ్డికూచిపూడి ప్రదర్శన







హైదరాబాద్, రవీంద్రభారతి, హైదరాబాద్ ట్రైనెట్ న్యూస్ 9

అక్ష్యాద స్కూల్ ఆఫ్ ఫెర్ఫార్మె న్స్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నాట్య గురువు నిహంత్రి రెడ్డి శిష్యురాలు సహస్రరెడ్డి కూచిపూడి అరంగేట్ర ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. నర్తకి సహస్ర ప్రణయం, వేదరి శిఖర తరంగం వంటి పలు అంశాలపై సాగిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహిళా కమిషన్ చైర్పర్సన్ నేరళ్ల శారద, సినీనటుడు



తనికెళ్ళ భరణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సహస్ర రెడ్డి చిన్నతనం నుంచే శాస్త్రీయ నృత్య కళలను అభ్యసించడం అభినందనీయమన్నారు. వివిధ రాష్ట్రాలతో పాటు విదేశాలలో ప్రదర్శనలు ఇచ్చారని తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ప్రదర్శనలు ప్రదర్శించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కె.లక్మారెడ్డి, మల్లారెడ్డి కాలేజీ వైస్ చైర్మన్ ప్రీతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## కాళోజీ తెలంగాణ భాషా వైతాళికుడు: సిరికొండ మధుసూదనాచారి

## శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి



హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 9:

తెలంగాణ గడ్డను, యాసను అమితంగా ప్రేమించిన ప్రజల మనిషి కాళోజీ నారాయణరావు తెలంగాణ భాషా వైతాళికుడని శాసన మండలి ప్రతిపక్ష నాయకుడు సిరికొండ మధుసూదనాచారి కొనియాడారు.శ్రీ త్యాగరాయ గానసభలోని గుండవరపు హనుమంతరావు కళావేదికపై, గానసభ నిర్వహణలో 'ఎందరో మహానుభావులు' కార్యక్రమ పరంపరలో భాగంగా ప్రజాకవి కాళోజీ నారాయణ రావు యాదిలో జయంతి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా




హాజరైన మధుసూదనాచారి మాట్లాడుతూ... కాళోజీ మూలాలు మహారాష్ట్ర ప్రాంతమైనప్పటికీ, తెలంగాణ ఓరుగల్లు ప్రాంతంలో స్థిరపడి నాటి నిజాం, రజాకార్ల అరాచకాలకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడిన ఉద్యమశీలి అని గుర్తుచేశారు. స్వాతంత్ర్యం అనంతరం కూడా తెలంగాణ ప్రజలపై జరుగుతున్న ఆధిపత్య పోరును నిరసిస్తూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమానికి మద్దతుగా నిలిచి భాష, సంస్కృతి పరిరక్షణ కోసం పోరాడిన మహామనీషి అని కొనియాడారు. కాళోజీ భాషకు, సమాజానికి చేసిన నిరుపమాన సేవలకు గుర్తింపుగానే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం నాటి కె.సి.ఆర్. ప్రభుత్వం ఆయన జయంతిని అధికారికంగా 'తెలంగాణ







భాషా దినోత్సవం'గా నిర్వహిస్తూ వస్తోందని తెలిపారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్ధనమూర్తి అధ్యక్షత వహించిన ఈ వేదికపై యువ కళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ, ప్రముఖ గాయకుడు డాక్టర్ శంకర్ రామిరెడ్డి, గానసభ పాలకవర్గ సభ్యుడు బండి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటకాభివృద్ధికి పటిష్టమైన అడుగులు..!

**-ఎత్తిపోతల జలపాతానికి ప్రత్యేక ఆకర్షణగా జీప్ రైడ్..!**

**-ప్రారంభించిన జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, జూలకంటి**

ట్రైనెట్ న్యూస్, సెప్టెంబరు 9:

కూటమి ప్రభుత్వ హయంలో పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గ పరిధిలో పర్యాటకాభివృద్ధికి పటిష్టమైన అడుగులు పడుతున్నాయని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి వెల్లడించారు. బుధవారం మండల పరిధిలోని ప్రముఖ పర్యటక కేంద్రమైన ఎత్తిపోతల జలపాతం వద్ద ఏపీ టూరిజం, రెయిన్ బో ఎంటర్టైన్మెంట్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిప్ రైడ్, జిప్ సైక్లింగ్ కార్యకలపాలను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ప్రారంభించారు. సాహసవంతమైన రైడ్ ను పచ్చజెండా ఊపి, పర్యటకులను ప్రోత్సహించారు. అనంతరం గ్రామీణ బ్యాంకు వారి సౌజన్యంతో నాగార్జునకొండ మ్యూజియానికి సుమారు రూ.16 లక్షల విలువైన రెండు బ్యాటరీ వాహనాలను అందజేయగా.. వాహనాలను ప్రారంభించారు.

**చారిత్రాత్మక వారసత్వ సంపద అభివృద్ధే ధ్యేయం --**



ఎమ్మెల్యే జూలకంటి

చారిత్రాత్మక పల్నాడు ప్రాతంలో వారసత్వ సంపదను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే జూలకంటి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో, ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు సారధ్యంలో పర్యాటకాభివృద్ధి పరుగులు పెడుతోందని చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గంలో విజపురిసౌత్ ను అంతర్జాతీయ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర, రాష్ట్ర.., ప్రభుత్వాలు భారీగా నిధులు మంజూరు చేస్తున్నాయని వెల్లడించారు. స్వదేశ్ దర్శన్ 2.0 పథకం కింద విజయపురిసౌత్ వద్ద





రూ. 25 కోట్లతో బౌద్ధ వారసత్వం, సాంస్కృతిక అనుభవాన్ని పెంపొందించడానికి బెస్ట్ డిస్టినేషన్ డెవలప్మెంట్ గా ఈ ప్రాంతాన్ని పర్యటకంగా తీర్చిదిద్దుతున్నామని వివరించారు. సాగర్ వద్ద బౌద్ధ వారసత్వ కట్టడాలు, ఉద్యానవనాలు, చారిత్రాత్మక చిహ్నాల నిర్మాణం, అనుపు వద్ద పర్యాటక సదుపాయాల మెరుగుదల, 3డి హోలోగ్రామ్ సిస్టమ్, లైవ్ఇంటరాక్టివ్ టచ్ స్క్రీన్ వంటి సదుపాయాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలిపారు. చంద్రబాబు తీసుకొచ్చిన పబ్లిక్.., ప్రైవేటు పార్నర్ షిప్ విధానంలో అన్నీ రంగాలు అభివృద్ధిని సాధిస్తున్నాయని,ఏపీ పర్యటకాభివృద్ధి శాఖ ఈ అవకాశాలను అందిపుచ్చుకోవడం శుభపరిణామని అన్నారు. రెయిన్ బో ఎంటర్ టైన్ మెంట్స్ సంస్థ ఎత్తపోతలలో రూ. 1 కోటి 71 లక్షలతో నిర్మించిన జిప్ రైడ్, జిప్ సైక్లింగ్ కార్యకలపాలను పర్యటకులు సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గురజాల ఆర్డీవో మురళీ, తహశీల్దార్ కిరణ్ కుమార్, టూరిజం డీఎం కృష్ణచైతన్య, డీటీవో నాయుడమ్మ, యూనిట్ మేనేజర్ బ్రహ్మయ్య, రెయిన్ బో ఎంటర్టైన్మెంట్ ప్రతినిధులు ఖాజా మొయిద్దీన్, జెస్టిన్ జోసఫ్ , కూటమి పార్టీల నాయకులు గుండాల శ్రీను, రాజబోయిన మధు, వీరాస్వామి, సుధాకర్ రెడ్డి, సైదారావు,గోపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


Edited, Printed, Published and Owned by:Venkateshwarlu Rapolu # Flat No. 202, Nomula Chambers, E-Seva Road, TRT Seetaphalmandi, Sec'bad-61.Telangana. INDIA.
www.trinetnews.com, Email: trinetnews2026@gmail.com (Telangana) Editor: Venkateshwarlu Rapolu, +91 98497 67747,9494184136